Postail Licence No. L/KNL/3-19(D). 2016 - 2018

# ఉత్తేజిత దినపత్రిక

ఎడిటర్ : చంద్ర శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :03 సంచిక : 360 పేజీలు 8 వెల : 5 మంగళవారం 10 జూన్ 2025

ఉత్తేజిత దినపత్రిక
ఎడిటర్ : చంద్ర శేఖర్ యం
అక్షరాన్నే ఆయుధంగా మలుచుకున్న పత్రిక

16th ANNIVERSARY
వార్షికోత్సవ ప్రత్యేక సంచిక

ప్రకటనదారులకు, పాఠకులకు మా నమస్సుమాంజలులు...

16వ వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేయుట గురించి పాఠకులారా!.. ఉత్తేజిత దినపత్రికను హృదయపూర్వకంగా అభిమానించినందుకు మేనేజ్‌మెంట్ మీకు అభినందనలు తెలియజేస్తుంది.

జన వాక్కులే వార్తలుగా మలుచుకొని నిజాన్ని ఇజంగా చేసుకొని నిరంతరం నూతన వరవడిలో పత్రికను మీ ముందుకు తెస్తున్నామన్నా విషయం మీకందరికీ తెలిసిందే.

పత్రిక నడవాలంటే ఆర్థిక మూలాలు ముఖ్యం. కావున మీరంతా వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేసి పత్రికాభివృద్ధికి మీ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందజేయవలసిందిగా ఆకాంక్షిస్తున్నాము ....

మీ... ఉత్తేజిత దినపత్రిక ఎడిటర్

తారీఫ్

| మల్టీకలర్ | బ్లాక్ & వైట్ పేజి |
|---|---|
| బ్యాక్ కవర్ పేజి మల్టీకలర్ : 50,000/- | బ్యాక్ పేజి : 20,000/- |
| ఇన్నర్ మల్టీకలర్ పేజి : 20,000/- | ఇన్నర్ పేజి : 20,000/- |
| ఫ్రంట్ మల్టీకలర్ పేజి : 70,000/- | ఫ్రంట్ పేజి : 30,000/- |

గమనిక : సకాలంలో ప్రకటనల తాలుకా ఫోటోలు మరియు మెటీరియల్‌ను ఉత్తేజిత తెలుగు దినపత్రిక విలేకరులకు అందజేయవలసిందిగా కోరడమైనది.

ప్రకటనదారులకు విజ్ఞప్తి...




# అరచకానికి కేరాఫ్‌గా మారిన బాబు పాలన

జర్నలిస్ట్ కొమ్మినేని అరెస్ట్ అప్రజాస్వామికం

చర్చలో వక్తల అభిప్రాయాలకు యాంకర్‌కు సంబంధం లేదు

వైకాపా అధినేత జగన్ తీవ్ర విమర్శలు

# శరవేగంగా రహదారుల నిర్మాణం



## జూలై నెలాఖరుకు ఆటంకాలు తొలిగించాలి

## రహదారుల నిర్మాణపై సమీక్షలో సిఎం చంద్రబాబు

**అమరావతి:** రాష్ట్రంలో శరవేగంగా రహదారుల నిర్మాణం జరగాలని ఇసెం చంద్రబాబు అన్నారు. జూలై నెలాఖరుకు ఆటంకాలు తొలిగించాలని అధికారులకు సూచించారు. ఈ ఏడాది 1,040 కి.మీ జాతీయ రహదారుల నిర్మాణం లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. జాతీయ రహదారులు, రాష్ట్రంలో రోడ్లపై సీఎం చంద్రబాబు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న, త్వరలో నిర్మించ తలపెట్టిన అన్ని రాష్ట్ర, జాతీయ రహదారుల ప్రాజెక్టులకు సంబంధించి భూసేకరణ, అటవీ, వన్యప్రాణి క్లియరెన్స్ సమస్యలు జూలై నెలాఖరుకు పరిష్కరించాలని అన్నారు. ఎలాంటి ఆటంకాలు తలెత్తకుండా రాష్ట్రంలో రహదారుల నిర్మాణం వేగవంతంగా జరిగేలా చూడాలని ఆదేశించారు. వివిధ రహదారి ప్రాజెక్టుల పురోగతిని ఈ సందర్భంగా సీఎం పరిశీలించారు. నిర్ణీత కాలవ్యవధికి మించి ఆలస్యమైన ప్రాజెక్టుల కాంట్రాక్ట్ సంస్థలపై సీఎం అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇకపై ఏ రహదారి నిర్మాణమూ ఆలస్యం కాకూడదని స్పష్టం చేశారు. ఎన్‌హెచ్‌ఏఐ, ఎంఓఆర్టీహెచ్ కింద రూ. 11,325 కోట్లతో 770 కి.మీ రహదారులు గత ఆర్థిక సంవత్సరంలో నిర్మాణం పూర్తి చేసినట్లు– ముఖ్యమంత్రికి అధికారులు తెలిపారు. రూ. 20,067 కోట్ల విలువైన 1,040 కి.మీ. రహదారి పనులు పూర్తి కావాలని సూచించారు. 1,307 కి.మీ పొడవైన అత్యంత రద్దీ కలిగిన 18 రహదారుల డీపీఆర్ రూపొందిం చాలని సమావేశంలో నిర్ణయించారు. మిగిలిన 8,893 కి.మీ.పొడవైన 242 రహదారుల ఫ్రీ విజబిలిటీ– అధ్యయనాన్ని రెండు విడతల్లో చేపట్టాట్టాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. సీఎం సూచనల మేరకు అదనంగా యలమంచిలి – గాజువాక, గాజులమండ్యం శ్రీసిటీ రహదారుల్ని కూడా పీపీపీ విధానంలో అభివృద్ధి జరుగనుంది.

# నేటి షైనింగ్ స్టార్స్.. రేపటి డైమెండ్ స్టార్స్..

సమాజ పురోగతికి విద్య దోహదం..

విద్యార్థుల భవిష్యత్తుకు ఉపాధ్యాయులే మార్గదర్శకులు..

విద్యార్థుల ఆశయ సాధనకు ప్రభుత్వం ఆసరా...

వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్.



# అలాంటి చర్చలు దారుణం..

## భారతిరెడ్డి, జగన్ క్షమాపణ చెప్పాలి: వైఎస్ షర్మిల



**అమరావతి మహిళలను కించపరిచేలా సాక్షి ఛానెల్‌లో చర్చలు దారుణమని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు.**

చిత్తూరు: అమరావతి మహిళలను కించపరిచేలా సాక్షి ఛానెల్‌లో చర్చలు దారుణమని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. అమరావతి మహిళలకు సాక్షి టీవీ ఛైర్‌పర్సన్ భారతిరెడ్డి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. సోమవారం సాయంత్రం ఆమె చిత్తూరులో మీడియాతో మాట్లాడారు. రాజధానికి వ్యతిరేకంగా సాక్షి ఛానల్‌లో మాట్లాడటం అవమానకరమన్నారు. మహిళలను అవమానించడంపై జగన్ క్షమాపణ కోరితే సంతోషిస్తానని తెలిపారు. సాక్షి పత్రిక, ఛానెల్ ప్రజాసమస్యల్ని విస్మరించి వైకాపాకు ప్రచారం చేస్తున్నాయని, ప్రజా సమస్యల్ని విస్మరించిన మీడియా సంస్థగా సాక్షి చరిత్రకెక్కిందంటూ మండిపడ్డారు.



# ప్రభాకర్ రావు స్టేట్‌మెంట్ బయటపెట్టాలి

ఎందరో కార్యకర్తల ఉసురు పోసుకున్న దుర్మార్గుడు

జడ్జిలతో సహా ఎందరో ఫోన్లు ట్యాప్ చేసిన నీచుడు

ప్రభాకర్ రావుకు అమెరికాలో కెసిఆర్ కుటుంబం కౌన్సిలింగ్

కాంగ్రెస్ పాలనలో ఒక్క అవినీతి కేసు కూడా గట్టెక్కడం లేదు

కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్



# నిబంధనల మేరకే కాళేశ్వరం నిర్మాణం

కేబినేట్ ఆమోదంతోనే నిర్మాణానికి ఆమోదం

సిడబ్ల్యూసి, మహారాష్ట్ర అభ్యంతరాలతో మేడిగడ్డకు మార్పు

సమిష్టి నిర్ణయంతోనే మేడిగడ్డ నిర్మాణం

అధికారులు, నిపుణులతో చర్చించాకే కార్యాచరణ

కమిషన్ ముందు హరీష్ రావు వాంగ్మూలం

ఆధారాలు కూడా సమర్పించానని మీడియాకు వెల్లడి

మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల గురించి జస్టిస్ పీసీ ఘోష్ ప్రశ్నించగా.. అన్ని ఆనకట్టల నిర్మాణానికి మంత్రివర్గ ఆమోదం ఉందని హరీశ్‌రావు తెలిపారు. ఇంజినీర్ల సూచన మేరకే అన్నారం, సుందిళ్ల బ్యారేజీల మార్పు జరిగిందన్నారు. స్థలాల మార్పు గతంలోనూ కొన్ని ప్రాజెక్టుల విషయంలో జరిగిందని గుర్తు చేశారు. మేడిగడ్డ నుంచి ఎల్లంపల్లికి నేరుగా నీరు తరలించవద్దని విశ్రాంత ఇంజినీర్లు చెప్పారన్న హరీశ్‌రావు.. వారి సూచన మేరకే స్థలం మార్చినట్లు తెలిపారు.

# స్టాక్ మార్కెట్లలో వరుసగా నాలుగో రోజు ర్యాలీ

లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు





# ఆర్టీసిని గట్టెక్కించిన ఘనత కాంగ్రెస్‌దే

గత ప్రభుత్వం వదిలించుకోవాలని చూసింది

సూర్యాపేటలో 45 ఎలక్ట్రిక్ బస్సులను ప్రారంభించిన భట్టి




# బస్ పాస్‌దారుకుల ఆర్టీసీ షాక్

భారీగా పెరిగిన పాస్ ధరలు



# కొత్తగా విధించిన 10శాతం సుంకాన్ని తగ్గించాలి

అమెరికాతో చర్చల సందర్భంగా భారత్ డిమాండ్



# స్కూళ్లు తెరిచే వేళ...నిర్లక్ష్యం వీడాలి!

# ఆర్టీసీని గట్టెక్కించిన ఘనత కాంగ్రెస్‌దే

సూర్యాపేట: గతబిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఆర్టీసీని పూర్తిగా మూసేయాలని చూసారని, కానీ కాంగ్రెస్ వల్లే ఆర్టీసీ బతికిందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. గత పాలకులు ఉంటే ఆర్టీసీ ఎప్పుడో కనుమరుగయ్యేదన్నారు. సూర్యాపేట ఆర్టీసీ డిపోలో 45 ఎలక్ట్రిక్ బస్సులను మంత్రి పొన్నం ప్రభాకర్‌తో కలసి భట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన..మహాలక్ష్మి పథకంలో ఆర్టీసీ గట్టెటెక్కిందన్నారు. కాలుష్య రహిత తెలంగాణ లక్ష్యంతో పనిచేస్తున్న ఆర్టీసీకి అభినందనలు తెలిపారు. గత ప్రభుత్వం ఆర్టీసీని వదిలించుకుని ప్రయత్నం చేసింది. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఆర్టీసీని కాపాడే ప్రయత్నం చేస్తుంది. ఓఆర్ఆర్ పరిధిలో 2,800 ఈవీ బస్సులను తీసుకొచ్చాం. రాష్ట్ర వ్యాప్తంగా ఈవీ బస్సులను దశల వారిగా ప్రవేశపెడతాం. మహాలక్మి పథకాన్ని విజయవంతంగా నడుపుతున్నాం. దేశంలో విజయవంతంగా నడిపిన రాష్ట్రం లేదు . 182 కోట్ల జీరో ఉచిత టిక్కెట్లు– ఇచ్చాం. 6088 కోట్ల రూపాయలు మహాలక్మి పథకం కింద ఆర్టీసీకి చెల్లించాం. మహాలక్మి పథకంతో ఆర్టీసీని ఆర్థికంగా పరిపుష్టి చేశాం. లేదంటే ఆర్టీసీకి ఆర్థికంగా నిలదొక్కుకునే పరిస్థితి ఉండేది కాదని అన్నారు భట్టి విక్రమార్క. మహాలక్ష్మి పథకం పేరిట ఉచిత ప్రయాణంతో కొందరు ఆందోళన చెందారని తెలంగాణ ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. మహిళలు ఉచిత ప్రయాణం చేసినా ప్రభుత్వం ఆర్టిసికి డబ్బులు చెల్లించిందని అన్నారు. ఆర్టిసిలో ప్రయాణించిన మహిళలకు 182 కోట్ల జీరో టికెట్లు జారీ చేసిందని తెలియజేశారు. ఆర్టిసికి ప్రభుత్వం రూ. 6,088 కోట్లు– చెల్లించిందని, ఆర్టిసి బస్సులు పూర్తి సామర్థంతో నడుస్తున్నాయని చెప్పారు. పూర్తి సామర్థంతో నడుస్తున్నందునే ఆర్టిసి నిలదొక్కుకుందని పేర్కొన్నారు. మారిన పరిస్థితులకు అనుగుణంగా ఆర్టిసిని ఆధునీకరిస్తున్నామని, ప్రజా ప్రభుత్వం చొరవతోనే ఆర్టిసి లాభాల బాటతో నడుస్తోందని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం లేకపోతే ఆర్టిసి సంస్థ ఉండేది కాదని, హైదరాబాద్ ను కాలుష్య రహితంగా తీర్చిదిద్దేందుకు చర్యలు చేపడుతున్నామని చెప్పారు. ఒఆర్ఆర్ లోపల 2,800 బ్యాటరీ బస్సులు తీసుకు వచ్చాం అని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, ఎమ్మెల్యేలు పద్మావతి , సామెల్, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవర్ , ఎస్పీ నరసింహ, టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి పాల్గొన్నారు. బస్సులు ప్రారంభించిన తర్వాత బస్సులో మంత్రులు,ఎమ్మెల్యేలు ప్రయాణించారు.

# ప్రభాకర్ రావు స్టేట్‌మెంట్ బయటపెట్టాలి

హైదరాబాద్: మాజీ ఐపీఎస్, మాజీ ఇంటెలిజెన్స్ చీఫ్ ప్రభాకర్‌రావు .. నీచుడు, అతను మామూలోడు కాదు, ఎంతో మంది ఉసురుపోసుకున్నాడని కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ తీవ్ర స్థాయిలో ఆరోపణలు గుప్పించారు. పథకం ప్రకారమే ప్రభాకర్ రావు లొంగిపోయి సిట్ విచారణకు హాజరయ్యాడన్నారు. అమెరికాలోనే ప్రభాకర్ రావుకు కేసీఆర్ కుటుంబంతో కౌన్సిలింగ్ తంతు పూర్తయ్యిం దని బండి వ్యాఖ్యానించారు. మాలాంటి అనేక మంది కార్యకర్తల ఉసురుపోసుకున్న వ్యక్తి ప్రభాకర రావు అని బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సిట్ విచారణలో మాజీ చీఫ్ ప్రభాకర్ రావు ఇచ్చిన స్టేట్‌మెంట్‌ను బహిరంగ పర్చాలని బండి సంజయ్ తెలంగాణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో నిందితుడిగా ఉన్న ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్‌రావు పథకం మేరకే లొంగి పోయారని కేంద్ర మంత్రి బండి సంజయ్ వ్యాఖ్యానించారు. సిట్ విచారణలో ఆయన ఇచ్చిన వాంగ్మూలాన్ని బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. ప్రభాకర్‌రావుకు కేసీఆర్ కుటుంబంతో అమెరికాలో కౌన్సిలింగ్ పూర్తయిందని అందుకే ఆయన లొంగిపోయారని చెప్పారు. కాంగ్రెస్, భాజపా, భారాస నేతల ఫోన్లు ట్యాప్ చేశారని విమర్శించారు. జడ్జిల ఫోన్లు కూడా ట్యాప్ చేసిన ఘనుడు ప్రభాకర్‌రావు అన్నారు. ఎవరి ఆదేశాలతో ఫోన్ ట్యాపింగ్ చేశారో ప్రజలకు తెలియాలి. ఫోన్ ట్యాప్ చేసి ఏం చేశారు? ఆడియోలు ఎవరికి పంపారు? ట్యాపింగ్ ఆడియోలను అడ్డుపెట్టుకొని ఎవరిని బెదిరించారు అన్న విషయాలు బయటకు రావాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలకు విశ్వాసం సన్నగిల్లుతోంది. కాంగ్రెస్ వచ్చాక ఒక్క అవినీతి కేసు విచారణ ముందుకు సాగలేదు. ప్రభాకర్‌రావు, సూత్రధారులను దోషులుగా తేల్చాల్సిందేనని బండి సంజయ్ డిమాండ్ చేశారు. ఎందుకంటే సీఎం రేవంత్ రెడ్డిపైనే కాదు...నాతోపాటు– కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ నేతలు, జడ్జీల ఫోన్లను కూడా ప్రభాకర్ రావు ట్యాప్ చేసిన ఘనుడు. ప్రభాకర్ రావు వల్ల అనేక మంది జీవితాలు నాశనమైనయ్. ఎన్నో కుటుంబాలు రోడ్డునపడ్డాయ్. భార్యాభర్తలు మాట్లాడుకున్న సంభాషణలను కూడా ట్యాప్ చేసిన నీచుడు.. ఆయన వల్ల భార్యాభర్తలు ఫోన్లో మాట్లాడుకోలేని దుస్థితిని కల్పించారు

ఎవరి ఆదేశం మేరకు ఫోన్ ట్యాపింగ్ చేశారో ప్రజలకు తెలియాల్సిన అవసరం ఉందన్న బండి సంజయ్.. ఫోన్ ట్యాపింగ్ చేశాక వాటిని ఏం చేశారు? ట్యాపింగ్ ఆడియోలను ఎవరికి పంపారు.. ఆ ఆడియోలను



అడ్డుపెట్టుకుని ఎవరెవరిని బెదిరించారు? అన్నవి బహిర్గతం కావాలని బండి సంజయ్ అన్నారు. కోర్టు నిబంధనలకు లోబడే ప్రభాకర్ రావుపై కఠిన చర్యలు తీసుకోవాలని.. ఇప్పటికే కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలకు విశ్వాసం సన్నగిల్లుతోందని..18 నెలల పాలనలో ఏ ఒక్క అవినీతి కేసులో కూడా విచారణ ముందుకు సాగలేదని బండి విమర్శించారు. ఇకనైనా కోర్టులో గట్టిగా వాదనలు విన్పించాలని, ప్రభాకర్ రావు సహా ఆయన వెనుకున్న సూత్రధారులను దోషులుగా తేల్చాల్సిందేనని బండి సంజయ్ అభిప్రాయ పడ్డారు. ఇలా ఉండగా, గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధుల ఫోన్లు టాప్ చేసినట్లు పెద్ద ఎత్తున ఆరోపణలు ఎదుర్కొంటున్న ప్రణీత్ రావు వ్యవహారం అనేక మలుపులు

తిరుగుతోంది. ఫోన్ ట్యాపింగ్‌లో ప్రణీత్‌కు అండగా ఉన్నారంటున్న ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు అమెరికా వెళ్లి చాలా కాలం అక్కడే ఉండిపోయారు. ఇప్పుడు సుప్రీం ఆదేశాలతో హైదరాబాద్ వచ్చి సిట్ విచారణకు హాజరయ్యారు. ప్రభాకర్‌రావు ఆదేశాల మేరకే తాను సమాచారాన్ని ధ్వంసం చేశానని ప్రణీత్‌రావు వెల్లడించిన సంగతి తెలిసిందే. కాగా, 2018 నుంచే తెలంగాణలో అక్రమ ట్యాపింగ్ దందా మొదలైనట్లు పోలీసులు గుర్తించారు. కాగా, మాజీ ఐపీఎస్, మాజీ ఇంటెలిజెన్స్ చీఫ్ ప్రభాకర్‌రావు బంధువే ప్రణీత్ రావు. ప్రణీత్ కెరీర్‌లో అడుగడుగునా ప్రభాకర్ రావు అండగా ఉన్నట్లు– తెలుస్తోంది. ప్రభాకర్ రావు నల్గొండ ఎస్పీగా ఉన్నప్పుడే ప్రణీత్ ప్రొబేషన్ క్లియరెన్స్ అయ్యింది. అలాగే.. ప్రభాకర్ రావు ఎస్ఐబీ చీఫ్ కాగానే.. ప్రణీత్‌కు ఎస్ఐబీలో పోస్టింగ్ లభించింది. ఎస్ఐబీలో ఉన్న ఇతర ఇన్‌స్పెక్టర్లను కాదని ప్రణీత్‌ను వెనకేసుకొచ్చాని ప్రభాకర్‌పై ఆరోపణలు కూడా ఉన్నాయి. ఈ క్రమంలోనే నిబంధనలకు విరుద్ధంగా ప్రణీత్‌కు డీఎస్పీగా ప్రమోషన్ ఇప్పించారని కూడా విమర్శలు వచ్చాయి.

# నిబంధనల మేరకే కాళేశ్వరం నిర్మాణం

హైదరాబాద్: మంత్రివర్గం ఆమోదంతోనే అన్ని బ్యారేజీల నిర్మాణం జరిగిందని చెప్పారు. తమ్మిడిహట్టి వద్ద నీటి లభ్యత సమస్య వల్లే రీడిజైనింగ్ చేసినట్లు కమిషన్‌కు తెలిపినట్లు హరీష్ రావు చెప్పారు. వాప్కోస్ ద్వారా సర్వే చేయించిన తర్వాతే ప్రాజెక్టు స్థలం మారిందని తెలిపారు. మేడిగడ్డ నుంచి ఎల్లంపల్లికి నేరుగా నీరు తరలించవద్దని మాత్రమే విశ్రాంత ఇంజినీర్లు చెప్పారని హరీష్ రావు తెలిపారు. మాజీ మంత్రి హరీష్‌రావు కాళేశ్వరం కమిషన్ విచారణ ముగిసింది. కమిషన్ నోటీసులు ఇచ్చిన నేపథ్యంలో సోమవారం హరీష్‌రావు విచారణకు హాజరయ్యారు. ఈ సందర్భంగా పలు అంశాలపై కమిషన్.. హరీష్ రావును ప్రశ్నించింది. సుమారు 45 నిమిషాల పాటు హరీష్‌రావు విచారణ కొనసాగింది. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కమిషన్‌కు అన్ని ఆధారాలు సమర్పించానని తెలిపారు. మిషన్ చైర్మన్ పీసీ ఘోష్ అడిగిన అన్ని ప్రశ్నలకు హరీశ్‌రావు సమాధానం ఇచ్చారు. మొత్తం 20 ప్రశ్నలు అడగ్గా.. ప్రతి ప్రశ్నకు హరీశ్‌రావు ఆధారాలు సమర్పిస్తూ సమాధానం ఇచ్చారు. ప్రధానంగా కాళేశ్వరం కార్పొరేషన్, డిజైన్ల మార్పుపై కమిషన్ హరీశ్‌రావును ప్రశ్నించింది. బ్యారేజీలలో నీళ్లను నింపడం, డిజైన్లు తయారీపై కమిషన్ ప్రశ్నించింది. మహారాష్ట్ర ఒప్పుకోలేదు కాబట్టే మేడిగడ్డ నిర్మాణం జరిగిందని హరీశ్‌రావు తెలిపారు. కమిషన్ ముందు కాళేశ్వరం ప్రాజెక్టు డిజైన్‌ను హరీశ్‌రావు చూపించారు. కమిషన్ ముందు జీవోలు, డాక్యుమెంట్ ఆధారంగా సమాధానాలు చెప్పిన హరీష్ రావు. ఇరిగేషన్ మంత్రిగా ఎన్ని రోజులు పనిచేశానని హరీశ్‌రావును కమిషన్ ప్రశ్నించింది. జీవో 115 మంత్రుల సబ్ కమిటీ ఎందుకు ఏర్పాటు చేశారు? మంత్రుల సబ్ కమిటీ– ఏ అంశాలపై స్టడీ చేసింది? అని అడగ్గా రైతులకు ఎక్కువ సంఖ్యలో నీళ్లు అందించడానికి అప్పటి ప్రభుత్వం సబ్ కమిటీ ఏర్పాటు చేసిందని హరీష్ రావు తెలిపారు..సబ్ కమిటీలో తుమ్మల నాగేశ్వరరావు ఈటల రాజేందర్ హరీష్ రావు ఉన్నారు.సీడబ్ల్యూసీ, రిటైర్డ్ ఇంజనీర్ల సూచనల మేరకు మేడిగడ్డ నిర్మాణం జరిగింది. మహారాష్ట్ర ఒప్పుకోలేదు కాబట్టి... తుమ్మిడిహట్టి వద్ద నుంచి మేడిగడ్డకు మార్చాం. 16 లక్షల కంటే ఎక్కువ ఆయకట్టుకు నీళ్లు



ఇవ్వాలంటే... రిజర్వాయర్ల సంఖ్య పెంచాలని,సీడబ్ల్యూసీ సూచనల మేరకే బ్యారేజీలు, రిజర్వాయర్ల సంఖ్య పెంచాం. మేడిగడ్డ నిర్మాణం ఒక్కరి నిర్ణయం కాదు.. మేడిగడ్డ నిర్మాణానికి ముందు మంత్రులు అధికారులు అనేక సార్లు భేటీ– అయ్యారు. వ్యాప్కాన్స్ సంస్త నివేదికల ఆధారంగా మేడిగడ్డ అన్నారం సుందిళ్ల బ్యారేజీలు నిర్మించాం. మేడిగడ్డ నిర్మించాలని రిటైర్డ్ ఇంజనీర్లు సైతం రిపోర్టులు ఇచ్చారని వివరించారు. కాళేశ్వరం ప్రాజెక్టు రీ డిజైన్, కార్పొరేషణ్ ఏర్పాటు– కేబినెట్ అనుమతులపై హరీష్‌రావును కమిషన్ ప్రశ్నించింది.కాళేశ్వరం కమిషన్ అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పానని, నోటి మాటలే కాదు.. ఆధారాలు కూడా సమర్పించానని చెప్పారు. కమిషన్ ఎదుట హాజరై రాజకీయాలు మాట్లాడటం సరికాదని ఆయన అన్నారు. ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టును 7 ప్యాకేజీలుగా విభజించి.. గతంలో పనులు చేశారని, తమ్మిడిహట్టి నుంచి మేడిగడ్డకు ఎందుకు

మార్చారని ప్రశ్నించారని, మహారాష్ట్రతో జరిపిన చర్చల మినిట్స్‌ను కూడా కమిషన్‌కు అందించానని హరీష్‌రావు తెలిపారు. తమ్మిడిహట్టి దగ్గర ప్రాజెక్ట్ నిర్మాణానికి.. అప్పటి మహారాష్ట్ర ప్రభుత్వం ఒప్పుకోలేదని..ఈ క్రమంలో తెలంగాణ, మహారాష్ట్ర మధ్య 5, 6 సమావేశాలు జరిగాయని, ఎంత నష్టపరిహారమైనా ఇస్తామని స్పష్టంగా చెప్పినట్లు– చెప్పానన్నారు.

కేసీఆర్ స్వయంగా ముంబై వెళ్లి అడిగినా ఆ ప్రభుత్వం ఒప్పుకోలేదని చెప్పినట్లు హరీష్‌రావు తెలిపారు. ప్రాజెక్టుకు రుణ సేకరణ కోసమే కాళేశ్వరం కార్పొరేషన్ ఏర్పాటు చేశామని, మంత్రి వర్గ ఆమోదం, ప్రభుత్వ గ్యారెంటీతోనే కార్పొరేషన్ ఏర్పాటు జరిగిందని కమిషన్‌కు వివరించారు. కేందప్రభుత్వ సంస్థలు, బ్యాంకుల నుంచే రుణాలు తీసుకున్నట్లు తెలిపారు. కార్పొరేషన్ నుంచి కాకుండా బడ్జెట్ నుంచి నిధులు ఎందుకు కేటాయించారని పీసీ ఘోష్ ప్రశ్నించారు. జలాశయాల నుంచి ఎత్తిపోసిన నీటి వివరాలను అడిగారు. ఆనకట్టల్లో నీరు నిల్వ చేయాలని ఎవరు ఆదేశించారని ప్రశ్నించగా.. ప్రాజెక్టుల్లో నీటి నిల్వ ఇంజినీర్లు చూసుకునే అంశమని చెప్పారు. ప్రభుత్వం నుంచి ఎలాంటి ఆదేశాలు ఇవ్వలేదని హరీశ్‌రావు వివరించారు. కమిషన్ అడిగిన అన్ని ప్రశ్నలకు సమాధానమిచ్చాను. అన్ని ఆధారాలు సమర్పించా. తమ్మిడిహట్టి నుంచి మేడిగడ్డకు ఎందుకు మార్చారని చాలా సేపు ప్రశ్నించారు. తమ్మిడిహట్టి వద్దే కట్టడానికి అన్ని ప్రయత్నాలు చేశామని చెప్పాను. దీనిపై అనాడే అప్పటి మహారాష్ట్ర కాంగ్రెస్ మంత్రిని కోరాం. మీకు మీరుగా నిర్ణయించుకొని పనులు ప్రారంభిస్తే ఖర్చు వృథాగా మారే అవకాశం ఉందని చెప్పారు. తెలంగాణ, మహారాష్ట్ర మధ్య ఐదారు సమావేశాలు జరిగాయి. కేసీఆరే స్వయంగా మహారాష్ట్ర వెళ్లి.. సీఎం ఫడణవీస్‌కు చెప్పే ప్రయత్నం చేశారు. మహారాష్ట్రలో కాంగ్రెస్ ప్రభుత్వం పోయి.. భాజపా ప్రభుత్వం వస్తే.. మళ్లీ సంప్రదించాం. తమ్మిడిహట్టి వద్ద అనుమతించాలని.. ఎంత నష్టపరిహారమైనా ఇస్తామని స్పష్టంగా చెప్పాం. ఏడేళ్లు కాంగ్రెస్ ప్రభుత్వం ఒప్పుకోనప్పుడు మేమెలా ఒప్పుకుంటామని మహారాష్ట్ర సీఎం చెప్పారు. ఏడేళ్లు మహారాష్ట్ర, దిల్లీ, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నా తమ్మిడి హట్టి వద్ద బ్యారేజ్ ఒప్పించడంతో తీవ్రంగా విఫలమయ్యారు. ఈ సమయంలోనే తమ్మిడిహట్టి వద్ద నీళ్లు లేవని సెంట్రల్ వాటర్ కమిషన్ రెండు లేఖలు రాసింది. నీటి లభ్యత తక్కువ ఉందని.. ప్రత్యామ్నాయం చూసుకోవాలని లేఖలో పేర్కొంది. అందుకే ప్రాజెక్టు రీ డిజైన్ చేయాల్సి వచ్చింది. సీడబ్ల్యూసీ నుంచి వచ్చిన మూడు లేఖలు కమిషన్‌కు ఇచ్చాం అని హరీశ్‌రావు అన్నారు.

# బస్ పాస్‌దారుకుల ఆర్టీసీ షాక్

హైదరాబాద్: ప్రయాణికులకు తెలంగాణ ఆర్టీసీ బిగ్ షాక్ ఇచ్చింది. బస్ పాస్ ఛార్జీలను పెంచింది. బస్ పాస్ ఛార్జీలను 20 శాతం మేర పెంచుతూ టీజీఎస్ఆర్టీసీ సోమవారం కీలక నిర్ణయం తీసుకుంది. సాధారణ ప్రజలతోపాటు– స్టూడెంట్ పాస్ ధరలను సైతం పెంచింది. ప్రస్తుతం ఆర్డినరీ బస్ పాస్ నెలకు రూ.1,150 ఉండగా.. దానిని రూ. 1,400కు పెంచింది. అలాగే మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్ పాస్ ధర ప్రస్తుతం రూ.1,300 ఉండగా.. ఆ ధరను రూ.1,600కు పెంచింది. ఇక మెట్రో డీలక్స్ పాస్ రూ.1,450 ఉండగా.. ఆ ధరను రూ.1,800కు పెంచింది. అలాగే గ్రేటర్ హైదరాబాద్, గ్రీన్ మెట్రో ఏసీ బస్ పాస్ ధరలనూ పెంచుతూ నిర్ణయం తీసుకుంది. కొత్త బస్ పాస్ ధరలు ఈరోజు నుంచే అమల్లోకి వస్తాయని టీజీఎస్ ఆర్టీసీ స్పష్టం చేసింది. ఈ ఛార్జీల పెంపుతో నగరవాసులపై అదనపు భారం పడనుంది. మరోవైపు రేవంత్ రెడ్డి ప్రభుత్వం మహిళల కోసం మహాలక్షమి పేరుతో ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పించింది. ఈ పథకం అమలుతో ఆర్టీసీ తీవ్ర నష్టాల బాటలో నడుస్తోందని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. జీతాలు కూడా ఇవ్వలేని పరిస్థితి నెలకొందని మండిపడుతున్నారు. మరోవైపు తమ జీతభత్యాలు పెంచాలంటూ ఆర్టీసీ కార్మికులు గత నెలలో సమ్మెకు పిలుపునిచ్చిన విషయం విదితమే. అయితే ఆర్టీసీ కార్మిక నేతలతో ప్రభుత్వం చర్చలు జరిపింది. దీంతో ఈ సమ్మెను ఆర్టీసీ కార్మికులు తాత్కాలికంగా వాయిదా వేశారు.ఇక అదే సమయంలో ఆర్టీసీ కార్మికుల సమ్మె పిలుపుపై సీఎం రేవంత్ రెడ్డి ఓ కార్యక్రమం వేదికగా స్పందించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.లక్షల కోట్ల అప్పులు చేసిందని విమర్శించారు. ఆ అప్పులకు వడ్డీలు చెల్లించడంతోనే తమ ప్రభుత్వానికి వస్తున్న ఆదాయంలో కొంత భాగం వెళ్లిపోతుంద న్నారు. అలాంటి వేళ ఆర్టీసీ కార్మికులు సమ్మెకు దిగితే.. పరిస్థితి మరింత కష్టంగా మారుతోందని సీఎం స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో సమ్మెపై పునరాలోచన చేసుకోవాలంటూ ఆర్టీసీ కార్మిక నేతలకు సూచించారు. అలాంటి వేళ.. ప్రభుత్వంతో జరిగిన సమావేశంలో ఏకాభిప్రాయానికి వచ్చిన ఆర్టీసీ కార్మిక నేతలు ఈ సమ్మెను వాయిదా వేసిన సంగతి తెలిసిందే.

# స్టాక్ మార్కెట్లలో వరుసగా నాలుగో రోజు ర్యాలీ

ముంబై: దేశీయ స్టాక్ మార్కెట్లలో వరుసగా నాలుగో రోజు ర్యాలీ కొనసాగింది. ఆర్‌బీఐ ద్రవ్య విధాన కమిటీ నిర్ణయం తర్వాత మార్కెట్లు పుంజుకున్నాయి. సీఆర్ఆర్ తగ్గింపు తదితర నిర్ణయాలు మార్కెట్‌లో పెట్టుబడిదారులను ఆకర్షించాయి. ఈ క్రమంలో వారంలోని తొలిరోజైన సోమవారం సెన్సెక్స్, నిఫ్టీ లాభాల్లో ముగిశాయి. క్రితం సెషన్‌తో పోలిస్తే 30–షేర్ల బీఎస్ఈ సెన్సెక్స్ 82,574.55 పాయింట్ల వద్ద లాభాల్లో ప్రారంభమైంది. ఇంట్రాడేలో 82,369.24 పాయింట్ల కనిష్టాన్ని తాకిన సెన్సెక్స్.. అత్యధికంగా 82,669.00 పాయింట్లకు పెరిగింది. చివరకు 256.22 పాయింట్లు పెరిగి 82,445.21 పాయింట్ల వద్ద ముగిసింది. నిఫ్టీ 100.15 పాయింట్లు– పెరిగి.. 25,103.20 పాయింట్ల వద్ద ముగిసింది. ట్రేడింగ్‌లో దాదాపు 2,667 షేర్లు లాభపడగా.. 1,374 షేర్లు పతనమయ్యాయి. రియల్టీ మినహా అన్ని ఇతర రంగాల సూచీలు ఐటీ–, ఆయిల్ అండ్ గ్యాస్, పవర్, పీఎస్‌యూ బ్యాంక్ ఒక్కొక్కటి ఒకశాతం వరకు పెరిగాయి. బీఎస్ఈ మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ సూచీలు ఒక్కొక్కటి ఒకశాతం వరకు జంప్ చేశాయి. బజాజ్ ఫైనాన్స్, కోటక్ మహీంద్రా బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్, జియో ఫైనాన్షియల్, –టె–ంట్ నిఫ్టీలో ప్రధాన లాభాలను ఆర్జించగా, ఐసీఐసీఐ బ్యాంక్, –టైటాన్ కంపెనీ, ఎం అండ్ ఎం, అదానీ పోర్ట్స్, ఎటర్నల్ నష్టపోయాయి.

బీఎస్ఈ లిస్టెడ్ కంపెనీల మార్కెట్ క్యాపిటలైజేషన్ మునుపటి సెషన్‌లో రూ.451.13 లక్షల కోట్ల నుంచి రూ.455.11 లక్షల కోట్లకు పెరగడంతో పెట్టుబడిదారుల సంపద రూ.3.9 లక్షల కోట్ల లక్షల కోట్లకు పెరిగింది. నిఫ్టీ బ్యాంక్ ఇండెక్స్ రికార్డు స్థాయిలో కొనసాగింది. ఇండెక్స్ 57,049.50కి చేరుకుని 0.5 శాతం లాభపడింది. గోద్రేజ్ ఇండస్ట్రీస్, మణప్పురం ఫైనాన్స్, ఎంసీఎక్స్ ఇండియా, హ్యుందాయ్ మోటార్, ఇంటర్‌గ్లోబ్ ఏవియేషన్, బ్యాంక్ ఆఫ్ ఇండియా, ముత్తూట్ ఫైనాన్స్, లారస్ ల్యాబ్స్, ఏయూ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్, నువామా వెల్త్, హెచ్‌డీఎఫ్‌సీ ఏఎంసీ, బజాజ్ ఫైనాన్స్, ఆస్ట్రాజెనెకా ఫార్మా, ఎస్‌బీఐ కార్డ్స్, సిటీ– యూనియన్ బ్యాంక్, నిప్పాన్ లైఫ్, ఎల్‌టీ– ఫైనాన్స్, అనుపమ్ రసాయనన్, ఫోర్టిస్ హెల్త్‌కేర్, ఎస్ఆర్ఎఫ్ సహా 170 కంటే ఎక్కువ స్టాక్స్ బీఎస్ఈలో 52 వారాల గరిష్టాన్ని తాకాయి.

# కొత్తగా విధించిన 10శాతం సుంకాన్ని తగ్గించాలి

## అమెరికాతో చర్చల సందర్భంగా భారత్ డిమాండ్

న్యూఢిల్లీ: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అన్ని దేశాల దిగుమతులపై 10 శాతం బేస్‌లైన్ టారిఫ్ విధించాడు.. ఈ నేపథ్యంలో జులై 9వ తేదీ నాటికి ఈ పన్నులు అమలులోకి వస్తాని ఏప్రిల్ 2వ తేదీన యూఎస్ ప్రెసిడెంట్ ప్రకటించారు. ఈ నేపథ్యంలో న్యూఢిల్లీ– వాషింగ్టన్ మధ్య వాణిజ్య ఒప్పందం కొనసాగుతుంది. జూన్ 4వ తేదీన అమెరికా వాణిజ్య ప్రతినిధి బ్రెండన్ లించ్ నేతృత్వంలోని ఉన్నత స్థాయి ప్రతినిధి బృందం ఢిల్లీకి చేరుకుంది. ఒప్పందాల అంశంపై రెండు దేశాల మధ్య

ఐదోసారి ముఖాముఖి చర్చలు జరిగాయి. ఇక, ఈ సందర్భంగా అమెరికా కొత్తగా విధించిన 10 శాతం బేస్‌లైన్ సుంకాన్ని తొలగించడమే కాకుండా.. జూలై 9 నుంచి ప్రతిపాదిత 16 శాతం అదనపు సుంకాన్ని కూడా అమలు చేయకూడదని భారత్ డిమాండ్ చేసింది. అమెరికా ఈ సుంకాలను తొలగించకపోతే, అమెరికన్ వస్తువులపై ప్రతీకార సుంకాలను కొనసాగించే హక్కు కూడా తమకు ఉంటు–ందని ఈ సమావేశంలో భారత ప్రతినిధులు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ముందు ఉంచారు. అలాగే, జూన్ 10వ తేదీన కూడా ఢిల్లీలో మరోసారి భారత ప్రతినిధులతో ఈ బృందం సమావేశం కానుంది. కాగా, ఇరు దేశాల మధ్య ఒప్పందాలపై ఒక సీనియర్ అధికారి మాట్లాడుతూ.. అమెరికా అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ, భారతదేశం అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థ అని అన్నారు. ఇటువంటి పరిస్థితిలో, ఏదైనా ఒప్పందం సమతుల్యంగా, ప్రజలకు ఆమోదయోగ్యంగా ఉండాలి అని సూచించారు. అమెరికా కూడా ప్రతిస్పందిస్తే, యూఎస్ వస్తువులకు తన మార్కెట్‌ను మరింతగా తెరవడానికి సిద్ధంగా ఉన్నామని భారత్ సూచించింది.. మా వాణిజ్యం పోటీ–తత్వం కాదు, పరిపూరకమైందని సదరు అధికారి తెలిపారు.

# అరచకానికి కేరాఫ్‌గా మారిన బాబు పాలన

అమరావతి: ఆంధ్రప్రదేశ్ అరాచకానికి కేరాఫ్ అడ్రస్‌గా మారిపోయిందని వైకాపా అధినేత వైఎస్ జగన్ అన్నారు. ప్రజాస్వామ్యం, చట్టం, న్యాయం ఖూనీ అయిపోతున్నాయని తెలిపారు. ప్రజలు, ప్రజాస్వామ్యవాదుల్ని, మేధావుల్ని, జర్నలిస్టుల్ని భయకంపితుల్ని చేస్తున్నారని పేర్కొన్నారు.రాజధాని అమరావతిలోని మహిళలను కించపరిచిన నేపథ్యంలో సాక్షి ఉద్యోగి, సీనియర్ జర్నలిస్ట్ కొమ్మినేని శ్రీనివాస రావు అరెస్ట్ చేయడంపై వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ తన ఎక్స్ వేదికగా స్పందించారు. ఏడాది కాలంగా చంద్రబాబు గారు చేస్తున్న అరాచకపు, అన్యాయ పాలనపై ప్రజల తరఫున వీరెవ్వరూ గొంతెత్తకుండా.. ఏడాది తన దుర్మార్గపు పాలన, తన మోసాలు, తన అవినీతి, తన వైఫల్యాలపై స్వరం వినిపించకుండా చంద్రబాబుగారు తీవ్ర అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ అణచివేయడానికి యత్నిస్తున్నారని తెలిపారు. తాను చేయని వ్యాఖ్యలకు 70 ఏళ్ల వృద్ధుడైన, సీనియర్ జర్నలిస్టు కొమ్మినేని శ్రీనివాసరావుని అరెస్టు చేసి కక్షసాధింపుల విష సంస్కృతిని పతాక స్థాయికి తీసుకెళ్లారని మండిపడ్డారు. సహజంగా ఒక డిబేట్ జరిగేటప్పుడు, వక్తలు మాట్లాడే మాటలకు, యాంకర్‌కు ఏం సంబంధం అని వైఎస్ జగన్ సందేహం వ్యక్తం చేశారు. సహజంగానే ఓ డిబేట్‌లో వక్తలు కొందరు అనుకూలంగానూ, కొందరు వ్యతిరేకంగానూ మాట్లాడుతూ ఉంటారని గుర్తు చేశారు. కొన్ని టీవీ ఛానళ్లలో వ్యక్తిత్వాలను హననం చేస్తూ చాలామంది గెస్టులు మాట్లాడిన సందర్భాలు గతంలో మనం చూడలేదా?.. అవి ఇప్పటికీ కొనసాగడం లేదా? అని ప్రశ్నించారు. ప్రజల తరఫున మీడియా నిలవకూడదని, చంద్రబాబు చేసిన తప్పులను ప్రశ్నించకూడదని ఒక పథకం ప్రకారం లేని వాటిని ఆపాదిస్తూ, టాపిక్‌లను డైవర్ట్ చేస్తూ, వక్రీకరిస్తూ, సాక్షి మీడియాపైనా దాడులు చేయిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కొమ్మినేనిపై చంద్రబాబు కక్ష కట్టడం ఇది తొలిసారి కాదన్నారు. గతంలోనే ఆయన ఉద్యోగాన్ని ఊడగొట్టాడని చెప్పుకొచ్చారు. ఇప్పుడు కూడా తనకు మద్దతుగా లేవన్న కారణంతో ఆయా ఛానళ్లను నియంత్రిస్తూ కక్ష సాధిస్తున్నారని చెప్పుకొచ్చారు. కొమ్మినేని అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నానని వైఎస్ జగన్ స్పష్టం చేశారు. ప్రజలు మీకు ఇచ్చిన అధికారం ఐదేళ్లే.. అందులో ఏడాది గడిచిపోయిందన్నారు. మిగిలిన నాలుగేళ్ల తర్వాత మీరు చేసిన అన్యాయాలు, అక్రమాలు, అధికార దుర్వినియోగానికి ప్రజలకు తప్పకుండా

సమాధానం చెప్పాల్సి ఉంటుందని పేర్కొన్నారు. చేసిన తప్పులకు బాధ్యత వహించాల్సి ఉంటుందని గుర్తుపెట్టుకోండంటూ సీఎం చంద్రబాబుకు హితవు పలికారు.

# స్కూళ్లు తెరిచే వేళ...నిర్లక్ష్యం వీడాలి!

మరో రెండు రోజుల్లో పాఠశాలలు తెరవబోతున్నారు. ఎక్కడి సమస్యలు అక్కడే అన్నట్లుగా పరిస్థితి ఉంది. ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు మాత్రం ఎప్పటి లాగేనే ఇప్పటికే ఫిజులు వసేలు చేసేసుకున్నాయి.

లక్షల్లో ఫీజలలో విద్యా వ్యాపారాన్ని కొనసాగిస్తున్నాయి. తల్లిదండ్రులు ఆందోలనలు గాలిలో కలిసి పోయాయి. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో పాలకుల ప్రైవేట్ ఫీజుల దోపిడీని కట్టడి చేయడంలో పూర్తిగా విఫలం అయ్యాయి. విద్యారంగంలో విప్లవం అంటూ ప్రకటనలు గుప్పిస్తున్నా.. ఆచరణలో మార్పులు మాత్రం కానరావడం లేదు. ఎందుకనో పాలకులు ఎవరు అధికారంలో ఉన్నా విద్యారంగంపై నిర్లక్ష్యం వహిస్తున్నారు. ఫీజుల దోపిడీపై గళమెత్తుతున్నా పట్టించుకోవడం లేదు. ఫీజుల నియంత్రణపై కఠిన చర్యలు తీసుకోవడం లేదు. కార్పోరేట్ స్కూళ్ల పేరుతో చేస్తున్న దోపిడీ అంతాఇంతా కాదు. బిఆర్ఎస్ హయాంలో తెలంగాణలో కెజి టూ పిజి విద్యకు ప్రణాళిక ప్రకటించినా ఎందుకనో అది పట్టాలకెక్కలేదు. ఎపిలో జగనన్న విద్యా కానుక తప్ప స్కూళ్ల బలోపేతం జరగలేదు. ప్రభుత్వాలు మారి రేవంత్ రెడ్డి, చంద్రబాబులు అధికారంలోకి వచ్చి ఏడాది దాటినా ఎక్కడి గొంగళి అక్కడే అన్నచందంగా ఉంది. ఎపిలో టెన్త్ మూల్యాంకనంలో అనేక అవకతవకలు బయటపడ్డాయి. దీనిని బయటకు పెద్దగా పొక్కకుండా మేనేజ్ చేశారు. ఇలా విద్ఆయరంగంలో అవతకవలు మొదలు, ఫీజుల మోత, సౌకర్యాల విషయంలో ప్రభుత్వాలు పెద్దగా దృష్టి సారించడం లేదు. ఇకపోతే పరీక్షల్లో ప్రైవేట్ స్కూళ్లు, కాలేజీల్లో చదివిన వారు మత్రమే టాపర్స్‌గా నిలుస్తున్నారు. ఇలా ఎందుకు జరుగుతుందో గమనించాలి. దీనివెనక ఏదైనా గూడుపుఠాణి ఉందా అన్నది బయటపెట్టాలి. కార్పోరేట్ స్కూళ్ల ఫీజుల దోపిడీపై హైదరాబాద్‌లో ఏటా తల్లిదండ్రులు ఆందోళన చేసిన ఫలితం కానరాలేదు. ఏటా ఇది జరుగుతూనే ఉంది. అయినా ఫీజుల దోపిడీ పెరుగుతోందే తప్ప ఆగడం లేదు. లెక్కాపత్రం లేకుండా వసూలు చేస్తున్న మొత్తాలతో మధ్యతరగతి ప్రజలు కుదేలవు తున్నారు. నిజానికి తెలంగాణలో కులమతాలకు అతీతంగా విద్యను అందిస్తానని ఆనటి సిఎం కెసిఆర్ పలుమార్లు ప్రకటించారు. సామాన్యుడి నుంచి, రాజకీయనాయకుల, అధికారుల పిల్లలంతా ఒకే విద్యా విధానంలో చదవాలన్న ఆకాంక్షను ప్రకటించారు. కులరహిత హాస్టళ్లు ఉండకూడదని కూడా చెప్పారు. ఇలా కబుర్లు చెప్పి,ప్రజలను నమమించి బురిడీ కొట్టించారు. నిజానికి కామన్ ఎడ్యుకేషన్ అన్నది సమాజాంలో అంతరాలను తొలగిస్తుంది. అది ఎల్‌కెజి నుంచే పిల్లల్లో భేదభావాలు లేకుండా చేస్తుంది. ఇప్పుడున్న స్కూళ్లను చూస్తుంటే ఆర్థికస్థాయిని బట్టి నడుపుతున్నారు.

# నేటి షైనింగ్ స్టార్స్..రేపటి డైమెండ్ స్టార్స్..

విజయవాడ: పరీక్షా ఫలితాలలో అత్యుత్తమ ప్రతిభ కనపరచిన నేటి షైనింగ్ స్టార్స్..రేపటి డైమెండ్ స్టార్స్‌గా ఎదగాలని సమాజ పురోగతికి విద్య ఎంతో దోహదపడుతుందని, విద్యార్థుల ఆశయ సాధనకు ప్రభుత్వం ఆసరా ఉంటుందని, ఉపాధ్యాయులు మార్గదర్శకులై విద్యార్థుల కలల సాకారానికి కృషి చేయాలని వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ, జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి సత్య కుమార్ యాదవ్ అన్నారు.పదవ తరగతి ఇంటర్ మీడియేట్ –2025 పరీక్ష ఫలితాలలో అసాధారణ ప్రతిభ కనపరచిన విద్యార్థులను గుర్తించి ప్రోత్సహించేందుకు నిర్వహించిన షైనింగ్ స్టార్స్ అవార్డుల కార్యక్రమం సోమవారం నగరంలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ, జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి సత్య కుమార్ యాదవ్ హాజరైన ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ, ప్రభుత్వ విప్, శాసనసభ్యులు గద్దె రామ్మోహన్, బొండా ఉమామహేశ్వరరావు, యార్లగడ్డ వెంకట్రావ్, జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, మున్సిపల్ కమీషనర్ హెచ్‌యం ధ్యాన చంద్ర లు పాల్గొని విద్యార్థులకు అవార్డులను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వినూత్న పథకాలతో విద్యార్థులకు చదువుపట్ల మరింత ఉత్సాహం ఆసక్తిని కలిగించే విధంగా అనేక పథకాలను ప్రవేశ పెట్టారన్నారు. ముఖ్యంగా డొక్కా సీతమ్మ మధ్యాహ్న బోజన పథకం, డా. సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర వంటి పథకాలు ఉన్నాయన్నారు. రాష్ట్రాన్ని క్వాంటమ్ ర్యాలీగా కొత్త కొత్త ఆవిష్కరణలతో కేంద్రంగా చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నామన్నారు. కేంద్రం నుండి డిజిటల్ ఇండియా, మేకింగ్ ఇండియా వంటి కార్యక్రమాలతో సహకారం అందిస్తున్నారన్నారు. రాష్ట్రాన్ని ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ (ఏఐ) కేంద్రంగా చేయాలని 500లకు పైగా స్టార్టప్‌లను ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. గత ప్రభుత్వాలు పాఠశాల, కళాశాల విద్యను నిర్వీర్యం చేశాయన్నారు. కొత్త కొత్త పథకాలతో విద్యార్థులకు చదువు పట్ల మరింత ఉత్సాహం, ఆసక్తిని కలిగించే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్‌లు వినూత్న పథకాలు, కార్యక్రమాలను అమలు చేస్తున్నారన్నారు. విద్యార్థులు ఇదే ప్రతిభను కొనసాగిస్తూ భవిష్యత్‌ను తీర్చిదిద్దుకోవాలన్నారు. ఐఏఎస్‌లను స్ఫూర్తిగా తీసుకుని పాలసీ మేకింగ్‌లో భాగస్వాములు కావాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు కలల సాకారమైన స్వర్ణాంధ్ర –2047, వికసిత్ భారత్ నిర్మాణంలో భాగంగా మన దేశం ప్రపంచంలోనే అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా రూపొందే కల సాకారంలో భాగస్వాములు కావాలన్నారు. విద్యార్థులు అన్ని విషయాలలోను అవగాహన కల్పించుకుని సమాజ వికాసానికి పాటుపడాలన్నారు.

ఉత్తేజిత దినపత్రిక



# ఉక్కు ఫ్యాక్టరీలో తొలగించిన రెండు వేల 500 మంది కాంట్రాక్ట్ కార్మికులను తక్షణమే డ్యూటీలోకి తీసుకోవాలని కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఎమ్మార్వో ఆఫీస్ ముందు ధర్నా

**ఎమ్మిగనూరు జూన్ 9 తేదీ విశాఖ ఉక్కు ఫ్యాక్టరీలో తొలగించిన రెండు వేల 500 మంది కాంట్రాక్ట్ కార్మికులను తక్షణమే డ్యూటీలోకి తీసుకోవాలని కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఎమ్మార్వో ఆఫీస్ ముందు ధర్నా కూటమి ప్రభుత్వం బాధ్యత వహించి కార్మికులకు న్యాయం చేయాలి కార్మిక సంఘాల డిమాండ్ రాష్ట్రవ్యాప్తంగా కార్మిక సంఘాలు పిలుపుమేరకు**




**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**

ఎమ్మిగనందు జూన్ 9 సోమవారం సిఐటియు ఐఎఫ్టియు ఐఎఫ్టియు సంఘాల ఆధ్వర్యంలో ఎమ్మార్వో ఆఫీస్ ముందు ధర్నా చేసిన సందర్భంగా సిఐటియు తాలూకా కార్యదర్శి బి రాముడు ఐ ఎఫ్ టి యు తాలూకా కార్యదర్శి ఎస్ బాలరాజు ఐ ఎఫ్ టి యు కార్యదర్శి అనీఫ్ గారు రైతు కూలి సంఘం తాలూకా నాయకులు ఎం సత్తన్న బి ఏ షేప్ మాట్లాడుతూ విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు 32 మంది కార్మికులు ప్రాణ త్యాగం చేసి స్టీల్ ప్లాంటును ఆంధ్రప్రదేశ్ కు ఆస్తిగా ఇచ్చారని అదేవిధంగా 52 మంది కమ్యూనిస్టు పార్టీ ఎమ్మెల్యేలు విశాఖ ఉక్కు కోసం రాజీనామాలు త్యాగం చేశారని కొనియాడారు కేంద్ర ప్రభుత్వం పలుమార్లు ప్రైవేటీకరణ చేయబోమని కేంద్రమంత్రి కుమారస్వామి పలుమార్లు హామీ ఇచ్చారని కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు స్టీల్ ప్లాంటును కాపాడుతాం కార్మికులను ఒక్కరిని కూడా తీసివేయం అని హామీలు ఇవ్వడం జరిగింది డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గారు స్టీల్ ఫ్యాక్టరీని కార్మికులను రక్షించుకుంటామని చెప్పి బహిరంగ సభలో హామీ ఇవ్వడం జరిగిందని సాక్షాత్తు సీఎం గారు బహిరంగ సభలో స్టీల్ ఫ్యాక్టరీ కోసం కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి ప్యాకేజీలు తెస్తామని హామీ ఇవ్వడం జరిగింది ఇటువంటి పరిస్థితుల్లో మే 20 నుండి కాంట్రాక్ట్ కార్మికులను 3500 మందిని ముందస్తు నోటీసులు ఇవ్వకుండా ఇంటికి పంపించడం జరిగింది. అదేవిధంగా ఎనిమిది నెలల పెండింగ్ వేతనాలు ఇవ్వకుండా వారి కుటుంబాలను ఇబ్బంది పెట్టడం సరైంది కాదన్నారు తక్షణమే 3500 మందిని కాంట్రాక్ట్ కార్మికులను పనిలోకి తీసుకోవాలని కార్మిక సంఘాలు డిమాండ్ చేసినాయి ఫ్రీ ఫోర్ ద్వారా కార్మికులను ఆదుకోవాలని కోరుతున్నాయి ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే ఉద్యమాలను ఉధృతం చేస్తామని తెలిపారు డిమాండ్ల పత్రం ఎమ్మార్వో గారికి ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో సిఐటియు ఐఎఫ్టియు రైతు కూలి సంఘం నాయకులు వేణు రహిమాన్ జయన్న బాబు మోహిన్ కార్మికులు పాల్గొన్నారు

# మహిళలపై, విద్యార్థులపై జరుగుతున్న అత్యాచారాలను హత్యలను అరికట్టడంలో ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయి

**ఉత్తేజిత ప్రతినిధి**




మహిళలపై చిన్నారులపై జరుగుతున్న అత్యాచారాలను హత్యలను అరికట్టడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని ఎస్సీ ఎస్టీ బిసి మైనార్టీ మహిళా ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షురాలు నంది విజయలక్ష్మీ అన్నారు. ఈ సందర్భంగా నంది విజయలక్ష్మీ మాట్లాడుతూ సత్య సాయి జిల్లాలో దళిత మైనర్ బాలికపై జరిగిన సామూహిక అత్యాచార సంఘటన మరువక ముందే అనంతపురం జిల్లాకు చెందిన విద్యార్థిని హత్య చేసిన నిందితుల్ని తక్షణమే అరెస్టు చేయాలని ఆమె డిమాండ్ చేశారు. అనంతపురం జిల్లా రామకృష్ణ కాలనీకి చెందిన ఇంటర్ విద్యార్థిని అత్యాచార హత్య ఘటన బాధాకరమని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలపై జరుగుతున్న అత్యాచారాలను హింసను అరికట్టే చర్యల్లో పోలీసు యంత్రాంగం కూడా పూర్తిగా విఫలమయిందని ఆమె అన్నారు. దేశవ్యాప్తంగా మహిళలపై విద్యార్థులపై చిన్నారులపై అత్యాచారాలు హత్యలు విపరీతంగా పెరిగిపోతున్న పాలకులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరించడం సరైనది కాదని ఆమె తెలిపారు. అత్యాచారాలు హత్యల పైన స్పెషల్ ఫోర్స్ ను ఏర్పాటు చేయాలని బాధిత మహిళలకు సత్వర న్యాయం జరిగేలా ఫాస్టు ట్రాక్ కోర్టు ద్వారా మూడు నెలల్లో కేసు విచారణ జరిపి నిందితుల్ని చట్టప్రకారం శిక్షించేలా చర్యలను తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు.

# స్కూళ్లు తెరిచే వేళ...నిర్లక్ష్యం వీడాలి!

మరో రెండు రోజుల్లో పాఠశాలలు తెరవబోతున్నారు. ఎక్కడి సమస్యలు అక్కడే అన్నట్లుగా పరిస్థితి ఉంది. ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు మాత్రం ఎప్పటి లాగేనే ఇప్పటికే ఫీజులు వసేలు చేసేసుకున్నాయి. లక్షల్లో ఫీజలలో విద్యా వ్యాపారాన్ని కొనసాగిస్తున్నాయి. తల్లిదండ్రులు ఆందోలనలు గాలిలో కలిసి పోయాయి. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో పాలకుల ప్రైవేట్ ఫీజుల దోపిడీని కట్టడి చేయడంలో పూర్తిగా విఫలం అయ్యాయి. విద్యారంగంలో విప్లవం అంటూ ప్రకటనలు గుప్పిస్తున్నా.. ఆచరణలో మార్పులు మాత్రం కానరావడం లేదు. ఎందుకనో పాలకులు ఎవరు అధికారంలో ఉన్నా విద్యారంగంపై నిర్లక్ష్యం వహిస్తున్నారు. ఫీజుల దోపిడీపై గళమెత్తుతున్నా పట్టించుకోవడం లేదు. ఫీజుల నియంత్రణపై కఠిన చర్యలు తీసుకోవడం లేదు. కార్పోరేట్ స్కూళ్ల పేరుతో చేస్తున్న దోపిడీ అంతాఇంతా కాదు. బిఆర్ఎస్ హయాంలో తెలంగాణలో కెజి టూ పిజి విద్యకు ప్రణాళిక ప్రకటించినా ఎందుకనో అది పట్టాలకెక్కలేదు. ఎపిలో జగనన్న విద్యా కానుక తప్ప స్కూళ్ల బలోపేతం జరగలేదు. ప్రభుత్వాలు మారి రేవంత్ రెడ్డి, చంద్రబాబులు అధికారంలోకి వచ్చి ఏడాది దాటినా ఎక్కడి గొంగళి అక్కడే అన్నచందంగా ఉంది. ఎపిలో టెన్త్ మూల్యాంకనంలో అనేక అవకతవకలు బయటపడ్డాయి. దీనిని బయటకు పెద్దగా పొక్కకుండా మేనేజ్ చేశారు. ఇలా విద్‌ఆయరంగంలో అవతకవలు మొదలు, ఫీజుల మోత, సౌకర్యాల విషయంలో ప్రభుత్వాలు పెద్దగా దృష్టి సారించడం లేదు. ఇకపోతే పరీక్షల్లో ప్రైవేట్ స్కూళ్లు, కాలేజీల్లో చదివిన వారు మత్రమే టాపర్స్‌గా నిలుస్తున్నారు. ఇలా ఎందుకు జరుగుతుందో గమనించాలి. దీనివెనక ఏదైనా గూడుపుఠాణి ఉందా అన్నది బయటపెట్టాలి. కార్పోరేట్ స్కూళ్ల ఫీజుల దోపిడీపై హైదరాబాద్‌లో ఏటా తల్లిదండ్రులు ఆందోళన చేసిన ఫలితం కానరాలేదు. ఏటా ఇది జరుగుతూనే ఉంది. అయినా ఫీజుల దోపిడీ పెరగుతోందే తప్ప ఆగడం లేదు. లెక్కాపత్రం లేకుండా వసూలు చేస్తున్న మొత్తాలతో మధ్యతరగతి ప్రజలు కుదేలవు తున్నారు. నిజానికి తెలంగాణలో కులమతాలకు అతీతంగా విద్యను అందిస్తానని ఆనటి సిఎం కెసిఆర్ పలుమార్లు ప్రకటించారు. సామాన్యుడి నుంచి, రాజకీయనాయకుల, అధికారుల పిల్లలంతా ఒకే విద్యా విధానంలో చదవాలన్న ఆకాంక్షను ప్రకటించారు. కులరహిత హాస్టళు ఉండకూడదని కూడా చెప్పారు. ఇలా కబుర్లు చెప్పి,ప్రజలను నమమించి బురిడీ కొట్టించారు. నిజానికి కామన్ ఎడ్యుకేషన్ అన్నది సమాజాంలో అంతరాలను తొలగిస్తుంది. అది ఎల్‌కెజి నుంచే పిల్లల్లో భేదభావాలు లేకుండా చేస్తుంది. ఇప్పుడున్న స్కూళ్లను చూస్తుంటే ఆర్థికస్థాయిని బట్టి నడుపుతున్నారు. స్కూళ్లను ఇంటిగ్రేడ్ చేస్తామని, కులరహిత హాస్టళ్లు తొలగిస్తామని చెప్పినా..కార్యరూపం దాల్చడం లేదు. కొత్తగా గురుకులాలు, ఉర్దూమీడియం స్కూళ్లు ప్రారంభించడం, కులాలా వారీగా అనేక హాస్టళ్లను కొత్తగా చేప్టటడం వల్ల విద్యారంతంలో సంస్కరణలు అటకెక్కించారనే భావించాలి. ఎపిలో సర్కార్ స్కూళ్లను బాగుచేస్‌ఆమని, విద్యాదీవెనతతో కిట్లు ఇస్తున్నామని చెప్పారు. ఇకపోతే హైదరాబాద్, తదితర పట్టణాల్లో కార్పోరేట్ స్కూల్ కల్చర్ వచ్చాక క్రీడలను పూర్తిగా విస్మరించారు. కేవలం ఇరుకుగదుల్లో పిల్లలను బందీలను చేశారు. పుస్తకాలను బట్టీ పట్టించడం తప్ప మరోటి వారికి తెలియకుండా చేస్తున్నారు. క్రీడా పోటీలలో పాల్గొన్న విద్యార్థులు ఏక కాలంలో చదువులపై, ఆటలపై దృష్టి సారించలేరు. అటువంటి విద్యార్థులకు ఉన్నత చదువులలో రిజర్వేషన్ సౌకర్యం ఉండాలి. ఉద్యోగాలలో రిజర్వేషన్ల వల్ల క్రీడాకారులకు భవిష్యత్ ఉపాధికి హామీ ఉంటే క్రీడల్లో తమ పిల్లల్ని ప్రోత్సహించే తల్లిదండ్రుల సంఖ్య క్రమంగా పెరగడానికి అవకాశాలు ఉంటాయి. క్రీడలకు సరైన ప్రోత్సహకాలులేక ఎంతోమంది భావిక్రీడాకారులు మట్టిలో మాణిక్యాల వలే మిగిలిపోయారు.

జాతీయ అంతర్జాతీయ స్థాయిలో రాణించిన క్రీడాకారులు కూడా దినసరి కూలీలాగా చిన్న చిన్న ఉద్యోగాలు చేసుకుంటూ కాలం వెళ్ళదీస్తున్న ఘటనలు చూస్తూనే ఉన్నాం. అందుకే అన్ని రంగాల్లో విద్యార్థులు విజయాలు సాధించేలా మన విద్యారంగాన్ని తీర్చిదిద్దుకోవాలి.

# అట్టహాసంగా మార్కెట్ యార్డ్ చైర్మన్, వైస్ చైర్మన్, డైరెక్టర్ల ప్రమాణస్వీకారం

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**



**ఎమ్మిగనూరు జూన్ 9 సోమవారం క్షుణ్ణంగా పరిశీలించి, అందరి అభిప్రాయాల మేరకే చైర్మన్ పదవి కల్పించాం ప్రతి వర్గానికి చైతన్యం తెచ్చిన పార్టీ టిడిపి నూతన పాలకవర్గం యార్డ్ అభివృద్ధికి తోడ్పడాలి : ఎమ్మెల్యే బీవీ. జయనాగేశ్వరరెడ్డి కర్నూలు పార్లమెంట్లో బీసీలకు పైకి తెచ్చింది బీవీ మోహన్ రెడ్డి :- తిక్కా రెడ్డి బీవీ కుటుంబాన్ని బీసీలు రుణపడి ఉంటారు :- రాఘవేంద్ర రెడ్డి గత వైసిపి ప్రభుత్వం బీసీలకు చిన్న చూపు చూసింది :- కప్పట్రాల బొజ్జమ్మ టీడీపీలో కురుబలకు ప్రత్యేక గుర్తింపుని ఇచ్చింది :- కురువ కార్పొరేషన్ చైర్మన్ దేవేంద్రప్ప ప్రమాణ స్వీకారం చేసిన నూతన పాలకవర్గం**

ఎమ్మిగనూరు వ్యవసాయ మార్కెట్ యార్డ్ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారోత్సవం సోమవారం అట్టహాసంగా జరిగింది. ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి గారి ఆధ్వర్యంలో నూతన చైర్మన్ కురువ మల్లయ్య, వైస్ చైర్మన్ వాల్మీకి ఆంజనేయులతో పాటు డైరెక్టర్లను మార్కెట్ యార్డ్ సెక్రెటరీ ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి గారు మాట్లాడుతూ ఎన్నికల్లో ఎవరు ఎంత పని చేశారో అవన్నీ గుర్తు పెట్టుకొని అందరి అభిప్రాయం అందరికీ పదవులు ఇస్తున్నామని తెలిపారు. రానున్న రోజుల్లో కూడా అనేక పదవులు రాబోతున్నాయని స్పష్టం చేశారు. బీసీలకు బివి మోహన్ రెడ్డి కుటుంబం ఎల్లప్పుడూ అగ్రస్థానంలో నిలబెడుతుందని స్పష్టం చేశారు. మంత్రి నారా లోకేష్ యువగళం పాదయాత్రలో చూసిన ఈ మార్కెట్ అన్ని విధాల అభివృద్ధి చేయాలని ఆదేశించారని. ఈ నూతన పాలకవర్గంలో అన్ని కులాలకు స్థానం కల్పించడం జరిగిందన్నారు. ఈ మార్కెట్ యార్డ్ కు ఎంతో చరిత్ర కలిగి ఉందని నూతన పాలకవర్గం అభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. సీఎం చంద్రబాబు నాయుడు గారి ఆధ్వర్యంలో నియోజకవర్గ ప్రజలు, పార్టీ నాయకుల అభిప్రాయాల మేరకే మార్కెట్ యార్డ్ చైర్మన్ పదవిని కల్పించడం జరిగింది తెలిపారు.

**బీసీలకు పైకి తెచ్చింది బీవీ మోహన్ రెడ్డి..**

కర్నూల్ పార్లమెంట్ పరిధిలో బీసీలకు మాజీ మంత్రి బివి మోహన్ రెడ్డి పైకి తీసుకొచ్చారని టిడిపి జిల్లా అధ్యక్షులు తిక్కరెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు పెద్దపెద్ద వేశారని, టీడీపీలో అందరికీ పదవులు సొంతం అని ఎమ్మెల్యే బీవీ నిరూపించారన్నారు. ఆదోని మార్కెట్ తర్వాత ఎమ్మిగనూరు మార్కెట్ యార్డ్ గా పేరు గాంచింది. చైర్మన్ మల్లయ్య రైతు గా ఉన్నారు. వ్యాపారస్తులు బాగుంటే రైతులు బాగుంటారు. సీఎం చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం చేసినప్పటి నుంచి వర్షాలు పడుతూనే ఉన్నాయి.. వైసీపీ వాళ్లు వర్షాలు రావని చేపిన వాళ్లు ఏమి అంటారుని ప్రశ్నించారు. మాజీ సీఎం జగన్ హయాంలో ఎవరి ఆస్తి ఎక్కడో తెలియని పరిస్థితి. సీబీన్ హయాంలో భద్రత ఉందన్నారు. జగన్ ఒక్క ఉద్యోగం ఇవ్వలేదు. కేవలం బటన్ నొక్కడం తప్ప.. ఏమి చేయలేదు. చంద్రబాబును గౌరవించి రాష్ట్రాన్ని పెట్టుబడులు పెడుతున్నారు. బీవీ టెక్స్ టైల్ మూలాన పడిన తీసుకొచ్చారు. గుండ్రవుల ప్రాజెక్టు పూర్తి అయితే రైతులకు ఇబ్బందులు ఉండవు. మోహన్ రెడ్డి ప్రతి వీధిని అభివృద్ధి చేశారు. టీడీపీలో పని చేసిన వారికి పదవులు ఖచ్చితంగా ఇచ్చి న్యాయం చేస్తుంది. బీవీని నమ్ముకున్న వారిని న్యాయం చేస్తారని పేర్కొన్నారు.

**గత వైసిపి ప్రభుత్వం బీసీలకు చిన్నచూపు చూసింది :- కప్పట్రాళ్ల బుజ్జమ్మ**

బీసీలకు సీఎం చంద్రబాబు ఎంతో ప్రాధాన్యత ఇచ్చారు. ఎంపీ, ఎమ్మెల్యే, కార్పొరేషన్ చైర్మన్, చేశారు. గత వైసీపీ ప్రభుత్వం బీసీలకు చిన్న చూపు చూసిందన్నారు. ఎమ్మిగనూరు ప్రజలతో మా నాన్నకు ఎంతో సన్నిహితం ఉంది. తాను ఈ కార్యక్రమానికి రావడం సంతోషంగా ఉందన్నారు.

**బీవీ కుటుంబాన్ని బీసీలు రుణపడి ఉంటారు**

– మంత్రాలయం ఇంచార్జి రాఘవేంద్ర రెడ్డి బివి కుటుంబాన్ని ఎల్లప్పుడు రుణపడి ఉంటారని, బీవీ అంటే బీసీ అని మంత్రాలయం ఇంచార్జి రాఘవేంద్ర రెడ్డి పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ బీవీ మోహన్ రెడ్డి మా నాన్నతో రాజకీయాలు చేశారు. బీవీ మోహన్ రెడ్డి కు రెట్టింపు ఎమ్మెల్యే బీవీ చేస్తున్నారు. బీవీ మోహన్ రెడ్డి మాదిరిగా బీసీలు బీవీని గెలిపిస్తారు రుణం తీర్చుకుంటారు ఆయనకు తోడు ఉండాలన్నారు.

**కూటమి ప్రభుత్వంలో అన్ని వర్గాలకు పెద్దపీట జనసేన ఇంచార్జి రేఖ గౌడ్**

కూటమి ప్రభుత్వంలో అన్ని పదవుల్లో అన్ని వర్గాలకు పెద్ద పీట వేస్తున్నారని ఇందుకు నిదర్శనం ఎమ్మిగనూరు మార్కెట్ యార్డ్ నూతన పాలక వర్గం అని జనసేన ఇంచార్జి రేఖ గౌడ్ పేర్కొన్నారు.

# ప్రతిభకు పట్టం కట్టేలా షైనింగ్ స్టార్స్ అవార్డ్స్ : జిల్లా ఇన్చార్జి మంత్రి అనగాని సత్య ప్రసాద్

**తిరుపతి, ఉత్తేజిత ప్రతినిధి,జూన్ 9**




: ప్రతిభకు పట్టం కట్టేలా, విద్యార్థులను ప్రోత్సహించేలా షైనింగ్ స్టార్స్ అవార్డ్స్, ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినీ విద్యార్థులకు ఇవ్వడం జరిగిందని రెవెన్యు రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖా మంత్రి మరియు జిల్లా ఇన్చార్జి మంత్రి వర్యులు అనగాని సత్య ప్రసాద్ పేర్కొన్నారు.సోమవారం ఉదయం స్థానిక మహతి ఆడిటోరియం నందు జిల్లా విద్యాశాఖ మరియు సమగ్ర శిక్ష ఆధర్వంలో 2024-25 సంవత్సరంలో నిర్వహించిన పదవ తరగతి మరియు ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు షైనింగ్ స్టార్స్ అవార్డుల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా.వెంకటేశ్వర్ ఎస్, చంద్రగిరి, తిరుపతి, సత్యవేడు ఎంఎల్ఏ లు పులివర్తి నాని, ఆరణి శ్రీనివాసులు, కోనేటి ఆదిమూలం, గ్రీన్ అండ్ బ్యూటిఫికేషన్ చైర్మన్ సుగుణమ్మ, హస్త కళా కార్పోరేషన్ చైర్మన్ పసుపులేటి హరిప్రసాద్ , యాదవ కార్పోరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, నాయి బ్రాహ్మణ కార్పోరేషన్ చైర్మన్ రుద్ర కోటి సదాశివం, డిప్యుటీ మేయర్ ఆర్.సి. ముని కృష్ణలతో కలసి ముఖ్య అతిథిగా రెవెన్యు రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖా మంత్రి మరియు జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు అనగాని సత్యప్రసాద్ పాల్గొన్నారు. జిల్లా ఇన్చార్జి మంత్రి వర్యులు మాట్లాడుతూ.. ప్రతిభకు పట్టం కట్టేలా, విద్యార్థినీ విద్యార్థులను ప్రోత్సహించేలా విద్యలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి అత్యధిక మార్కులు సాధించిన వారికి షైనింగ్ స్టార్స్ అవార్డ్స్ ఇవ్వడం జరిగిందని జిల్లా ఇన్చార్జి మంత్రి అనగాని సత్య ప్రసాద్ తెలిపారు. పేదరికం వలన విద్యార్థులు చదువుకు దూరం కాకూడదనే ఉద్దేశ్యంతో విలువలతో కూడిన విద్య ను తీసుకువచ్చేలా విద్యా శాఖా మంత్రి నారా లోకేష్ కృషి చేస్తున్నారని తెలిపారు. రాష్ట్రాన్ని నాలెడ్జ్ హబ్ గా మార్చేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, విద్యా శాఖా మంత్రి కృషి చేస్తున్నారని తెలిపారు. కేజీ నుంచి పిజి వరకు విద్యా వ్యవస్థలో ప్రక్షాళన చేసే దిశగా ప్రణాలికా బద్దంగా కృషి చేస్తున్నారని అన్నారు. అలాగే ప్రభుత్వ బడులలో విద్యా శాతం పెంచే దిశగా మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేస్తున్నారన్నారు. విద్యార్థులను ప్రోత్సహించే దిశగా షైనింగ్ స్టార్స్ అవార్డ్స్ ఇవ్వడం జరుగుతోందని ప్రభుత్వం ఇచ్చే ఈ ప్రోత్సాహకాలను విద్యార్థులంతా సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులను ప్రోత్సహించే దిశగా షైనింగ్ స్టార్ అవార్డ్ లు ఇచ్చే ఒక మంచి కార్యక్రమానికి ఈరోజు శ్రీకారం చుట్టిందని తెలిపారు. ఇందులో భాగంగా నేడు 2024-25 విద్యాసంవత్సరంలో జిల్లాలో ఉత్తమ మార్కులు సాధించిన 207 మంది10 వ తరగతి, 40 మంది ఇంటర్ విద్యార్థినీ విద్యార్థుల కు షైనింగ్ స్టార్స్ అవార్డ్స్ తో పాటు రూ.20 వేల నగదు, మెడల్స్ ఇవ్వడం జరిగిందని తెలిపారు. బడుల్లో అత్యంత ప్రతిభ కనబరచిన పదవ తరగతి, ఇంటర్మీడియట్ లో మంచి మార్కులు సాధించిన పిల్లలందరికీ ఈరోజు మండలాల వారీగా విద్యా శాఖా వారి ఆద్వర్యం లో షైనింగ్ స్టార్స్ కార్యక్రమాన్ని జరుపుకుంటున్నామని తెలిపారు. ప్రభుత్వ బడులలో పిల్లలు చదువుకొని అక్కడున్నటువంటి సదుపాయాలను వాడుకొని మంచి మార్కులు సాధించి అవార్డులు తీసుకోవడం అందరికీ ఆదర్శంగా ఉంటుందని తెలిపారు. తద్వారా రాబోయే విద్యా సంవత్సరాలలో అందరు విద్యార్థులు కూడా వారిని ఆదర్శంగా తీసుకుని అభివృద్ధిలోకి రావాలని తెలిపారు. విద్యార్థులందరూ హార్డ్ వర్క్ నుండి స్మార్ట్ వర్క్ మీద దృష్టి పెట్టాలని అన్నారు. భోదనలో నేర్చుకోవడం నిరంతర ప్రక్రియ అని అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవాలని , చదువు అనేది విద్యార్థులకు భారం కాకూడదని తెలిపారు. తల్లిదండ్రులు విద్యార్థులను ఎటువంటి ఒత్తిడికి గురి చేయకుండా ప్రశాంత వాతావరణంలో చదువుకునేలా ప్రోత్సహించాలని అన్నారు. విద్యార్థుల ఆశయం అనేది దీర్ఘకాలిక లక్ష్యంగా ఉండాలన్నారు. విద్యార్థులు ఆత్మ విశ్వాసంతో తాము అనుకున్న ఆశయం వైపు అడుగులు వేయాలన్నారు. విద్యార్థులు టెక్నాలజీ అందిపుచ్చుకుని నైపున్యాభివృద్ధిగా దిశగా అడుగులు వేయాలన్నారు. సోషల్ మీడియా వలన చెడుతో పాటు మంచి కూడా ఉంటుందని అవసరానికి అనుగుణంగా సోషల్ మీడియాను మంచికి, విజ్ఞానాన్ని పెంపొందించుకునేందుకు వాడుకోవాలని అన్నారు. ప్రస్తుతం సైబర్ నేరాలు ఎక్కువవుతున్న తరుణంలో సోషల్ మీడియా పట్ల జాగ్రత్తగా ఉండాలని అన్నారు. విద్యార్థులకు చదువుతో పాటు నైపున్యాభివృద్ధిపై కూడా ప్రత్యేక దృష్టి పెట్టాలని ఉద్యోగ అవకాశాలు రావడానికి సులభం అవుతుందని తెలిపారు. ఏకాగ్రతతో విద్యార్థులు 24 గంటలు చదవడం కంటే రెండు మూడు గంటలు కేటాయించినా తాము అనుకున్న లక్ష్యాలను సాధించవచ్చని తెలిపారు. విద్యార్థులకు చదువుతో పాటు ఆట పాటల పై కూడా దృష్టి పెట్టడం వలన ఏకాగ్రత పెరుగుతుందన్నారు. తిరుపతి, సత్యవేడు శాసనసభ్యులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులను ప్రోత్సహించే దిశగా షైనింగ్ అవార్డులను ఇవ్వడం శుభ పరిణామమని తెలిపారు. పేదరికం, అసమానతలు రూపు మాపాలంటే విద్య ద్వారానే సాధ్యమని ఆ దిశగా విద్యా శాఖా మంత్రి విప్లవాత్మక మార్పులు తీసుకుని వస్తున్నారని తెలిపారు. యాదవ కార్పోరేషన్ చైర్మన్ మాట్లాడుతూ.. ప్రైవేటు విద్యాసంస్థలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలో అనేక మౌలిక వసతులను రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తోందని తెలిపారు. పేద విద్యార్థులకు మంచి ఫలితాలు అందించాలనే లక్ష్యంతో అనేక కార్యక్రమాలను ప్రవేశ పెట్టిందని తెలిపారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడలపైన కూడా ఆశక్తి చూపించి మంచి భవిష్యత్తు అందిపుచ్చుకోవాలన్నారు. నాయి బ్రాహ్మణ కార్పోరేషన్ చైర్మన్ మాట్లాడుతూ.. పేద విద్యార్థుల కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక విప్లవాత్మక కార్యక్రమాలను తీసుకుని వస్తున్నదని తెలిపారు. పేదరికం వలన చదువు దూరం కాకూడని ఉద్దేశ్యంతో విద్యార్థులకు అవార్డులను అందజేయడం జరిగిందని తెలిపారు.గ్రీన్ అండ్ బ్యూటిఫికేషన్ చైర్మన్ మాట్లాడుతూ.. విద్యకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని విద్య లేని వాడు వింత పశువు అనే సామెతను ప్రతి ఒక్కరు గుర్తు పెట్టుకోవాలని అన్నారు. అక్ష రాస్యతను పెంచే దిశగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకుని వస్తుందని ఆదిశగా ఈ రోజు పిల్లలను ఇంకా ప్రోత్సహించాలనే ఉద్దేశ్యంతో షైనింగ్ అవార్డులను విద్యార్థులకు అందజేయడం జరిగిందని తెలిపారు. తల్లి తరువాత రెండవ స్థానం గురువుదని విద్యార్థి లోని ఆశయాలను వెలికి తీసేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమం అనంతరం విద్యార్థులు, తల్లిదండ్రులు మాట్లాడుతూ... ప్రతిభ కనబరచిన విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం అవార్డులు అందించడం చాలా సంతోషంగా ఉందని ఇంకా ఉన్నత స్థానాలకు ఎదిగేలా కృషి చేస్తామని తెలిపారు. అనంతరం 2024-25 విద్యాసంవత్సరంలో జిల్లాలో ఉత్తమ మార్కులు సాధించిన 207 మంది 10 వ తరగతి, 40 మంది ఇంటర్ విద్యార్థులకు షైనింగ్ స్టార్స్ అవార్డ్స్ తో పాటు రూ.20 వేల నగదు మెడల్స్ ను ఇన్చార్జి మంత్రి కలెక్టర్, ఎంఎల్ఏ తదితరులతో కలిసి అందచేశారు ఈ కార్యక్రమంలో డి.ఈ.ఓ. కె.వి.ఎన్ కుమార్, సర్వ శిక్ష అభియాన్ సి.ఎం.ఓ. సురేష్, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

**2024-25 విద్యాసంవత్సరంలో జిల్లాలో ఉత్తమ మార్కులు సాధించిన 207 మంది 10 వ తరగతి, 40 మంది ఇంటర్ విద్యార్థులకు షైనింగ్ స్టార్స్ అవార్డ్స్ తో పాటు రూ.20 వేల నగదు మెడల్స్ బహుకరణసమాజానికి ఆదర్శంగా ఉండేలా విద్యార్థులు ఎదగాలి :జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ఎస్ విద్యార్థులు ఒత్తిడికి లోను కాకుండా ప్రశాంత వాతావరణంలో చదువుకునేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలిరాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులను ప్రోత్సహించే దిశగా షైనింగ్ స్టార్ అవార్డులను ఇవ్వడం శుభ పరిణామం : తిరుపతి, సత్యవేడు శాసనసభ్యులు**



ఉత్తేజిత దినపత్రిక

# ‘కొమ్మినేని’ స్వయంకృతం...!?

సీనియర్ జర్నలిస్టు ‘కొమ్మినేని శ్రీనివాసరావు’ అరెస్టు అందరూ ఊహించిందే...? ‘సాక్షిటివి’లో అమరావతి మహిళల గురించి ‘కృష్ణంరాజు’ అనే జర్నలిస్టు చేసిన వ్యాఖ్యలకు పరోక్షంగా మద్దతు ఇవ్వడంతోనే..‘కొమ్మినేని’కి కష్టాలు మొదలయ్యాయనే భావన జర్నలిస్టు వర్గాల్లో నెలకొంది. టిడిపిపై ఆయన గత కొన్నేళ్లుగా చేస్తోన్న దుష్ప్రచారానికి ఆయన ఎప్పుడో ఒకప్పుడు ఫలితాన్ని అనుభవిస్తారనే మాట ఆయా వర్గాల్లో ఉంది. ఒక జర్నలిస్టుగా చెప్పుకుంటూ..టిడిపి పార్టీ అంతానికి, ఆ పార్టీ అధినేత చంద్రబాబునాయుడిని దెబ్బతీయడానికి ఎన్నో ఎత్తులు వేస్తూ, వ్యూహాలు పన్నుతూ, జగన్ కుట్రలకు చేయూతనందిస్తూ ఆయన చేస్తోన్న కుతంత్రం చివరకు ఆయననే దెబ్బతీసింది. టిడిపి అధినేత చంద్రబాబుకు ఆయనకు దేనివల్లో విభేదాలు వచ్చాయి.ఒకప్పుడు చంద్రబాబు కిచెన్ క్యాబినెట్‌లో ‘కొమ్మినేని’ సభ్యుడంటారు. మరి ఏ విషయంలో వారి మధ్య విబేధాలు వచ్చాయో కానీ..తరువాత కాలంలో అవి..వారిని ఆగర్భశత్రువుల్లా మార్చాయంటారు. అయితే..ఆ విభేదాలను విబేధాలుగా ఉంచకుండా...ఆయన చంద్రబాబుపై శతృత్వాన్ని ప్రదర్శించారు. చంద్రబాబుపై జగన్ గెలిస్తే సంబరాలు చేసుకుంటూ అదేదో..తన విజయమన్నట్లు..జగన్ చంద్రబాబుపై ఓడిపోతే..తానే ఓడిపోయినట్లు ఆయన భావించి బాధపడేవారు. ఏడాది క్రితం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి బ్రహ్మాండమైన మెజార్టీతో గెలిస్తే..‘కొమ్మినేని’ తట్టుకోలేకపోయారు. కనీసం చంద్రబాబు ప్రభుత్వానికి ఆరు నెలలు సమయం కూడా ఇవ్వకుండానే దాడి మొదలెట్టారు.





ఈ దాడి నేపథ్యంలోనే ఇప్పుడు కట్టుతప్పారు.‘కృష్ణంరాజు’ అనే జర్నలిస్టు చేస్తోన్న వ్యాఖ్యల వల్ల ఇబ్బంది వస్తదన్న జానం ‘కొమ్మినేని’కి ఉంది. కానీ..చంద్రబాబు భయస్థుడు..తననేమీ చేయలేడులే..అనే తేలికభావంతో...కృష్ణంరాజు వ్యాఖ్యలను సమర్ధించాడు. కృష్ణంరాజు పనికిమాలిన మాటలు మాట్లాడుతున్నప్పుడు ఆయనకు ‘కొమ్మినేని’ కూడా తాళం వేశాడు. దీంతో..ఆయనంత ఆయనే..చంద్రబాబుకు దొరికిపోయాడు. గతంలో..చంద్రబాబును ఎన్నిసార్లు గేళిచేసినా..ఎగతాళి చేసినా..ఎద్దేవా చేసినా..అవమానించినా..చంద్రబాబు ఎప్పుడూ ‘కొమ్మినేని’ విషయాన్ని సీరియస్‌గా తీసుకోలేదు. శిశుపాలుడి తప్పులు లెక్కేస్తున్న కృష్ణపర్మాత్తలాగా చంద్రబాబు ‘కొమ్మినేని’ ఏమి చేసినా..సమయం వచ్చే వరకూ..చూస్తూనే ఉన్నారు. ఎప్పుడైతే మహిళల విషయంలో ‘కొమ్మినేని’, కృష్ణంరాజు నీచమైన వ్యాఖ్యలు చేశారో.. ఆ వెంటనే చంద్రబాబు తన తడాఖా చూపించారు. రాష్ట్ర వ్యాప్తంగా కేసులు నమోదు చేయించడంతో పాటు..ఆయనను వెంటనే అరెస్టు చేయించారు. అయితే..మొదటి, రెండో రోజు చంద్రబాబు మౌనంగా ఉండడంతో..ఇక తననేమీ చేయరులే..అన్న ధీమాతో ‘కొమ్మినేని’ ఉన్నారు. అయితే..ఎపి పోలీసులు హైదరాబాద్ వెళ్లి ఆయనను అరెస్టు చేయడంతో ‘కొమ్మినేని’ బిత్తరపోయారు. తాను ఇది ఊహించలేదని తరువాత వాపోయారు. సుధీర్ఘమైన జర్నలిజం చరిత్ర ఉన్న‘కొమ్మినేని’ ఇలా పతనమవడానికి ప్రధాన కారణం..ఆయన స్వయం కృతమే.

ఒకప్పుడు ఆయన సచివాలయంలో ముఖ్యమంత్రుల పత్రికా సమావేశానికి వస్తే..ముఖ్యమంత్రులుగా ఉన్న చంద్రబాబు కానీ, రాజశేఖర్‌రెడ్డి కానీ, రోశయ్య కానీ, కిరణ్‌కుమార్‌రెడ్డి కానీ..శ్రీనివాసరావుగారూ..అంటూ..ఆయన ప్రశ్నకు స్పందించేవారు. ఆయనకు ఎంతో గౌరవం ఇచ్చేవారు. అప్పట్లో ఆయన ఈనాడు, ఆంధ్రజ్యోతిల తరుపున ఆయా పత్రికా సమావేశాలకు హాజరయ్యేవారు. ఆయన ప్రాతినిధ్యం వహిస్తున్న పత్రికలను చూసి ఆయనకు గౌరవం ఇచ్చేవారు. అయితే..ఆయన ఎప్పుడైతే దుష్టసాంగత్యం పట్టారో..అప్పటి నుంచి ఆయన కెరీర్ దెబ్బతింది. ఈనాడు నుంచి ఆయనెందుకు నిష్క్రమించారో..ఎవరికీ పెద్దగా తెలియదు. ఏదో పెద్ద డీల్‌లో రామోజీకీ దొరికిపోయారని, దాంతో..ఆయనను ఈనాడు గేట్ వద్దే సెటిల్ చేసి పంపారంటారు. తరువాత ఆంధ్రజ్యోతిలో ఆయన చేరారు. అక్కడ కొంత కాలం పనిచేసి ఎన్‌టివిలో చేరడంతో..ఆయన కెరీర్ కు మచ్చలు పడడం ఆరంభమైంది. ఎన్‌టివిలో చేరిన తరువాత ‘జగన్’ వత్తాసు పలుకుతూ..ఆయన చేసిన షోలు అప్పట్లో..ప్రాధాన్యత కల్గించాయి. ‘జగన్’ గెలుస్తారని సర్వేల మీద సర్వేలు వదలడం..తరువాత వారు చేసిన సర్వేలు పల్టీలు కొట్టడంతో..ఎన్‌టివి యాజమాన్యం ఆయనను తమ సంస్థనుంచి తీసేసింది. అయితే..దీనిని ‘కొమ్మినేని’ మరోవిధంగా చెప్పుకుంటాడు. తనను చంద్రబాబే ఆ సంస్థ నుంచి తీయించారని అడిగిన వారికి అడగనివారికి చెపుతుంటాడు. తరువాత..’ పంచన చేరాడు.

ఇక అక్కడ నుంచి ‘చంద్రబాబు’పై ప్రతికారం ఎలా తీర్చుకోవాలి..టిడిపిని ఎలా నాశనం చేయాలనే ధ్యేయంతో పనిచేశాడు. అయితే..ఆయన అనుకున్నదేదీ చేయలేకపోయాడు. ’ బ్రహ్మాండమైన మెజార్టీతో గెలిచిన తరువాత..ఆయనేమీ చేసినా..ఆయనకు తిరుగులేదు..వీరుడు శూరుడు అంటూ..ఆకాశానికెత్తాశారు. 2024 ఎన్నికల్లో ‘జగన్’ ఓడిపోరని, ఆయన మళ్లీ గెలుస్తారని ఆయన మళ్లీ గెలిస్తే టిడిపి, ‘చంద్రబాబు’ అనేదే ఉండదని దాంతో తన శపథం నెరవేరుతుందనే ఆశతో ఆయన ఉన్నారు. అయితే..అవేవీమీ జరగకపోవడంతో..ఆయనకు‘జగన్’కు వచ్చినట్లు ఫ్రస్టేషన్ వస్తోంది. ఎంతో జాగ్రత్తగా ఉండే ఆయన ఈ ఫ్రస్టేషన్‌తోనే.. ‘కృష్ణంరాజు’ విషయంలో దొరికిపోయారు. దాంతో జీవిత చరమాంకంలో జైలు ఊచలు లెక్కపెట్టాల్సి వస్తోంది. బహుశా ఆయన ఈ జైలు జీవితాన్ని ఊహించి ఉండరేమో...? ఒకప్పుడు ‘రామోజీరావు’ వంటి ఉద్దండితో పనిచేసిన ఆయనకు సమాజంలో మంచి గౌరవ మర్యాదలు లభించాయి. ఎప్పుడైతే..‘జగన్’ సాన్నిహిత్యాన్ని కోరుకున్నాడో..అప్పటి నుంచే ఆయన పతనం మొదలైంది. ఏది ఏమైనా...మన పెద్దవాళ్లు చెబుతుంటారు కదా..దుష్టసాంగత్యంతో.. నష్టపోతారని..‘కొమ్మినేని’ విషయంలో సరిగ్గా అలానే జరిగింది. దీనికి ఆయన ఎవరినీ నిందించాల్సిన అవసరం లేదు. అంతా ఆయన స్వయంకృతమే...!?

## ఎంగిలి మెతుకుల వెధవలను వెలివేయాలి..!?

దశాబ్దాలగా వేర్వేరు పత్రికల్లో పనిచేసి, సొమ్ములు దండిగా సంపాదించుకున్నా కొంత మంది జర్నలిస్టులకు ఇంకా సొమ్ముల యావ పోవడం లేదు. ఈ సొమ్ములు సంపాదించడానికి ఏమి చేయడానికైనా..కొంత మంది సిద్ధపడిపోతుంటారు. వందలకోట్లు సంపాదించినా, పదుల సంఖ్యల్లో ప్లాట్లు కొనుక్కున్నా వీరికి మాత్రం ఇంకా సొమ్ములు కావాల్సిందే. దీని కోసం..వాళ్లు పచ్చి దొంగలైనా ఫర్వాలేదు, రేపిస్టులైనా ఫర్వాలేదు..హంతకులైనా ఫర్వాలేదు..దేశద్రోహులైనా ఫర్వాలేదు..వాళ్లు తిని పడేసే ఎంగిలిమెతుకుల కోసం తమ జర్నలిజాన్ని అడ్డుపెట్టడానికి అరనిమిషమైనా..ఆగరు. వాళ్లూ..వీళ్లూ అని కాదు..అందరూ అదే బాపతు. కుడి ఎడమా..అన్నట్లు తయారైంది జర్నలిస్టుల సమాజం. కొందరు కోట్లు కోసం తమ విలువలను అమ్మేసుకుంటుంటే.. కొందరు లక్షలు..మరి కొందరు కవర్లకు అమ్ముడు పోతున్నారు. నిఖారుస్సుగా పనిచేసేవాళ్లు కోసం దివిటీ ఏసుకుని వెతకాల్సిందే.. అయితే...అందరూ ఎంతో కొంత చెడిపోయినా..కొంత వరకూ సమాజం కోసం పనిచేస్తున్నారనే చెప్పుకోవాలి. వీళ్లు తమ కుటుంబాల కోసం..తమ కోసం..కొంత చెడిపోయి ఉండవచ్చు. వీళ్లు పూర్తిగా సమాజానికి హాని కరం కాదు. కానీ..కొందరు మాత్రం ఎంగిలి మెతుకుల కోసం ఎంత దూరమైనా వెళతారు. చివరకు స్వంత భార్య, పిల్లలను కూడా.. నడిబజారులో పెట్టేస్తారు.




తాజాగా సాక్షి ఛానెల్‌లో జరిగిన వ్యవహారం అందరికీ తెలిసిందే. తమకు ఎంగిలి మెతుకులు పడేస్తున్నా తమ యజమానిని మెప్పించేందుకు ఇద్దరు వృద్ధ జర్నలిస్టులు..ఏమేమి వాగారో..ఇక్కడ రాయడం లేదు. కానీ..వాళ్లు సమాజానికి చేసిన గాయం..ముఖ్యంగా అమరావతిపై కక్కిన విషం ఇప్పుడు ప్రతి ఒక్కరి గుండెల్లో ముల్లులా గుచ్చుకుంటోంది. ఈ రోజు వీళ్లు చేసినట్లే గత కొన్నాళ్లుగా కొన్ని వందల యూట్యూబ్ ఛానెల్స్ అమరావతి మహిళలపై విషం చిమ్మారు. ఇప్పటికీ చిమ్మతూనే ఉన్నారు. వాళ్లు చేసిన నేరం ఏమిటి..? రాష్ట్రం కోసం భూములు ఇవ్వడమేనా..వారు చేసిన నేరం. ఎవడో రాజకీయ నాయకుడికి ఇక్కడ రాజధాని నిర్మించడం ఇష్టం లేకపోతే..వాడు కక్కిన సొమ్ముతో...మహిళల వ్యక్తిత్వాన్ని దెబ్బతీస్తారా..? అసలు వీళ్లను జర్నలిస్టులు అనవచ్చా..? సమాజంలో... ఇప్పటికే..జర్నలిస్టులంటేనే అసహ్యంగా చూస్తున్నారు..? ఒకప్పుడు సమాజం నుంచి ఎంతో గౌరవం పొందిన వాళ్లు ఇప్పుడు ఇలా అవడానికి కారణం ఎవరనేది పక్కన పెట్టి..ఇప్పటికైనా..కొన్ని విలువలతో బతకడానికి ప్రయత్నం చేయాలనే ఆలోచన చేయాలి. మొత్తం భ్రష్టుపట్టి పోయిన వ్యవస్థను బాగుచేయలేం కానీ..ఎంతో కొంతమేర మెరుగవడానికి ఏమి చేయాలనేదానిపై నూతనంగా ఎంపికయిన ప్రెస్ అకాడమీ ఛైర్మన్ కృషి చేయాలి. జర్నలిస్టుల్లో నైతిక విలువలు పెంపొందించడానికి, అనైతిక పనులు చేస్తోన్నవారిని హెచ్చరించడానికి ప్రెస్ అకాడమీ నూతన ఛైర్మన్ చొరవ తీసుకోవాలి. జర్నలిస్టు సంఘాలు కూడా ఇటువంటి వారి విషయంలో కఠినంగా వ్యవహరించాలి. ప్రభుత్వం ఇటువంటి వారిపై చర్యలు తీసుకుంటే..అది పత్రికా స్వేచ్ఛకు విఘాతం అంటూ రోడ్ల మీదకు రాకూడదు. మన అమ్మను, మన చెల్లెళ్లను, మన ప్రాంతాన్ని అవమానించిన వారి విషయంలో యూనియన్లకు అతీతంగా వ్యవహరించాలి. కక్కిన కూటి కోసం..ఆశ పడేవారిని జర్నలిస్టు సమాజం వెలివేయాలి. దీనిలో రెండో మాటకు తావులేదు.

## భక్తజన సంమోహానం మధ్య వైభవంగా గోవిందుడి రథోత్సవం

**తిరుపతి,ఉత్తేజిత ప్రతినిధి, జూన్09.**





తిరుపతి శ్రీ గోవిందరాజస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో ఎనిమిదో రోజైన సోమవారం రథోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది.ఉదయం 6.15 గంటలకు ప్రారంభమైన రథోత్సవం కర్ణాల వీధి, బేరి వీధి, గాంధీరోడ్డు మీదుగా తిరిగి ఆలయ రథమండపానికి చేరుకుంది. పెద్ద సంఖ్యలో భక్తులు గోవిందనామస్మరణ చేస్తూ రథాన్ని లాగారు. భక్తులు అడుగడుగునా టెంకాయలు కొట్టి స్వామివారికి కర్పూర హారతులు సమర్పించారు.

ఆత్మ రథికుడు, శరీరమే రథం, బుద్ధి సారథి, మనసు పగ్గం, ఇంద్రియాలే గుర్రాలు, విషయాలే వీధులు. ఈ రీతిలో శరీరాన్ని రథంతో పోల్చడంతో స్థూల శరీరం వేరని, సూక్ష్మ శరీరం వేరని, ఆత్మ అందుకు భిన్నమనే ఆత్మానాత్మ వివేకం కలుగుతుంది. రథోత్సవంలో తత్త్వజ్ఞానమిదే.

అనంతరం ఉదయం 10.00 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు శ్రీదేవి భూదేవి సమేత శ్రీ గోవిందరాజ స్వామి, నమ్మాళ్వార్ల వారి ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం వేడుకగా నిర్వహించారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, చందనం, పలురకాల పండ్లరసాలతో అభిషేకం చేశారు.

సాయంత్రం 5.30 నుండి 6 గంటల వరకు స్వామివారికి ఊంజల్‌సేవ జరగనుంది.

**రాత్రి 7 నుండి 9 గంటల వరకు అశ్వ వాహనంపై స్వామివారు భక్తులకు దర్శనమివ్వనున్నారు.**

రథోత్సవంలో తిరుమల శ్రీశ్రీశ్రీ పెద్ద జీయర్ స్వామి, శ్రీశ్రీశ్రీ చిన్న జీయర్ స్వామి, ఎఫ్ఎ అండ్ సిఏవో శ్రీ బాలాజి, ఎస్ ఇ-2 శ్రీ జగదీశ్వర్‌రెడ్డి, డిప్యూటీ ఈవో శ్రీమతి శాంతి, ఇతర ఇంజినీరింగ్ పలుశాఖల అధికారులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

**జూన్ 10న చక్రస్నానం :**

శ్రీ గోవిందరాజస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా జూన్ 10న మంగళ వారం ఉదయం 8 నుండి 9.30 గంటల వరకు (ఆళ్వార్ తీర్థం నందు) స్నపన తిరుమంజనం, చక్రస్నానం వైభవంగా జరుగనుంది. సా. 4.30 గంటలకు స్వామి, అమ్మవార్లు బంగారు తిరుచ్చిపై, చక్రతాళ్వార్ పల్లకిలో ఊరేగింపుగా పిఆర్.తోట నుండి సాయంత్రం 6 గంటలకు శ్రీ గోవిందరాజస్వామి ఆలయానికి చేరుకుంటారు.

రాత్రి 07.00 గం.లకు శ్రీవారు ఉభయ నాంచారులతో బంగారు తిరుచ్చినందు చక్రత్తాళ్వార్ లతో నాలుగు మాడ వీధుల్లో ఊరేగింపు జరుగనుంది. అనంతరం రాత్రి 8.40 - 9.30 గం.ల మధ్య ధ్వజారోహణం మరియు ఆస్థానంతో బ్రహ్మోత్సవాలు ముగియనున్నాయి.

## యోగాతో సంపూర్ణ ఆరోగ్యం - ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు

### యోగాతో శారీరకంగా, మానసికంగా ఆరోగ్యవంతులవుతారు - కమిషనర్ ఎన్.మౌర్య

**తిరుపతి,ఉత్తేజిత ప్రతినిధి, జూన్09.**




మన పూర్వీకులు అందించిన పురాతనమైన యోగాతో సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు అన్నారు. యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో సోమవారం ఉదయం నగరపాలక సంస్థ కార్యాలయం నుండి రామచంద్ర పుష్కరిణీ వరకు అవగాహన ర్యాలీ ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు మాట్లాడుతూ భారతదేశం యొక్క పురాతనమైన యోగా ప్రతి ఒక్కరూ అలవరుచుకుని పాటిస్తే ఆరోగ్యంగా జీవిస్తారని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు నెలరోజుల పాటు ఈ యోగాపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ నెల 21 వ తేదీ ఐదు లక్షల మందితో విశాఖపట్నంలో నిర్వహిస్తున్న 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాల్గొంటున్నట్లు ఆయన చెప్పారు. యోగాను జీవితంలో ఒక భాగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. కమిషనర్ ఎన్.మౌర్య మాట్లాడుతూ యోగా చేయడం వలన శారీరకంగా, మానసికంగా ఆరోగ్యకర జీవనం గడపవచ్చునని అన్నారు. నగరంలోని ప్రతి వార్డులో ప్రజలకు యోగా పట్ల అవగాహన కల్పిస్తున్నామని అన్నారు. కార్పొరేషన్ పరిధిలో యోగా పోటీలు కూడా నిర్వహించామని అన్నారు. యోగాలో అందరూ శిక్షణ పొంది ఆరోగ్యంగా జీవించాలని అన్నారు. ఇప్పటి వరకు నగరపాలక సంస్థ పరిధిలో 75 వేల మంది రిజిస్టర్ చేసుకున్నారని, ఈ సంఖ్య లక్షకు పైగా అవుతుందని అన్నారు. ఇప్పటివరకు నిర్వహించిన పోటీల్లో సుమారు 500 మంది పాల్గొన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, ఏపీ అర్బన్ డెవలప్మెంట్ ఫైనాన్స్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ డైరెక్టర్ వూక విజయకుమార్, నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోటి సదాశివం, డిప్యూటీ మేయర్ ఆర్.సి.మునికృష్ణ, కార్పొరేటర్లు నరసింహ ఆచారి, అనిత, నారాయణ, అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవెన్యూ ఆఫీసర్ సేతుమాధవ్, ఏసీపీ బాలాజి, మేనేజర్ హసీమ్, తదితరులు ఉన్నారు.




## ఎమ్మిగనూరు పట్టణంలో సమ్మెలో పాల్గొన్న కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

### సిపిఐ (ఎంఎల్ )న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు ఎం.సత్యన్న

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**

ఎమ్మిగనూరు పట్టణంలోని మున్సిపల్ పరిధిలో ఉన్న వివిధ రంగాల కార్మికులు సమ్మె చేస్తున్నటువంటి వారి సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు ఎం.సత్యన్న డిమాండ్ చేశారు. సోమవారం నాడు స్థానిక పట్టణంలోని మున్సిపల్ అధికారులకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మిగనూరు పట్టణ పరిధిలో వివిధ రంగాల్లో పనిచేస్తున్న మున్సిపల్ కార్మికులు 34 రోజులుగా సమ్మెను చేస్తున్నారని తెలిపారు. కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో అధికారులు విఫలమయ్యారని తెలిపారు. ప్రధానంగా కార్మికులు సమ్మెలో పాల్గొనడం వలన విధులకు హాజరు కాకపోవడంతో ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారని తెలిపారు. తాగునీరు పైప్ లైన్ మరమ్మత్తులు మరియు వీధిలైట్లో మరమ్మత్తులు ఎక్కడెక్కడ ఆగిపోయాయని అన్నారు. అందువలన ప్రజల దాహార్తికి మరియు వీధిలైట్లు సరిగలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. కావున తక్షణమే మున్సిపల్ అధికారులు సమ్మె చేస్తున్నటువంటి కార్మికుల సమస్యలను మరియు న్యాయమైన అన్ని డిమాండ్లను పరిష్కరించి విధులకు ఆటంకం కలగకుండా పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు నాయకులు ఎస్ బాలరాజు,బాబు,మునెప్ప,జయరాం,సంజన్న,నరసింహులు,శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మిగనూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రమాణ స్వీకారం

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిది**



ఎమ్మిగనూరు జూన్ 9 సోమవారం సందర్భంగా మార్కెట్ యార్డ్ నందు ఎమ్మిగనూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రమాణ స్వీకారం సందర్భంగా మార్కెట్ యార్డ్ నందు ఎమ్మెల్యే బివి జై నాగేశ్వర్ రెడ్డి సార్ గారిని అదేవిధంగా చైర్మన్ మల్లయ్య గారిని వైస్ చైర్మన్ దీన్నే ఆంజనేయ గారిని అదేవిధంగా ఏపీ బీసీ కార్పొరేషన్ చైర్మన్ కప్పట్రాళ్ల బుజ్జమ్మ దంపతులు గారిని అదేవిధంగా మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు అయినటువంటి మద్రి దావీదు అన్నాను అదేవిధంగా జగతబ్ అబ్రహం గారిని ఘనంగా సన్మానించడం సత్కరించడం జరిగినది ఈ సందర్భంగా టౌన్ బ్యాంకు డైరెక్టర్ కదిరికోట శాలెం పాల్గొన్నారు సత్కరించారుఎమ్మెల్యే బివి జై నాగేశ్వర్ రెడ్డి సార్ గారిని అదేవిధంగా చైర్మన్ మల్లయ్య గారిని వైస్ చైర్మన్ దీన్నే ఆంజనేయ గారిని అదేవిధంగా ఏపీ బీసీ కార్పొరేషన్ చైర్మన్ కప్పట్రాళ్ల బుజ్జమ్మ దంపతులు గారిని అదేవిధంగా మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు అయినటువంటి మద్రి దావీదు అన్నాను అదేవిధంగా జగతబ్ అబ్రహం గారిని ఘనంగా సన్మానించడం సత్కరించడం జరిగినది ఈ సందర్భంగా టౌన్ బ్యాంకు డైరెక్టర్ కదిరికోట శాలెం పాల్గొన్నారు సత్కరించారు



చలికాలం వచ్చిందంటే మనం ప్రతి విషయాల్లోనూ మార్పులు చేయాలి. అలాంటి వాటిలో నూనె కూడా మార్చాలి. అందుకోసం ఆవ నూనె వాడడం మంచిది. ఆవాల నూనెతో ఉపయోగాలు

ఆవాల నూనెతో ఉపయోగాలు

చలికాలంలో ఉదయం ఎక్కువగా చలి ఉంటుంది. ఇది బ్యాక్టీరియా, వైరల్ ఇన్ఫెక్షన్స్ ఎక్కువగా స్ప్రెడ్ అవుతుంటాయి. ఇలాంటప్పుడు అనేక సమస్యలు వస్తాయి. వీటిని తగ్గించేందుకు మెడిసిన్ వాడతాం. అయితే, సమస్య వచ్చాక బాధపడే బదులు రాకముందే కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే మంచిది కదా. అందులో భాగంగా ఆవనూనె చాలా హెల్ప్ చేస్తుంది. దీనిని వాడితే అనేక సమస్యల నుండి మనల్ని మనం కాపాడుకోవచ్చు. ఆయుర్వేదంలో ఆవనూనెలో ఎక్కువగా ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్ ఉంటాయి. ఇవి మన బాడీకి విటమిన్ ఇ, మినరల్స్‌తో పాటు పోషకాలను అందిస్తాయి. చలికాలంలో ఆవనూనె తీసుకోవడం చాలా మంచిది. దీని వల్ల చాలా లాభాలు ఉన్నాయి.

# ఆవనూనె ఇలా వాడితే గుండె, కీళ్ళ సమస్యలు దూరం..









గుండె ఆరోగ్యానికి.. ఆవాల నూనెలో ఒమేగా 3, ఒమేగా 6 మూలకాలు ఉన్నాయి. ఇవి శరీరంలో రక్త ప్రసరణ సులభతరం చేస్తాయి. రక్తపోటుని కంట్రోల్ చేయడం ద్వారా గుండె ఆరోగ్యాన్ని పెంచుతుంది. కాబట్టి, చలికాలంలో వంటల్లో ఆవ నూనె వాడడం వల్ల గుండె సమస్యలు దూరమవుతాయి.

జలుబు, దగ్గు.. జలుబు, దగ్గ సమస్యలతో బాధపడేవారు ఆవ నూనె వాడడం వల్ల రిలీఫ్‌గా ఉంటుంది. ఇందుకోసం కొద్దిగా ఛాతీపై ఆవ నూనె వేసి రుద్దాలి. దీని వల్ల ఛాతీలో పేరుకుపోయిన కఫం తగ్గిపోతుంది. దీని వల్ల బాడీలోని అదనపు నీరు కూడా తగ్గిపోతుంది. చాలా మందికి జలుబు ఎక్కువై శ్వాస తీసుకోవడం కూడా ఇబ్బందిగా ఉంటుంది. అలాంటివారు ఆవ నూనె రాస్తే సమస్య తగ్గిపోతుంది. అదే విధంగా వేడి నీటిలో కొద్దిగా ఆవ నూనె వేసి ఆవిరిపట్టినా ప్రయోజనం ఉంటుంది.

కీళ్ళనొప్పులు.. కలికాలంలో కాళ్ళు, చేతుల నొప్పులు ఉంటాయి. అందుకోసం ఆవ నూనెని చేసి వంట చేస్తే ఎముకల సంబంధిత సమస్యల దూరమవుతాయి. దీనికోసం వెల్లుల్లిని ఆవా నూనెలో వేసి మరిగించి నొప్పి ఉన్న చోట మసాజ్ కూడా చేయొచ్చు.

ఆర్థరైటిస్.. చలికాలంలో ఎముకల సమస్యలు ఎక్కువగా ఉంటాయి. కాబట్టి, గోరువెచ్చని ఆవ నూనెని మసాజ్ చేస్తే రక్త ప్రసరణ పెరిగి కీళ్ళనొప్పులు, తీవ్రంగా ఉండే నొప్పులు దూరమవుతాయి.

నిపుణులు, అధ్యయనాల ప్రకారం ఈ వివరాలను అందించాం. ఈ కథనం కేవలం మీ అవగాహన కోసమే. ఆరోగ్యానికి సంబంధించిన ఏ చిన్న సమస్య ఉన్నా వైద్యులను సంప్రదించడమే ఉత్తమ మార్గం. గమనించగలరు.

# ఫిట్‌గా, యాక్టివ్‌గా ఉంటారు..!









గృహిణులు శరీరానికి వ్యాయామం ఉండట్లేదని ఫీల్ అవుతూ ఉంటారు. రోజంతా ఇంటిపనులతోనే సరిపోతుంది.. ఇక వ్యాయామాలని సమయం ఎలా కేటాయించాలని బాధపడుతూ ఉంటారు. అయితే.. ఇంటి పని చేస్తూ కూడా ఫిట్‌గా ఉండొచ్చని నిపుణులు అంటున్నారు. గిన్నెలు శుభ్రం చేసుకోవడం, బట్టలు ఉతకడం.. ఇంటిని క్లీన్ చేసుకోవడం.. ఇలా మనం చేసే ప్రతి పనీ మన శరీరానికి వ్యాయామంలా పని చేస్తాయని నిపుణులు అంటున్నారు.?

తుడిస్తే.. వెన్నెముక స్ట్రాంగ్ అవుతుంది.. ఇల్లు ఊడవడం, తుడవడం.. లాంటి పనులంటే చాలామంది ఇట్రెస్ట్ చూపించరు. కానీ ఈ పనులు చేస్తే.. భుజాల్లోని కండరాల్లో కదలికలు జరిగి.. అవి మరింత దృఢమవుతాయి. అలాగే వెన్నెముక కూడా నిటారుగా ఉంటుంది. నిల్చొని చేస్తే.. కాళ్లు స్ట్రాంగ్ అవుతాయ్.. ఇంట్లో ఆడవాళ్లు ఎక్కువగా నిలబడే పనిచేస్తూ ఉంటారు. రోజంతా నిలబడి ఉంటే.. కాళ్లు లాగేస్తూ ఉంటాయి, లేదంటే 'నడుం నొప్పి వస్తుంది'. కొందరికైతే.. నీరసం కూడా వచ్చేస్తూ ఉంటుంది. ఇలా నిలబడి పనిచేస్తే..కాళ్లు, నడుం భాగంలోని కండరాలు దృఢమవుతాయని చెబుతున్నారు. షెల్ఫ్‌లు క్లీన్ చేస్తే.. ఇంట్లో ఉండే షెల్ఫ్‌లు, వస్తువులు శుభ్రం చేసేటప్పుడు మన భుజాలను పైకి, కిందికి కదపాల్సి ఉంటుంది. ఇలా చేయడం వల్ల భుజాల్లోని కండరాల్లో కదలికలు జరిగి అవి మరింత దృఢమవుతాయి. బట్టలు ఉతికి, ఆరేస్తే.. పొట్టలోని కండరాలకు మంచి వ్యాయామం అందుతుంది. అలాగే శరీరంలోని అనవసర క్యాలరీలు కూడా ఖర్చవుతాయి. కాబట్టి ఎప్పుడూ వాషింగ్ మెషీన్‌పై ఆధారపడకుండా.. అప్పుడప్పుడూ చేత్తో ఉతకడం అలవాటు చేసుకోండి. బట్టలు ఇంట్లోనే ఐరన్ చేసుకుంటే.. భుజాలు, కాళ్ల పిక్కల్లోని కండరాలకు వ్యాయామం అందుతుంది. బరువులెత్తితే.. మంచిదే.. ఇంటి పనుల్లో.. బరువులెత్తడం, వస్తువుల ను ఒకచోట నుంచి మరోచోటుకి మార్చడం కామన్. వీటి వల్ల కూడా శరీరానికి మంచి ఎక్సర్‌సైజ్ అందుతుంది. ఇలాంటి పనులు చేయడం వల్ల వెన్నెముక స్ట్రాంగ్ అవుతుంది. మోకాళ్ల సమస్యలూ రావు. అలాగే నడవడం, వంగడం లాంటివి చేస్తే.. నడుము స్ట్రాంగ్ అవుతుంది.

# చలికాలంలో మీ గుండె జాగ్రత్త..!









శీతాకాలంలో గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవడం చాలా ముఖ్యం. వాతావరణ ఉష్ణోగ్రతలు వేగంగా తగ్గిపోవటానికీ, గుండె జబ్బులకీ మధ్య సంబంధం ఉందని స్వీడన్‌లోని లండ్ విశ్వవిద్యాలయం పరిశోధనలు స్పష్టం చేశాయి. చలికాలం హృదయ ఆరోగ్యంపై గణనీయమైన ప్రభావాన్ని చూపుతుంది. ముఖ్యంగా, ఇప్పటికే గుండె సమస్యలు ఉన్నవారు.. చాలా జాగ్రత్తలు తీసుకోవలసి ఉంటుంది. ఈ సీజన్‌లో ఎక్కువగా కరోనరీ ఆర్టరీ డిసీజ్ ముప్పు పెరుగుతుంది. ఈ సీజన్‌లో గుండె సమస్యలు రావడానికి కారణాలు, లక్షణాలు, ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో హోమియోపతి వైద్యురాలు వందనా గులాటీ మనకు వివరించారు.

గుండె సమస్యలు ఎందుకు వస్తాయి.. గుండె కండరాలకు రక్తాన్ని సరఫరా చేయడానికి బాధ్యత వహించే కొరోనరీ ధమనులు ఇరుకైనప్పుడు హార్ట్ బ్లాక్ ఏర్పడ్డుంది. సూర్యరశ్మి తక్కువగా ఉండటం, చల్లగాలులు తీవ్రంగా వీచటం, వాతావరణంలో తేమ ఎక్కువగా ఉండటం.. ఇలాంటి పరిస్థితుల్లో మన శరీరంలో ఉష్ణోగ్రతను నెగ్గుకొచ్చే శక్తి తగ్గిపోయి.. ఆ ప్రభావం నేరుగా ఒంట్లోని అవయవాల మీద పడుతోంది. (థర్మల్ కండక్షన్). దీంతో రక్తనాళాలు చలికి ప్రతిస్పందించి.. ధమనుల్లో రక్తపోటు పెరిగిపోయి.. తీవ్రమైన వణుకు, గుండెపోటు రావడానికి ఆస్కారం ఉంటోందని నిపుణులు అంటున్నారు. చల్లని వాతావరణంలో రక్తపోటు పెరుగుతుంది, ఇది గుండెపై అదనపు ఒత్తిడిని కలిగిస్తుంది. ఇది గుండె సమస్యలు ముప్పును పెంచుతుంది.

ఇవి తింటే.. గుండె సమస్యలు రావు..!

ఈ లక్షణాలు కనిపిస్తాయి..

ఛాతీ నొప్పి, అసౌకర్యం

తరచుగా ఛాతీ బిగుతుగా అనిపించడం, ఒత్తిడిగా అనిపించడం జరుగుతుంది.

శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది

చిన్న పని చేసినా.. అలసటగా, బలహీనంగా అనిపిస్తుంది. గుండెకు రక్త ప్రసరణ తగ్గి.. మూర్ఛ, మైకము వస్తాయి.

వెచ్చగా ఉండండి..

ఈ సీజన్‌లో గుండె సమస్యలు, గుండె పోటు నుంచి రక్షణ పొందడానికి.. వెచ్చగా ఉండటం చాలా ముఖ్యం. మీరు వెచ్చగా ఉండటానికి ఉన్ని దుస్తులు ధరించండి. ఇవి చలి నుంచి.. రక్తనాళాలు కుంచించుకుపోకుండా నిరోధిస్తుంది.

రోజూ వ్యాయామం చేయండి..

గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి, రోజూ వ్యాయామం చేయడం చాలా ముఖ్యం. వ్యాయామం మీ గుండెకు రక్తప్రసరణను మెరుగుపరుస్తుంది. చలికాలంలో బయట వ్యాయామం చేయడం కంటే.. ఇంట్లోనే వర్క్‌అవుట్స్ చేయండి.

హెల్తీ డైట్ తీసుకోండి.. మీ గుండె ఆరోగ్యాన్ని రక్షించుకోవడానికి.. మీ డైట్‌లో పండ్లు, కూరగాయలు, తృణధాన్యాలు, లీన్ ప్రొటీన్లు తీసుకోండి. వీటిల్లోని యాంటీ ఆక్సిడెంట్లు, పీచు గుండె ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి.

ఒత్తిడి తగ్గించుకోండి..

ఒత్తిడి కారణంగానూ గుండె సమస్యల ముప్పు పెరుగుతుంది. ఒత్తిడి తగ్గడానికి దోహదం చేసే ప్రాణాయామం, ధ్యానం వంటి వాటితో గుండెజబ్బు ముప్పు 48% వరకు తగ్గుతున్నట్టు అధ్యయనాలు పేర్కొంటున్నాయి. కాబట్టి రోజూ కొంతసేపు ప్రశాంతమైన వాతావరణంలో వీటిని సాధన చేయడం మంచిది. నీళ్లు పుష్కలంగా తాగండి, ఎందుకంటే డీహైడ్రేషన్ గుండెపై ఒత్తిడిని కలిగిస్తుంది.

# ఇంట్లోనే పెడిక్యూర్ చేసుకోండిలా..!



బ్యూటీ పార్లర్‌లో పెడిక్యూర్ కోసం వందల రూపాయలు ఖర్చు చేస్తూ ఉంటారు. ఇంట్లోనే కొన్ని సహజ పదార్థాలతో మీ పాదాలను మెరిపించేయండి.

అందంగా ఉండాలని ఎవరికుండదు? అందంగా కనిపించడానికి ప్రయత్నం చేయని వారుండరు. ఈ రోజుల్లో.. జుట్టు నుంచి పాదాల వరకూ ప్రతి ఒక్కటీ అందంగా ఉండాలి అని కోరుకునే అమ్మాయిలే ఎక్కువ. అందం కోసం ఎంత ఖర్చైనా పెడుతున్నారు. మృదువైన, అందమైన కాళ్ల కోసం.. పార్లర్‌లో పెడిక్యూర్ చేయించుకుంటూ ఉంటారు. కొన్ని సార్లు పాదాలకి అంత ఖర్చెందుకు అనిపిస్తుంది. ఇంట్లోనే కూర్చుని సహజ పదార్థాలతో మీ పాదాలను అందంగా, మృదువుగా మార్చుకోవచ్చు. అది ఎలానో ఈ స్టోరీలో చూద్దాం.

ముందుగా కాలి గోళ్ల పెయింట్‌ను తొలగించండి. తరువాత గోళ్లను అనుకున్న రీతిలో కట్ చేసుకోండి. ఆ తరువాత ఒక టబ్‌లో గోరువెచ్చని నీళ్లు తీసుకుని దానిలో చిటికెడు ఉప్పు, సుగంధ నూనె, నిమ్మరసం షాంపు వేసి 30 నిమిషాల పాటు పాదాలను నానబెట్టండి. ఉప్పును చేర్చటం వల్ల పాదాల్లోని దుమ్మును దూరం చేసి చర్మాన్ని మృదువుగా చేస్తుంది.

మంచి ప్యూమిస్‌స్టోన్‌తో మురికి వదిలేంత వరకూ స్క్రబ్ చేయాలి. లేదా గరుకుగా ఉండే పిండితో మడమలు అరికాళ్లు శుభ్రంగా రుద్దాం. పాదాల చుట్టూ పేరుకున్న మృతకణాలు, తెల్లనిపొర తొలగిపోయి మృదువుగా మారతాయి.

ఈ ప్రక్రియ మొత్తం పూర్తయిన తరువాత మర్దనా ఆయిల్ లేదా మాయిశ్చరైజర్‌తో పాదాలను మొదట సుతిమెత్తంగా, తరువాత కాస్త గట్టిగా మసాజ్ చేసుకోండి.

ఇప్పుడు స్క్రబ్ చేసుకోవడానికి రెండు స్పూన్ల కొబ్బరి నూనె, నాలుగు చెంచాల చక్కెర, స్పూన్ చొప్పున నిమ్మరసం, తేనెలను ఒక గిన్నెలో వేసి బాగా మిక్స్ చేసుకోవాలి. ఈ మిశ్రమాన్ని వేళ్లు, అరికాళ్లకు మసాజ్ చేసి, ఆపై నీటితో కడిగేసుకోవాలి. ఆ తర్వాత మాయిశ్చరైజర్ అప్లై చేసుకోండి.

వారానికి రెండు సార్లు ఇలా.. పాదాలను మెరిపించడంలో అరటితొక్కలు చక్కగా పనిచేస్తాయి. అరటితొక్కలను పాదాలపైన రుద్దితే మృతకణాలు, దుమ్మూ ధూళీ తొలగిపోతాయి. అరటి తొక్కలను ముక్కలుగా తరిగి కొద్దిగా తేనె వేసి పేస్టు చేయాలి. ఈ పేస్టుని పాదాలకు రాయాలి. అరగంట తరువాత సాధారణ నీటితో కడిగేయాలి. ఇలా వారానికి రెండుసార్లు ఇలా చేయడం వల్ల పాదాలు మృదువుగా మారడంతో పాటు, చక్కగా మెరుస్తాయి.

గమనిక: ఆరోగ్య నిపుణులు, అధ్యయనాల ప్రకారం ఈ వివరాలను అందించాం. ఈ కథనం కేవలం మీ అవగాహన కోసమే. అందం, ఆరోగ్యానికి సంబంధించిన ఏ చిన్న సమస్య ఉన్నా వైద్యులను సంప్రదించడమే ఉత్తమ మార్గం. గమనించగలరు.

# శీతాకాలంలో మీ పిల్లల కళ్లను రక్షించడానికి..





శీతాకాలంలో పిల్లల కళ్లపై ప్రత్యేక శ్రద్ధ వహించడం చాలా ముఖ్యం. ఎందుకంటే.. కఠినమైన వాతావరణం వారి కళ్ల పై ప్రతికూల ప్రభావం చూపుతుంది. అలెర్జీలు, కంటి వాపు, పొడిబారడం, కళ్ల నుంచి నీరు రావడం, కండ్లకలక వంటి సాధారణ వైరల్ ఇన్‌ఫెక్షన్లు.. ఎక్కువగా ఎటాక్ చేస్తుంటాయి. వీటిని దృష్టిలో ఉంచుకుని ఈ సీజన్‌లో మీ పిల్ల కంటి ఆరోగ్యంపై మరింత కేర్ తీసుకుంటే మంచిది. కోయంబత్తూర్‌లోని శంకర ఐ హాస్పిటల్‌లోని పీడియాట్రిక్ ఆప్తాల్మాలజిస్ట్ డాక్టర్ రాజేష్ ప్రభు.. చలికాలంలో చిన్నారుల కంటి సంరక్షణకు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో మనకు వివరించారు.

రెప్పలు వేయమని గుర్తుచేయండి..

సాధారణంగా కొన్ని సెకన్లకోసారి కళ్లు ఆర్పుతాం. దీని ద్వారా కళ్లకు అలసట తగ్గడమే కాదు.. పొడిబారకుండానూ ఉంటాయి. ఈ డిజిటల్ జనరేషన్‌లో పిల్లలు ఫోన్లకు బాగా ఎడిక్ట్ అయ్యారు. గ్యాడ్జెట్లను చూసేప్పుడు కన్నులు ఆర్పడం మర్చిపోతూ ఉంటారు. దీంతో కళ్ల మంటలు, నీరు కారడం, తలనొప్పి వంటి సమస్యలు వస్తాయి. కనురెప్పలు వేయమని వారికి, తరుచు గుర్తుచేయండి. అంతేకాదు, ఓ నిమిషం పాటు అదేపనిగా కనురెప్పలు మూయడం, తెరవడం చేయమనండి. అలాగే రోజులో గుర్తుంచుకొని మరీ ఇలా కొన్ని సెకన్లు చేయమనండి. కంటిచూపు సమస్యలు రాకపోవడమే కాదు, ఏకాగ్రతా పెరుగుతుంది.

సరిపడా నీరు తాగిపించండి.. సరిపడా నీళ్లు, ద్రవ పదార్థాలు తీసుకుంటే.. శరీరం హైడ్రేట్‌గా ఉంటుంది. సరిపడా నీళ్లు శరీరాన్ని క్లీన్ చేస్తుంది, టాక్సిన్స్‌ను తొలగిస్తుంది. అంతేకాకుండా.. కంటి ఒతత్తిడిని తగ్గిస్తతుంది. మీ చిన్నారి హైడ్రేట్‌గా ఉండటానికి సరిపడా నీరు, ద్రవ పదార్థం అందించండి. రోజుకు కనీసం 8 గ్లాసుల నీరు ఇవ్వండి.


పైకి.. కిందకి..గంటల కొద్దీ చదవడం, అదే పనిగా గ్యాడ్జెట్లను చూస్తూ కూర్చోవడం .. కళ్లపై ఒత్తిడిని పెంచుతుంది. రెండు కళ్లనూ పైకీ, కిందకీ నెమ్మదిగా పలుమార్లు తిప్పాలి. తర్వాత అన్ని మూలలూ కలిసేలా గుండ్రంగా తిప్పాలి. ఇలా మూడు సెట్లలా చేయిస్తే చాలు. ఈ వ్యాయామం కంటిని ఆరోగ్యంగా ఉంచుతుంది. శీతాకాలం ఎండ తక్కువగా ఉన్నా.. యూవీ కిరణాలు ఎక్కువగా ఉంటాయి. ఇవి కంటికి హాని చేస్తాయి. మీ చిన్నారి కంటిని రక్షించడానికి.. వాళ్లు కూలింగ్ గ్లాసెస్ ధరించేలా చూసుకోండి. కళ్లద్దాలు.. పొగమంచు, వాయు కాలుష్యం నుంచి కూడా వారి కళ్లను రక్షిస్తాయి. రెండు అరచేతులను ఒకదానికొకటి మృదువుగా రుద్దుకొని కాస్త వేడి పుట్టగానే వాటిని కళ్లపై ఉంచుకోమని చెప్పాలి. దీంతో కళ్లకు రక్తప్రసరణ బాగా జరుగుతుంది. దృష్టి సంబంధిత సమస్యలు రావు. ఇలా 15 సార్లు చేయించాలి. ఆపై మనసులో ఏదైనా ఒక వస్తువును తలచుకుంటూ కళ్లు మూసుకొని అయిదు నిమిషాలు ధ్యానం చేయమనండి. ఇదీ కళ్ల ఆరోగ్యాన్ని రక్షిస్తుంది.

# కడుపు ఇన్ఫెక్షన్ ఉన్నవారు ఇవి తింటే..


















కొందరికి తీసుకున్న ఆహారం సరిగ్గా జీర్ణం కాకపోవడం, గ్యాస్ట్రిక్ సమస్యలు, వికారం, వాంతులు వంటి సమస్యలు ఇబ్బంది పెడుతుంటాయి. ఇవి కడుపులో ఇన్ఫెక్షన్ కారణంగా కావచ్చు. దీన్ని స్టమక్ బగ్ అని కూడా పిలుస్తుంటారు. ఇది జీర్ణవ్యవస్థకు వాపు కలిగించే ఒక ఇన్ఫెక్షన్. ఇది సాధారణంగా.. నోరోవైరస్, రోటవైరస్ కారణంగా వస్తుంది. ఈ ఇన్ఫెక్షన్ కారణంగా.. వికారం, వాంతులు, అతిసారం, జ్వరం, పొత్తికడుపు నొప్పి వంటి సమస్యలు ఎదురవుతాయి. ఆరోగ్యకరమైన ఆహారంతో.. కడుపులో ఇన్ఫెక్షన్‌ను నయం చేయలేనప్పటికీ.. దీని లక్షణాలను తగ్గించడానికి కొన్ని ఫుడ్స్ సహాయపడతాయి, ఇవి సమస్య నుంచి త్వరగా కోలుకోవడానికి మద్దతు ఇస్తాయి. విరేచనాలు, వాంతులు డీహైడ్రేషన్‌కు దారితీస్తాయి. అందుకే కడుపులో ఇన్ఫెక్షన్ కారణంగా బాధపడేవారు.. సరిపడా నీళ్లు తాగడం చాలా ముఖ్యం. కడుపులో ఇన్ఫెక్షన్ కారణంగా బాధపడేవారు ఎలాంటి ఫుడ్ తీసుకోవాలో ఈ స్టోరీలో చూద్దాం.

అల్లం.. అల్లంలో శక్తివంతమైన యాంటీఇన్ఫ్లమేటరీ, యాంటీ బాక్టీరియల్ గుణాలు ఉంటాయి. ఇవి కడుపు లైనింగ్‌కు ఉపశమనం ఇస్తాయి. అల్లం వికారం నుంచి ఉపశమనం ఇవ్వడానికి సహాయపడుతుంది. కడుపు ఇన్ఫెక్షన్ నుంచి.. ఇబ్బంది పడేవారు, అల్లం టీ తీసుకుంటే కడుపు ఇన్ఫెక్షన్ లక్షణాల నుంచి ఉపశమనం ఇస్తుంది. వారి డైట్‌లోనూ అల్లం చేర్చుకుంటే మంచిదని నిపుణులు అంటున్నారు.

అరటిపండ్లు.. అరటిపండ్లు.. సులభంగా జీర్ణమవుతుంది. అరటిపండ్లలోని ఫ్యాట్స్, పిండిపదార్థాలు, ప్రోటిన్, ఫైబర్, పొటాషియం, ఫాస్ఫరస్, పెప్టిన్, సుక్రోజ్, ఫ్రక్టోజ్, గ్లూకోజ్, విటమిన్-సి, విటమిన్-బి6 వంటి పోషకాలు ఉంటాయి. ఇవి ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. అరటిపండ్లలోని ఫైబర్ పేగు కదలికలను మెరుగుపరుస్తుంది. ఇది జీర్ణక్రియకు మేలు చేస్తుంది. కడుపు ఇన్ఫెక్షన్లతో బాధపడేవారు.. పండిన అరటిపండ్లు, అరటిపండు స్మూతీ తీసుకోవాలని నిపుణులు అంటున్నారు.

టోస్ట్.. నార్మల్ టోస్ట్ కడుపులోని అధిక యాసిడ్‌ను గ్రహిస్తుంది. ఇది కడుపు ఇన్ఫెక్షన్ నుంచి ఉపశమనం అందిస్తుంది. మీ డైట్‌లో హోల్‌గ్రేయిన్, గ్లూటెన్ ఫ్రీ టోస్ట్ తీసుకోండి.

పెరుగు.. పెరుగులో ప్రోబయోటిక్స్ పుష్కలంగా ఉంటాయి. ఇవి మీ గట్‌లోని ఆరోగ్యకరమైన బ్యాక్టీరియాను సమతుల్యను పునరుద్ధరిస్తాయి. కడుపులో ఇన్ఫెక్షన్ కారణంగా ఇబ్బందిపడేవారు వారి డైట్‌లో పెరుగు తీసుకోవాలని నిపుణులు అంటున్నారు.

అన్నం.. తెల్ల అన్నం కడుపుకు సున్నితంగా ఉంటుంది, సులభంగా జీర్ణమవుతుంది. దీనిలో కార్బోహైడ్రేట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి శక్తి స్థాయిలను తిరిగి నింపడానికి సహాయపడతాయి.

చికెన్, కూరగాయలు సూప్.. కడుపు ఇన్ఫెక్షన్ కారణంగా ఇబ్బంది పడేవారు.. చికెన్, కూరగాయలు సూప్ తీసుకుంటే..కడుపుకు సున్నితంగా ఉంటుంది, శరీరాన్ని హైడ్రేటెడ్‌గా ఉంచడానికి సహాయపడతాయి. వీటిలో విటమిన్లు, మినరల్స్ కూడా అధికంగా ఉంటాయి. ఇవి జీర్ణక్రియకు కూడా మేలు చేస్తుంది.,

లీన్ ప్రోటీన్.. ఉడికించిన చికెన్, చేపలు, టోఫు వంటి లీన్ ప్రొటీన్ మూలాలను తీసుకోవడం వల్ల కండరాల కణజాలాన్ని బాగు చేయడాని, నిర్వహించడానికి తోడ్పడతాయి. ఎక్కువ మసాలాలు లేకుండా.. మైల్డ్‌గా తీసుకోండి.

చామంతి టీ.. చమోమిలే టీలో ఓదార్పు గుణాలు ఉన్నాయి, ఇది కడుపు నొప్పి నుంచి ఉపశమనం ఇవ్వడానికి.. తోడ్పడతాయి. ఇది జీర్ణక్రియకు కూడా సహాయపడుతుంది. ఇది ప్రశాంతమైన నిద్రను ప్రోత్సహిస్తుంది. కడుపు ఇన్ఫెక్షన్లతో బాధపడేవారు.. చామంతి టీ తీసుకోవాలని నిపుణులు అంటున్నారు.

# మాగంటి గోపీనాథ్ మృతి.. సంతాపం తెలిపిన ఏపీ సీఎం

ఆంధ్రప్రదేశ్: జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ గుండెపో టుతో కన్నుమూశారు. మూడు రోజుల క్రితం ఆస్పత్రిలో చేరిన ఆయన చికిత్స పొందుతూ ఆదివారం తుదిశ్వాస విడిచారు. గోపీనాథ్ మృతి పట్ల తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఏపీ సీఎం చంద్రబాబు నాయుడుతో సహా పలువురు రాజకీయ ప్రముఖులు సంతాపం తెలిపారు. గోపీనాథ్ తెలుగుదేశం పార్టీతో తన రాజకీయ ప్రస్థానం ప్రారంభించి, మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఆయన మృతి పట్ల చంద్రబాబు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మరణించారు. మూడు రోజుల క్రితం అనగా జూన్ 5న ఆయనకు గుండెపోటు రావడంతో.. కుటుంబ సభ్యులు గోపీనాథ్‌ను గచ్చిబౌలిలోని ఏఐజీ ఆస్పత్రిలో చేర్పించారు. అక్కడ చికిత్స పొందుతున్న గోపీనాథ్.. ఆదివారం ఉదయం 5 గంటల ప్రాంతంలో కన్నుమూశారు. ఇక గోపీనాథ్ మృతి పట్ల తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మాజీ సీఎం కేసీఆర్, ఇతర రాజకీయ ప్రముఖులు సంతాపం తెలిపారు. అలానే ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూడా గోపీనాథ్ మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు.

గోపీనాథ్ మృతి చెందడం బాధాకరంగా ఉందన్నారు చంద్రబాబు. గుండెపోటు కారణంగా మూడు రోజుల క్రితమే ఆయన ఆస్పత్రిలో చేరి.. చికిత్స తీసుకుంటున్నారని తెలిసిందన్నారు. కోలుకుని ఆరోగ్యంగా తిరిగి వస్తారనుకున్న వ్యక్తి.. ఇలా చనిపోవడం దురదృష్టకరం అన్నారు. గోపీనాథ్ ఆత్మకు శాంతి చేకూరాలని సీఎం చంద్రబాబు కోరుకున్నారు. అలానే గోపీనాథ్ కుటుంబ సభ్యులకు ఆయన తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.

అంతేకాక గోపీనాథ్ రాజకీయ ప్రస్థానం తెలుగుదేశం పార్టీతోనే మొదలైందని ఈసందర్భంగా ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు గుర్తు చేసుకున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గోపీనాథ్..తెలుగు యువత ప్రధాన కార్యదర్శిగా, హైదరాబాద్ అర్బన్ అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వర్తించారని చెప్పుకొచ్చారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడిన తర్వత.. 2014 ఎన్నికల్లో.. గోపినాథ్ టీడీపీ తరపున జూబ్లీహిల్స్ ఎమ్మెల్యేగా గెలిచారు. ఆ తర్వాత 2018లో ఆయన బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఆ సంవత్సరం జరిగిన ఎన్నికల్లోనూ గోపినాథ్ ఎమ్మెల్యేగా విజయం సాధించారు. అలానే 2023లో జరిగిన ఎన్నికల్లోనూ గెలిచి.. వరుసగా మూడుసార్లు ఎమ్మెల్యేగా విజయం సాధించిన వ్యక్తిగా నిలిచారు.



## స్వామివారి బంగారు కవచం తొలగింపు..

తిరుమల: శ్రీవారి ఆలయంలో జూన్ 9 నుంచి 11 వరకు సాలకట్ల జ్యేష్టాభిషేకం వైభవంగా జరగనుంది. ఈ సందర్భంగా శ్రీవారి బంగారు కవచాన్ని తొలగించి ప్రత్యేక హోమాలు, అభిషేకాలు నిర్వహిస్తారు. మొదటి రోజు వజ్ర కవచం, రెండో రోజు ముత్యాల కవచం అలంకరిస్తారు. చివరి రోజున తిరిగి బంగారు కవచాన్ని స్వామికి సమర్పిస్తారు. ఏడాదికి ఒకసారి మాత్రమే ఈ అరుదైన వేడుక జరుగుతుంది. తిరుమల శ్రీవారి వైభోగం గురించి ఎంత చెప్పినా తక్కువే. భక్తుల చేత కలియుగదైవంగా కీర్తింపబడుతూ.. నిత్యం పూజలు, ఉత్సవాలతో అలరారుతుంటారు. అలంకార ప్రియుడైన శ్రీవారికి.. నిత్యం విశిష్ట సేవలు జరుగుతుంటాయి. ఇక కొన్ని ప్రత్యేక సందర్భాల్లో స్వామి వారికి విశిష్టాలంకాలు



చేస్తారు. అలానే త్వరలోనే తిరుమలలో అరుదైన అరుదైన ఘట్టం చోటు చేసుకోనుంది. దీనిలో భాగంగా స్వామి వారి బంగారు కవచాన్ని తొలగించనున్నారు. ఆవివరాలు..

రేపటి నుంచి అనగా.. జూన్ 9-11 వరకు తిరుమల శ్రీవారి ఆలయంలో ప్రత్యేక ఉత్సవాలు నిర్వహించనున్నారు. అవే సాలకట్ల జ్యేష్టాభిషేకం ఉత్సవం. ప్రతి ఏడాది ఈ ఉత్సవం నిర్వహిస్తారు. జ్యేష్టమాసంలో జ్యేష్టా నక్షత్రం నాడే ముగిసేలా.. తిరుమల శ్రీవారికి జ్యేష్టాభిషేకం నిర్వహిస్తారు. మూడు రోజుల పాటు ఉత్సవాలు జరగనున్నాయి. దీనిలో భాగంగామొదటిరోజు నాడు.. శ్రీ మయప్పస్వామివారికి ఉన్న బంగారు కవచాన్ని తొలగిస్తారు. ఆ తర్వాత హోమాలు, అభిషేకాలు, పంచామృత స్నపన తిరుమంజనం వంటి సేవలు నిర్వహిస్తారు.

ఈ క్రతువు ముగిసిన తర్వాత తొలగించిన బంగారు కవచం స్థానంలో స్వామి వారికి వజ్రకవచం అలంకరిస్తారు. మరుసటి రోజు అనగా రెండో నాడు ముత్యాల కవచం సమర్పిస్తారు. ఇక జ్యేష్టాభిషేకంలో చివరి రోజైనా మూడో నాడు.. శ్రీవారికి తిరుమంజ నాదులు పూర్తిచేసి.. ఆ తర్వాత మళ్లీ బంగారు కవచాన్ని తిరిగి సమర్పిస్తారు. ఇలా సమర్పించిన బంగారు కవచాన్ని మళ్లీ వచ్చే సంవత్సరం జ్యేష్టాభిషేకం సమయంలోనే తొలగిస్తారు. అప్పటి వరకు అంటే ఏడాది పొడవునా శ్రీవారు బంగారు కవచంతోనే వివిధ ఉత్సవాల్లో పల్గొంటారు.

## కాలేజీలో అక్కా అని పిలిచాడు.. నమ్మి ఇంటికి తెస్తే..

కృష్ణా: సమాజంలో మోసాలు ఎలా జరుగుతున్నాయి, మోసగాళ్లు ఏ స్థాయికి దిగజారారో తెలియజేసే ఘటన కృష్ణా జిల్లాలో చోటుచేసుకుంది. కృష్ణా జిల్లా పెనమలూరు మండలంలో ఈ ఘటన జరిగింది. పెనమలూరు మండలానికి చెందిన ఓ యువతి విజయవాడలోని ఓ కాలేజీలో చదువుతోంది. అదే కాలేజీలో చదివే యువకుడు, ఆ యువతికి పరిచయమయ్యాడు. అక్కా అని పిలుస్తూ.. చనువు పెంచుకున్నాడు. మంచోడు, మనోడని నమ్మిన ఆ యువతి.. ఆ యువకుణ్ని ఇంటికి తీసుకెళ్లింది.. ఇంట్లో వారికి కూడా పరిచయం చేసింది.. కానీ ఆ తర్వాతే అతగాడి నిజరూపం తెలిసింది..

కాలేజీలో పరిచయమయ్యాడు.. అక్కా, అక్కా అంటూ పిలిచాడు.. ఆప్యాయత ఒలకబోశాడు.. నమ్మేసింది.. తనకు ఇద్దరు సోదరీమణులు ఉన్నారని.. వారిలో ఒకరు ఆత్మహత్య చేసుకున్నారని చెప్పాడు.. అయ్యో పాపం అనుకుంది.. తనకు కూడా గుండె జబ్బు ఉందని.. రెండేళ్ల కంటే ఎక్కువ రోజులు బతకనంటూ ఏడ్చేశాడు.. ఇంకాస్త కరిగిపోయింది.. తమ్ముడిలా భావించింది. ఇంటికి తీసుకెళ్లింది, ఇంట్లో వారికి కూడా పరిచయం చేసింది.. కానీ, ఆ తర్వాత కొన్నిరోజులకే మనోడి అసలు రూపం ఆ కుటుంబానికి తెలిసొచ్చింది. కానీ అప్పటికే జరగాల్సిన నష్టం కాస్తా జరిగిపోయింది. చేతులు కాలక ఆకులు పట్టుకున్న తీరుగా.. అంతా అయిపోయిన తర్వాత అసలు సంగతి తెలుసుకున్న ఆ కుటుంబసభ్యులు, పోలీసులను ఆశ్రయించారు. ఈ ఘటన కృష్ణా జిల్లా పెనమలూరులో చోటుచేసుకుంది.

పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం.. పెనమలూరు మండలానికి చెందిన ఓ యువతి.. విజయవాడలోని ఓ కాలేజీలో హోటల్ మేనేజ్‌మెంట్ చదువుతోంది. అదే కాలేజీలో చదువుతున్న శివరోహిత్ అనే విద్యార్థి.. ఆ యువతికి పరిచయమయ్యాడు. అక్కా, అక్కా అంటూ పిలుస్తుండటంతో.. ఆ యువతి, శివరోహిత్‌ను సోదరుడిగానే భావించింది. యువతిని నమ్మించేలా శివరోహిత్ అనేక విషయాలు చెప్పాడు. తనకు ఇద్దరు సోదరీమణులు ఉండేవారిని.. వారిలో ఒకరు ఆత్మహత్య చేసుకున్నారని చెప్పాడు. తనకు కూడా గుండె జబ్బు ఉందని.. ఎక్కువ కాలం బతకనంటూ నటించాడు. పాపం ఆ యువతి ఇదంతా నిజమని నమ్మేసింది. ఇంట్లో వారికి కూడా తనను పరిచయం చేసింది.

యువతితో స్నేహం పెరగడం, కుటుంబసభ్యులతో కూడా చనువు ఏర్పడటంతో శివరోహిత్.. వారి ఇంటికి కూడా వెళ్లడం మొదలుపెట్టాడు. ఈ క్రమంలోనే ఈ ఏడాది మార్చిలో ఆ యువతి ఇంటిలో అనుకోని ఘటన జరిగింది. బీరువా లాకర్ తెరిచేందుకు యువతి ప్రయత్నించగా.. తాళాలు కనిపించలేదు. బలవంతంగా బీరువా లాకర్ తెరిచి చూసిన యువతి కుటుంబ సభ్యులు షాక్ తిన్నారు. లాకరులో ఉండాల్సిన 850 గ్రాముల బంగారం నగలు, రూ.20 లక్షల నగదు కనిపించలేదు. దీంతో వారికి శివరోహిత్ మీద అనుమానం వచ్చింది.

ఈ విషయం మీద శివరోహిత్?ను గట్టిగా గద్దించి అడగ్గా.. నిజం ఒప్పుకున్నాడు. బంగారం, నగదు తీసినట్లు శివరోహిత్ అంగీకరించాడు. నగదు, నగలను తన తల్లిదండ్రులు, సోదరుడికి ఇచ్చినట్లు చెప్పాడు. తిరిగి తెచ్చిస్తానని చెప్పిన శివరోహిత్.. ఎన్నిరోజులైనా బంగారం, నగదు ఇవ్వలేదు. దీనికి తోడు దీని గురించి పోలీసులకు చెప్తే ఆత్మహత్య చేసుకొంటానంటూ యువతి కుటుంబసభ్యులను బెదిరించడం మొదలపెట్టాడు.

ఇదే సమయంలో మరో వ్యక్తి ఈ వ్యవహారంలోకి ఎంటరయ్యాడు. శివరోహిత్ నుంచి బంగారు నగలు, డబ్బులు తాను ఇప్పిస్తానంటూ దామోదరరావు అనే వ్యక్తి యువతి కుటుంబసభ్యులను నమ్మబలికాడు. వారి నుంచి రూ.5.80 లక్షలు వసూలు చేశాడు. ఆ తర్వాత కోటేష్ అనే మరో వ్యక్తి ఎంట్రీ ఇచ్చాడు. ఈ వ్యవహారంపై పోలీస్ కేసు పెడితే చంపేస్తామంటూ హెచ్చరించడం మొదలెట్టాడు. దీంతో భయపడిపోయిన యువతి కుటుంబం.. శనివారం పెనమలూరు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో పెనమలూరు పోలీసులు శివరోహిత్, అతని తల్లిదండ్రులు, సోదరుడు, వారికి సహకరించిన మరో నలుగురు వ్యక్తులపై కేసుకేసు నమోదు చేసి దర్యాప్తు మొదలెట్టారు.

## పది, ఇంటర్ విద్యార్థులకు అవార్డులు..

ఏపీ: ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. విద్యార్థులలో పోటీతత్వం పెంచడం సహా, విద్యావ్యవస్థ ప్రమాణాలను పెంచేందుకు షైనింగ్ స్టార్స్ అవార్డులు ఇస్తోంది. జూన్ 9న రాష్ట్రంలోని 5 వేల మందికిపైగా విద్యార్థులకు షైనింగ్ స్టార్ అవార్డులు అందించనున్నారు. షైనింగ్ స్టార్ అవార్డు కింద రూ.20 వేలు నగదు, మెడల్, సర్టిఫికేట్ అందిస్తారు. పదో తరగతి, ఇంటర్ పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన వారికి షైనింగ్ స్టార్ అవార్డులు ఇవ్వనున్నారు. మరోవైపు పార్వతీపురం మన్యం జిల్లాలో జరిగే కార్యక్రమంలో మంత్రి నారా లోకేష్ పాల్గొననున్నారు.

విద్యావ్యవస్థలో నాణ్యతా ప్రమాణాలు పెంచటంతో పాటుగా విద్యార్థులతో పోటీతత్వాన్ని పెంపొందించేందుకు ఏపీ ప్రభుత్వం ఓ సరికొత్త ఆలోచన చేసింది. షైనింగ్ స్టార్స్ పేరుతో విద్యార్థులకు అవార్డులు అందించనుంది. పదో తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఈ షైనింగ్ స్టార్స్ అవార్డులు అందించనున్నారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలతో పాటుగా ప్రైవేట్ స్కూళ్లు, కాలేజీల్లో చదివే వారికి కూడా అవార్డులు అందించనున్నారు. షైనింగ్ స్టార్ అవార్డు కింద రూ.20 వేలు నగదు, మెడల్, సర్టిఫికేట్ అందిస్తారు. రాష్ట్రవ్యాప్తంగా జూన్ 9వ తేదీన షైనింగ్ స్టార్స్ అవార్డుల ప్రదానోత్సవం నిర్వహించనున్నారు. పార్వతీపురం మన్యం జిల్లాలో జరిగే కార్యక్రమంలో ఏపీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పాల్గొననున్నారు.

మరోవైపు షైనింగ్ స్టార్ అవార్డుల కోసం ఇటీవల వెల్లడైన పదో తరగతి, ఇంటర్ పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను అధికారులు ఎంపిక చేస్తున్నారు. మండలాలు, జిల్లాల వారీగా విద్యార్థుల ఎంపిక ప్రక్రియ జరుగుతోంది. అనంతరం జూన్ 9న రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 5 వేల 88 మంది విద్యార్థులను ప్రభుత్వం సత్కరించనుంది. పదో తరగతి పరీక్షలకు సంబంధించి 4,169 మంది విద్యార్థులకు.. అలాగే ఇంటర్మీడియట్ నుంచి 919 మంది విద్యార్థులకు షైనింగ్ స్టార్ అవార్డులు ప్రదానం చేస్తారు. షైనింగ్ స్టార్ అవార్డుల కోసం పదో తరగతిలో మండలాల వారీగా, ఇంటర్ అయితే జిల్లాలవారీగా విద్యార్థులను ఎంపిక చేస్తున్నారు. ఏయే జిల్లాకు సంబంధించి ఆయా జిల్లా కేంద్రాల్లో అవార్డుల ప్రదానోత్సవం ఉంటుంది.



మరోవైపు షైనింగ్ స్టార్ అవార్డు కోసం ప్రభుత్వం ఇటీవల మార్గదర్శకాలు విడుదల చేసింది. పదో తరగతిలో 500 మార్కులకు పైగా లేదా 83.33 శాతానికి పైగా సాధించిన వారిని షైనింగ్ స్టార్ అవార్డులకు ఎంపిక చేస్తారు. ఇక ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థులకు అయితే 70 శాతం మార్కులు సాధించాల్సి ఉంటుంది. పదో తరగతి విద్యార్థులన్ను మండలానికి ఆరుగురి చొప్పున ఎంపిక చేస్తారు. ఇక ఇంటర్‌లో 830 మార్కులకుపైగా సాధించిన వారికి అవార్డులు అందిస్తారు. ప్రత్యేక అవసరాలు కలిగినవారికి 700 మార్కులను కటాఫ్‌గా ప్రభుత్వం నిర్ణయించింది. ప్రతి జిల్లాకు 36 మంది: ప్రతి మండలంలో అత్యధిక మార్కులు సాధించిన మొత్తం ఆరుగురు పదో తరగతి విద్యార్థులకు అవార్డులు ఇస్తారు. ప్రతి మండలంలో ఇద్దరు ఓసీ , ఇద్దరు బీసీ, 1 ఎస్సీ, 1 ఎస్టీ విద్యార్థులను ఎంపిక చేస్తారు. ఇంటర్లో 830 మార్కుల పైన అధిక మార్కులు సాధించిన ఓసీ, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ విద్యార్థులకు జిల్లాల వారీగా ఎంపిక చేసి అవార్డులు ఇవ్వనున్నారు.

## తిరుమల శ్రీవారి సేవలో వరలక్ష్మి, శరత్ కుమార్ దంపతులు..

నటి వరలక్ష్మి శరత్ కుమార్.. భర్తతో కలిసి తిరుమల శ్రీవారిని దర్శించుకుంది. ఆదివారం వేకువజామునే శ్రీవారి సుప్రభాత సేవలో తన భర్త నికోలయ్ సచ్‌దేవ్‌తో కలిసి పాల్గొన్నది. దర్శనం కన్నా ముందు వైకుంఠ క్యూ కాంప్లెక్స్ ద్వారా వరలక్ష్మి శరత్ కుమార్ దంపతులు ఆలయలోకి చేరుకున్నారు. ఆ తర్వత శ్రీవారి సుప్రభాత సేవలో పాల్గొని స్వామి వారిని దర్శించుకొని మ్నెక్కులు చెల్లించుకు న్నారు. దర్శనానంతరం అధికారులు వరలక్ష్మి శరత్ కుమార్ దంపతులకు స్వామివారి తీర్థప్రసాదాలను అందజే శారు. తొలిసారి తన భర్తతో కలిసి శ్రీవారి దర్శనానికి వచ్చానని తెలిపింది. అనంతరం వారు భక్తులతో సరదాగా మాట్లాడారు.

ఈ క్రమంలో కొందరు భక్తులు వారితో సెల్ఫీలు తీసుకున్నారు. ఇక తిరుమలకు భక్తులు పోటెత్తారు. వేసవి సేలవులు ముగింపు వస్తుండటమే కాక.. వీకెండ్ కూడా కలిసి రావడంతో పెద్ద ఎత్తున భక్తులు తిరుమల శ్రీవారి దర్శనం కోసం తరలి వచ్చారు. దీంతో తిరుమల కొండపై భక్తుల రద్దీ విపరీతంగా పెరిగింది. ఆదివారం తెల్లవారుజాము నుంచే శ్రీవారిని దర్శించుకునేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు తరలి రావడంతో.. కంపార్ట్‌మెంట్లు అన్నీ నిండిపోయాయి. దీంతో దర్శనానికి ఎక్కువ సమయం పడుతుంది. ఇక, శనివారం తిరుమల శ్రీవారి దర్శనానికి 88,257 మంది భక్తులు వచ్చారు. అలానే 45,068 మంది భక్తులు శ్రీవారికి తలనీలాలు సమర్పించారు.

## అల్లూరి జిల్లాలో తీవ్ర విషాదం..

### మేనమామ ఇంట్లో ఫంక్షన్ అని వచ్చి.. పాపం..

అల్లూరి: జిల్లాలో విషాద ఘటన చోటు చేసుకుంది. చెరువులో ఈతకు వెళ్లి ముగ్గురు చిన్నారులు చనిపోయారు. డుంబ్రిగూడ మండలం గుంటసీమలో ఈ విషాదం చోటు చేసుకుంది. స్థానికంగా ఉన్న చెరువులోకి ఈతకు దిగి వీరు మృతి చెందారు. మృతుల్లో ఒక బాలుడిది అదే ఊరు కాగా.. మరో ఇద్దరు మేనమామ ఇంట్లో శుభకార్యం కోసం వచ్చినట్లు తెలిసింది. ముగ్గురు బాలురు ఇలా విగతజీవులుగా మారటంతో ఆ గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. వారి కుటుంబసభ్యులు గుండెలు పగిలేలా రోదిస్తున్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లాలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. చెరువులో ఈతకు వెళ్లిన ముగ్గురు చిన్నారులు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటన డుంబ్రిగూడ మండలం గుంటసీమలో చోటుచేసుకుంది. గుంటసీమలోని జంగమయ్య ఆలయానికి ఎదురుగా ఓ చెరువు ఉంది. వేసవి కాలం కావటంతో సరదాగా ఈతకొడదామని ముగ్గురు బాలురు చెరువు వద్దకు ఈతకు వెళ్లారు. గుంటసీమకు చెందిన సుశాంత్‌తో పాటుగా.. కోతంగి పంచాయతీ బిల్లాపూట్ గ్రామానికి చెందిన భానుతేజ, సాయికిరణ్ ఈత కోసం చెరువు వద్దకు వెళ్లారు. చెరువులోకి దిగి ఈత కొట్టే క్రమంలో గల్లంతయ్యారు. అయితే చిన్నారులు గల్లంతైన విషయం తెలుసుకున్న స్థానికులు.. చెరువులో గాలించగా.. ముగ్గురి మృతదేహాలు లభ్యమయ్యాయి.

మరోవైపు సుశాంత్‌ది అదే ఊరు కాగా.. భానుతేజ, సాయికిరణ్ వేరే ఊరికి చెందిన వారు. వారం రోజుల క్రితమే మేనమామ ఇంటికి వచ్చారు. ఈలోపు ఇలా స్నేహితుడితో ఈతకు వెళ్లి.. విగత జీవులుగా మారారు. పోలీసులు ఘట నాస్థలికి చేరుకుని మృతదేహాలను పోస్టుమార్టం కోసం సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు. మరోవైపు సరదాగా ఈత కోసం వెళ్లిన చిన్నారులు ఇలా శవమై కనిపించే సరికి ఆ తల్లిదండ్రులు గుండెలు పగిలేలా రోదిస్తున్నారు. ఈ దృశ్యం స్థానికులకు కూడా కన్నీళ్లు తెప్పించింది. ముగ్గురు చిన్నారులు ఇలా చనిపోవటంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

ఈత కోసం కృష్ణా నదిలోకి దిగిన ఇద్దరు యువకులు గల్లంతయ్యారు. ఈ ఘటన పల్నాడు జిల్లాలో చోటుచేసుకుంది. పల్నాడు జిల్లాలోని అమరేశ్వర ఘాట్ సమీపంలో కొంతమంది యువకులు కృష్ణానదిలోకి స్నానానికి వెళ్లారు. నదిలోకి దిగి స్నానం చేస్తుండగా ఇద్దరు యువకులు గల్లంతయ్యారు. గల్లంతైన వారిని సయ్యద్ కాజా, సయ్యద్ ఖాదర్‌వలీగా గుర్తించారు. అమరావతికి చెందిన వారిగా తెలిసింది. ఈ విషయం తెలిసిన వెంటనే పోలీసులు అక్కడకు చేరుకున్నారు. గల్లంతైన వారి కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

## 48 రోజుల పాటు శుభకార్యాలకు బ్రేక్..

మే నెలలో పెళ్లిళ్ల సందడి ముగిసింది. జూన్ 10 నుండి గురు మూఢమి, ఆ తరువాత ఆషాఢ మాసం ప్రారంభం కావడంతో దాదాపు 48 రోజుల పాటు శుభకార్యాలకు బ్రేక్ పడనుంది. జూలై 26 వరకు పెళ్లి బాజాలు మోగవు. దీనితో వివాహాది శుభకార్యాలపై ఆధారపడిన పూజారులు, వాయిద్యకారులు, క్యాటరింగ్ సిబ్బంది వంటి వేలాది మంది ఉపాధి కోల్పోనున్నారు. తిరిగి శ్రావణ మాసంలో జూలై 26 నుండి ముహూర్తాలు ప్రారంభమవుతాయి.

నిన్నటి వరకు ఫంక్షన్ హాళ్లు, బస్సులు, ప్రైవేటు వాహనాలు రద్దీతో కిటకిటలాడాయి. మే నెలలో పెళ్లి ముహూర్తాలు ఎక్కువగా వచ్చాయి. అలానే జూన్ తొలి వారం అనగా 2,3,4 తేదీల్లో కూడా వివాహం చేసుకోవడానికి మంచి ముహూర్తాలు ఉన్నాయి. దీంతో పెద్ద సంఖ్యలో పెళ్లిళ్లు జరిగాయి. ఇక ఇప్పుడు శుభకార్యాలకు బ్రేక్ పడనుంది. మరో 48 రోజుల పాటు శుభకార్యాలు జరుపుకునేందుకు అవకాశం లేకుండా పోయింది. కారణం మంచి ముహూర్తాలు లేవు. ఏవైనా ఫంక్షన్లు జరిగేది మళ్లీ శ్రావణంలోనే. ఎందుకంటే శుభకార్యం జరపాలంటే తప్పకుండా మంచి ముహూర్తం ఉండాలని భావిస్తారు. మంచి రోజుల్లోనే పెళ్లి, శంకుస్థాపన, గృహ ప్రవేశం లాంటి కార్యక్రమాలు జరుపుతుంటారు. అయితే ఇప్పుడు ముహూర్తాలు లేకపోవడంతో ఇక వీటికి బ్రేక్ పడనుంది.

మన దగ్గర మిగతా వాటి సంగతి ఏమో కానీ.. పెళ్లి పనులు ప్రారంభించడం దగ్గర నుంచి ప్రతి చిన్న పనికి కచ్చితంగా మంచి ముహూర్తం చూస్తారు. అయితే రానున్న 48 రోజులు అటువంటి ముహూర్తాలకు బ్రేక్ పడింది. ఈ ఏడాది జనవరి 30 నుంచి జూన్ 7 వరకు పెద్ద సంఖ్యలు పెళ్లిళ్లు జరిగాయి. ఇక ఇప్పుడు వీటికి బ్రేక్ పడనుంది. కారణం ఈనెల అనగా జూన్ 10 నుంచి గురు మూఢమి మొదలు కాబోతుంది. అలానే జూన్ 26 నుంచి ఆషాఢ మాసం ప్రారంభం అవుతుంది. దీంతో జులై 25 వరకు పెళ్లి సందడికి బ్రేక్ పడింది. పెళ్లి బాజాలు మోగాలంటే.. మళ్లీ శ్రావణంలోనే అంటే జులై 26 తర్వతే.

48 రోజులు వారికి నో వర్క్

వివాహాది శుభకార్యాల నిర్వహణపై ఆధారపడి వేలాది మంది జీవనోపాధి పొందుతుంటారు. వీరిలో ప్రముఖంగా పూజారులు, వాయిద్యకారులు, క్యాటరింగ్, డెకరేషన్ చేసేవారు, లైటింగ్ కార్మికులతో పాటుగా మరికొన్ని వర్గాల వారు కూడా ఉంటారు. వీరంతా ఈ 48 రోజుల పాటు పనులు లేక ఆదాయం కోల్పోవాల్సి వస్తుంది. శ్రావణం మొదలైన తర్వాతనే వీరికి మళ్లీ చేతి నిండా పని దొరుకుతుంది. వీరంతా మళ్లీ జులై 26 నుంచి బిజీ కానున్నారు.

## స్మార్ట్ మీటర్‌తో అధికంగా కరెంట్ బిల్లులు..!

ఆంధ్రప్రదేశ్: స్మార్ట్ మీటర్ల ద్వారా విద్యుత్ బిల్లులు అధికంగా వస్తున్నాయని ఫిర్యాదులు రావడంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విచారణకు ఆదేశించింది. విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పందిస్తూ, క్షేత్రస్థాయిలో విచారణ జరిపి నివేదిక అందజేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజలపై విద్యుత్ బిల్లుల భారం పడకుండా చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు. వైసీపీ ప్రభుత్వం హయాంలో స్మార్ట్ మీటర్ల ఏర్పాటుకు అడుగులు పడగా, ప్రస్తుతం పరిశ్రమలు, వాణిజ్య సంస్థలకు వీటిని ఏర్పాటు చేస్తున్నారు.

స్మార్ట్ మీటర్లపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విచారణకు ఆదేశించింది. స్మార్ట్ మీటర్ల కారణంగా కరెంట్ బిల్లులు ఎక్కువగా వస్తున్నయని ఫిర్యాదులు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఏపీ విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పందించారు. స్మార్ట్ మీటర్‌తో విద్యుత్ బిల్లు ఎక్కువగా వచ్చినట్లు తమ దృష్టికి వచ్చిందని మంత్రి అంగీకరించారు. ఈ నేపథ్యంలో ఈ వ్యవహారంపై విచారణకు ఆదేశించినట్లు తెలిపారు. స్మార్ట్ మీటర్ల పనితీరుపై క్షేత్రస్థాయిలో విచారణ జరిపి.. సోమవారం నాటికి సమగ్ర నివేదిక అందించాలని మంత్రి గొట్టిపాటి రవికుమార్ అధికారులను ఆదేశించారు.



స్మార్ట్ మీటర్ల పనితీరుపై సమగ్రంగా అధ్యయనం చేస్తామని తెలిపారు.ఎక్కువ బిల్లులు రాకుండా తగిన చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. విద్యుత్ బిల్లుల పేరుతో ఎవరిపైనా ఒక్క రూపాయి భారం మోపేది లేదని మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. తమది ప్రజలకు జవాబుదారీగా వ్యవహరించే బాధ్యతాయుతమైన ప్రభుత్వమంటూ మంత్రి ట్వీట్ చేశారు.

మరోవైపు కేంద్ర ప్రభుత్వం ఆదేశాలకు అనుగుణంగా ఆంధ్రప్రదేశ్‌లోని కొన్నిచోట్ల విద్యుత్ కనెక్షన్లకు స్మార్ట్ మీటర్లు అమర్చారు. వ్యవసాయ కనెక్షన్లకు మినహాయింపు ఇచ్చిన ప్రభుత్వం.. వాణిజ్య సంస్థలు, పరిశ్రమలకు మాత్రం స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేస్తోంది. నెలకు 200 యూనిట్లకు పైగా కరెంట్ వాడే వారికి కూడా స్మార్ట్ మీటర్లు బిగిస్తారనే వార్తలు వచ్చాయి. అయితే ప్రస్తుతానికి అమలు చేయడం లేదు. అయితే ఈ స్మార్ట్ మీటర్ల ద్వారా కరెంట్ బిల్లులు ఎక్కువగా వస్తున్నాయనే విమర్శలు, ఫిర్యాదులు వస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే విచారణకు ఆదేశిస్తూ విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ నిర్ణయం తీసుకున్నారు. విచారణ నివేదిక ఆధారంగా తదుపరి చర్యలు తీసుకోనున్నారు.

మరోవైపు వైసీపీ ప్రభుత్వం హయాంలోనే స్మార్ట్ మీటర్ల ఏర్పాటు దిశగా అడుగులు పడ్డాయి. టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లకు స్మా మీటర్ల ఏర్పాటు ఆలోచన విరమించుకుంది. అయితే పట్టణ ప్రాంతాల్లో పారిశ్రామిక సంస్థలకు, వాణిజ్య అవసరాలకు అలాగే నెలకు 200 యూనిట్లకు పైగా కరెంట్ వాడే వినియోగదారులకు ప్రీ పెయిడ్ స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ఆ మేరకు ఎస్పీడీసీఎల్, సీపీడీసీఎల్, ఈపీడీసీఎల్ స్మార్ట్ మీటర్ల బిగింపు ప్రక్రియను కూడా ప్రారంభించాయి. మొదట పరిశ్రమలు, వాణిజ్య వినియోగదారులకు స్మార్ట్ మీటర్లు అక్కడక్కడా ఏర్పాటు చేశారు. ప్రీపెయిడ్ స్మార్ట్ మీటర్ బిగించుకునేవారు.. వారి నెలవారీ కరెంట్ సగటు వినియోగం ఎంతో ఆ మొత్తంతో ముందుగానే బిగించుకోవాల్సి ఉంటుంది. అయితే స్మార్ట్ మీటర్ల ద్వారా విద్యుత్ బిల్లులు ఎక్కువగా వస్తున్నాయని ఆరోపణలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే మంత్రి విచారణకు ఆదేశించారు.

## శ్రీవారి సేవలో శ్రీముఖి..

తమన్నతో కలిసి దైవ దర్శనం కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామిని ప్రముఖ నటి, ఎంట ర్టైన్మెంట్ యాంకర్ శ్రీముఖి దర్శించుకున్నారు. శనివారం ఉదయం విరామ సమయం లో, బిగ్ బాస్ ఫేమ్ తమన్నా సింహాద్రితో కలిసి ఆమె శ్రీవారిని దర్శిం చుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శనం అనంతరం.. శ్రీముఖి, తమన్నా సింహాద్రి రంగనాయకుల మండపానికి చేరుకు న్నారు. అక్కడ వేద పండితులు వారికి వేద ఆశీర్వచనాలు అందించారు. ఆలయ అధికారులు శ్రీవారి తీర్థ ప్రసాదాలను అందజేసి, పట్టు వస్త్రంతో సత్కరించారు.

## శ్రీవారి భక్తులకు రోజూ 5,000 వరకు టోకెన్లు..

తిరుమల: వేసవి సెలవులు ముగియడంతో తిరుమలలో భక్తుల రద్దీ పెరిగింది. టీటీడీ ఈవో శ్యామలరావు అలిపిరి టోల్ ప్లాజా, భూదేవి కాంప్లెక్స్‌లను సందర్శించి భక్తులకు అందుతున్న సౌకర్యాలను పరిశీలించారు. శ్రీవారి మెట్టు మార్గం భక్తుల కోసం రోజుకు 5,000 దివ్య దర్శనం టోకెన్లు జారీ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. శ్రీనివాస మంగాపురంలో కూడా టోకెన్ల జారీకి అనుమతులు కోరినట్లు ఆయన వెల్లడించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని ఆయన పేర్కొన్నారు.

వేసవి సెలవులు అయిపోవస్తుండటం, వీకెండ్ కావడంతో శనివారం తిరుమలలో రద్దీ విపరీతంగా ఉంది. శ్రీవారిని దర్శించుకోవడానికి భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో అన్ని కంపార్ట్‌మెంట్లు భక్తులతో నిండిపోయాయి. శిలాతోరణం వరకు క్యూలైన్ కొనసాగింది. ఇక భక్తులకు అందిస్తున్న సేవలను తనిఖీ చేయడం కోసం టీటీడీ కార్యనిర్వహణాధికారి జే శ్యామలరావు టీటీడీ సిబ్బందితో కలసి శనివారం నాడు అలిపిరి టోల్ ప్లాజా సెంటర్‌ను పరిశీలించారు. అక్కడ లగేజీ స్కానింగ్ కేంద్రంలో పని చేసే సిబ్బందితో మాట్లాడి.. వివరాలు తెలుసుకున్నారు.

ఆ తర్వాత శ్యామలరావు, ఇతర అధికారులు.. భూదేవి కాంప్లెక్స్‌లో ఏర్పాటు చేసిన దివ్య దర్శనం టోకెన్లు జారీకి సంబంధంచి.. అన్ని కౌంటర్ల పని తీరును పరిశీలించారు. ఆ తర్వాత ఆయన భక్తులతో మాట్లాడి.. టోకెన్ల జారీ ప్రక్రియపై వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. శ్యామలరావు మాట్లాడు తూ.. శ్రీవారి మెట్టు దివ్య దర్శనం టోకెన్ల జారీ చోసం ప్రత్యేకంగా నాలుగు కౌంటర్లు ఏర్పాటు చేశామని తెలిపారు.



## రైతులకు శుభవార్త ఒక్కో ఎకరాకు రూ.10 వేలు... డబ్బులు విడుదల..

వికారాబాద్: జిల్లాలోని 823 మంది రైతులకు రూ.68 లక్షలకు పైగా పంట నష్టపరిహారం మంజూరైంది. గత యాసం గిలో అకాల వర్షాలతో నష్టపోయిన 688 ఎకరాలకు ఎకరానికి రూ.10,000 చొప్పున ప్రభుత్వం నిధులను విడుదల చేసింది. వరి, మక్క, పత్తి వంటి పంటలకు నష్టం వాటిల్లింది. రైతులు ఈ సాయంతో వానాకాలం సాగుకు సిద్ధమవుతున్నారు. వ్యవసాయ అధికారులు ముందస్తు ప్రణాళిక, స్వల్పకాలిక పంటలు, వర్షపాతం గమనించి విత్తనాలు వేయాలని సూచించారు. రైతు భరోసా వంటి ఇతర సహాయాలనూ ఆశిస్తున్నారు.

గత యాసంగిలో అకాల వర్షాల కారణంగా తీవ్రంగా నష్టపోయిన వికారాబాద్ జిల్లా రైతులకు తెలంగాణ ప్రభుత్వం ఊరటనిచ్చింది. వ్యవసాయదారుల కష్టాలను గుర్తించిన ప్రభుత్వం, వారికి ఆర్థిక సహాయం అందించాలని నిర్ణయించింది. జిల్లాలోని 823 మంది రైతులకు చెందిన 688 ఎకరాల పంట నష్టానికి గాను, ఎకరానికి రూ.10,000 చొప్పున, మొత్తం రూ.68 లక్షలకు పైగా నష్టపరిహారాన్ని మంజూరు చేసింది. ఈ మేరకు ప్రభుత్వం నిధులు విడుదల చేయగా.. రైతుల ఖాతాల్లో నగదు జమ చేసేందుకు అధికారులు చురుగ్గా ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ పరిహారం రాబోయే వానాకాలం సాగుకు ఎంతో ఉపయోగపడుతుందని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

**ప్రభుత్వ స్పందన..**

గత యాసంగి సీజన్‌లో కురిసిన భారీ వర్షాలు వికారాబాద్ జిల్లాలోని వరి, మక్క, పత్తి, సొయాబీన్, పల్లీ వంటి పంటలను పూర్తిగా దెబ్బతీశాయి. విత్తనాలు, ఎరువులు, కూలీల ఖర్చులతో పాటు ఆశించిన దిగుబడి లేకపోవడంతో రైతులు తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోయారు. ఈ విపత్కర పరిస్థితుల్లో, వికారాబాద్ జిల్లా రైతులు ప్రభుత్వానికి తమ గోడును మొరపెట్టుకున్నారు. వ్యవసాయ శాఖ అధికారులు గ్రామ స్థాయిలో పంట నష్టం అంచనా వేసి.. సమగ్ర నివేదికలను ప్రభుత్వానికి సమర్పించారు. ప్రభుత్వం సానుకూలంగా స్పందించి, రైతులను ఆదుకోవడానికి తక్షణమే నష్టపరిహారాన్ని మంజూరు చేసింది.

పరిగి, దోమ, దుద్యాల, నవాబుపేట, పూడూరు, మర్పల్లి, మోమిన్‌పేట, పెద్దేముల్, ధారూర్, తాండూరు మండలాల్లో పంటలు నష్టపోయిన రైతులకు ఈ పరిహారం అందుతుంది. దాదాపు 688 ఎకరాల్లో సాగు చేసిన వరి, జొన్న, మొక్కజొన్న, కూరగాయలు తదితర పంటలకు నష్టం వాటిల్లినట్లు గుర్తించారు. ఎకరాకు రూ.10,000 చొప్పున, నష్టం జరిగిన ప్రతి ఎకరానికి న్యాయం చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రస్తుతం రైతులకు చెక్కులు తయారు చేసే ప్రక్రియ కొనసాగుతోంది. ఈ ఆర్థిక సాయంతో వానాకాలం సాగు ప్రారంభానికి ముందే రైతులు కాస్త ఊపిరి పీల్చుకునే అవకాశం ఉందని భావిస్తున్నారు.

> యాసంగిలో అకాల వర్షాల కారణంగా తీవ్రంగా నష్టపోయిన వికారాబాద్ జిల్లా రైతులకు తెలంగాణ ప్రభుత్వం ఊరటనిచ్చింది. వ్యవసాయదారుల కష్టాలను గుర్తించిన ప్రభుత్వం, వారికి ఆర్థిక సహాయం అందించాలని నిర్ణయించింది. జిల్లాలోని 823 మంది రైతులకు చెందిన 688 ఎకరాల పంట నష్టానికి గాను, ఎకరానికి రూ.10,000 చొప్పున, మొత్తం రూ.68 లక్షలకు పైగా నష్టపరిహారాన్ని మంజూరు చేసింది. ఈ మేరకు ప్రభుత్వం నిధులు విడుదల చేయగా.. రైతుల ఖాతాల్లో నగదు జమ చేసేందుకు అధికారులు చురుగ్గా ఏర్పాట్లు చేస్తున్నారు.

జిల్లా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ.. యాసంగిలో పంటలు నష్టపోయిన రైతులకు ఆర్థికంగా అండగా నిలవాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. పంట నష్టానికి పరిహారంగా చెక్కులు మంజూరు చేస్తూ, వాటిని అందించేందుకు అధికార యంత్రాంగం ఏర్పాట్లు చేస్తోందని ఆయన చెప్పారు. త్వరలోనే బాధిత రైతులకు ఈ చెక్కులు అందించే ప్రక్రియ ప్రారంభమవుతుందని ఆయన అన్నారు.

**ఇక్కడ ఫ్యాక్టరీ పెడితే పంబరేగుద్ది.. రైతుబిడ్డలా మజాకా..**

ఇకపై రైతులు మరింత జాగ్రత్తగా సాగు చేయాలని వ్యవసాయ శాఖ అధికారులు సూచిస్తున్నారు. యాసంగిలో వర్షాభావం, అకాల వర్షాల వల్ల పంటలు నష్టపోయిన నేపథ్యంలో, వచ్చే సీజన్‌లో ఇలాంటి పరిస్థితులు ఎదురవకుండా ముందస్తు ప్రణాళిక అవసరమని అధికారులు అంటున్నారు. ప్రస్తుతం వానాకాలం సాగు ప్రారంభమయ్యే ముందు రైతులు స్వల్పకాలిక రకాల పంటలపై దృష్టిసారించడం ఉత్తమమని వ్యవసాయ నిపుణులు సూచిస్తున్నారు. ఖరీఫ్ సాగును తొందరపాటు నిర్ణయాలతో ప్రారంభిస్తే, చిన్నపాటి వర్షాలు పడిన వెంటనే విత్తనాలు విత్తితే నేల తేమ త్వరగా తగ్గి మొలకలు రాకపోవచ్చని హెచ్చరిస్తున్నారు.

అందువల్ల రైతులు వారం నుంచి పది రోజుల వరకు ఆగి.. వర్షపాతాన్ని గమనించి మాత్రమే విత్తనాలు విత్తుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. త్వరలోనే ఈ విషయంపై గ్రామ స్థాయిలో అవగాహన కార్యక్రమాలు చేపడతామని వ్యవసాయ శాఖ అధికారులు తెలిపారు. ఈ చర్యలన్నీ రైతులకు ఆర్థికంగా, సాంకేతికంగా దోహదపడేలా ఉద్దేశించినవని.. రైతులు ప్రభుత్వం ఇచ్చే సూచనలను పాటిస్తే, రాబోయే వానాకాలం సాగు ఫలప్రదంగా మారే అవకాశాలు ఉన్నాయని అధికారులు అభిప్రాయపడుతున్నారు.

## పేదలకు ఇందిరమ్మ ఇండ్లు.. లబ్ధిదారుల ఖాతాల్లోకి డబ్బులు..

తెలంగాణ: ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకంపై కీలక అప్‌డేట్ వచ్చింది. లబ్ధిదారులకు నిధుల చెల్లింపు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించేందుకు హౌసింగ్ సెక్రటరీ ప్రత్యేకంగా జారీ చేశారు. ఇందులో పంచాయతీ సెక్రటరీల నుంచి జిల్లా స్థాయి అధికారుల వరకు వారి వారి విధులను స్పష్టంగా పేర్కొన్నారు. ఇంటి నిర్మాణాల తనిఖీ, బ్యాంక్-ఆధార్ వివరాల ధ్రువీకరణ, నాలుగు దశల్లో నిధుల చెల్లింపును పర్యవేక్షించేందుకు విజిలెన్స్ ఆఫీసర్లను నియమించారు.

తెలంగాణ ప్రభుత్వం పేదల సొంతింటి కలను నిజం చేసేందుకు ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే తొలి విడతలో లబ్ధిదారుల ఎంపిక పూర్తయింది. అర్హులైన లబ్ధిదారులకు ఎమ్మెల్యేలు, మంత్రులు, అధికారులు ఇండ్ల నిర్మాణాలకు అవసరైన పత్రాలు అందజేస్తున్నారు. మరికొందరు లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణాలు కూడా మ్మొదలుపెట్టారు. ప్రతి సోమవారం లబ్ధిదారుల ఖాతాల్లో డబ్బులు జమ చేసేందుకు సర్కార్ సిద్ధమైంది. ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలుకు సంబంధించి కీలక అప్డేట్ వచ్చింది. లబ్ధిదారులకు నిధుల చెల్లింపులకు సంబంధించి స్పష్టమైన మార్గదర్శకాలను ప్రభుత్వం విడుదల చేసింది. ఈ పథకం ద్వారా లబ్ధిదారులు సొంత స్థలంలో ఇల్లు నిర్మించుకోవడానికి ప్రభుత్వం రూ. 5 లక్షల ఆర్థిక సహాయం అందిస్తుంది. ఈ నిధుల చెల్లింపు ప్రక్రియను పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు హౌసింగ్ సెక్రటరీ జ్యోతి బుద్ధప్రకాశ్ శనివారం జీవో 259ని జారీ చేశారు. ఈ జీవోలో పథకం అమలులో కీలక పాత్ర పోషించాల్సిన వివిధ స్థాయిల అధికారుల విధులు, బాధ్యతలను సవివరంగా పేర్కొన్నారు. గ్రామ పంచాయతీలు/మున్సిపాలిటీలు/కార్పొరేషన్లలో పంచాయతీ సెక్రటరీలు, వార్డు ఆఫీసర్లు కీలకంగా వ్యవహరిస్తారు. వీరు క్షేత్ర స్థాయి తనిఖీలు చేసి ఇంటి నిర్మాణాలను పరిశీలిస్తారు. ఇండ్ల నిర్మాణం ప్రారంభించని లబ్ధిదారులను ఇంటి నిర్మాణం ప్రారంభించేలా ప్రోత్సహించాల్సి ఉంటుంది. లబ్ధిదారుల బ్యాంక్, ఆధార్ వివరాలను సేకరించి, వాటిని క్షుణ్ణంగా తనిఖీ చేయటం వీరి బాధ్యత.





ఇంటి నిర్మాణంలో ప్రభుత్వ మార్గదర్శకాలు పాటిస్తున్నారా? లేదా? అనే అంశాన్ని కూడా పరిశీలిస్తారు. హౌసింగ్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, డిప్యూటీ ఇంజినీర్, అసిస్టెంట్ ఇంజినీర్లు (ఏఈలు) ఇంటి నిర్మాణాన్ని కనీసం నాలుగు సార్లు తనిఖీ చేయాల్సి ఉంటుంది. ఏఈలు సేకరించిన సమాచారాన్ని తనిఖీ చేసి, జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్‌కు నివేదిక పంపాలి. జిల్లా స్థాయి ప్రాజెక్ట్ డైరెక్టర్లు (పీడీలు) లబ్ధిదారులకు నాలుగు దశల సాయం (అంచెల వారీగా నిధుల విడుదల)కు సంబంధించిన సమాచారాన్ని జిల్లా కలెక్టర్‌కు, హౌసింగ్ కార్పొరేషన్ ఎండీకి పంపాల్సి ఉంటుంది. మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీఓలు, హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్లు విజిలెన్స్ ఆఫీసర్లుగా వ్యవహరిస్తారు, పథకం అమలులో పారదర్శకతను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తారు.

ఈ మార్గదర్శకాల ద్వారా ఇందిరమ్మ ఇండ్ల పథకం పారదర్శకంగా, అర్హులైన లబ్ధిదారులకు సకాలంలో నిధులు చేరేలా ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టమవుతోంది. లబ్ధిదారులు ఈ నిబంధనలను పాటిస్తూ ప్రభుత్వ సహకారాన్ని సద్వినియోగం చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.

## గోపినాథ్ మృతి.. ఖర్చులను ప్రభుత్వమే భరిస్తుంది



హైదరాబాద్: జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్ కన్నుమూశారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన గచ్చిబౌలిలోని ఏఐజీ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. ఆయన మృతి పట్ల తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు సంతాపం తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆయన అంత్యక్రియలను అధికార లాంఛనాలతో నిర్వహించాలని ఆదేశించారు. అంతేకాకుండా, ఆసుపత్రి ఖర్చులను ప్రభుత్వమే భరించనుంది. జూబ్లీహిల్స్‌లోని మహాప్రస్థానంలో అంత్యక్రియలు జరగనున్నాయి. అలానే ఆయన చికిత్సకు అయిన ఖర్చులను ప్రబుత్వమే భరిస్తుందని తెలిపారు.

జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్ మరణించిన సంగతి తెలిసిందే. గత కొంతకాలంగా తీవ్ర అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఆయన ఆదివారం ఉదయం 5.15 గంటలకు తుది శ్వాస విడిచారు. మూడురోజుల క్రితమే గోపినాథ్‌కు గుండెపోటు రావడంతో కుటుంబ సభ్యులు ఆయన్ని గచ్చిబౌలి ఏఐజీ ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూనే..తుదిశ్వాస విడిచారు. గోపినాథ్ మృతి పట్ల రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు సంతాపం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ అధ్యక్షుడు, మాజీ సీఎం కేసీఆర్ గోపినాథ్ పార్థివ దేహానికి నివాళులర్పించి.. కన్నీరు పెట్టుకున్నారు. ఆయన కుటుంబ సభ్యులకు ధైర్యం తెలిపారు.

ఇక గోపినాథ్ మృతి నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక నిర్ణయం తీసుకున్నారు.అధికార లాంఛనాలతో మాగంటి గోపినాథ్ అంత్యక్రియలు నిర్వహించాలని ఆయన ఆదేశించారు. అలానే ఏఐజీ ఆస్పత్రిలో మాగంటి చికిత్సకు అయిన మొత్తం ఖర్చుని ప్రభుత్వమే భరించనున్నట్లు రేవంత్ ప్రకటించారు. ఈరోజే అనగా ఆదివారం నాడే మాగంటి అంత్యక్రియలు నిర్వహించన్నారు. జూబ్లీహిల్స్‌లోని మహాప్రస్థానంలో మాగంటి అంత్యక్రియలు జరుగుతాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు.

మాగంటి కుటుంబ సభ్యుల కోరిక మేరకు ఆదివారం మధ్యాహ్నం 3-4 గంటల మధ్యలో రాహుకాలం సమీపించే లోపలే.. గోపినాథ్ అంత్యక్రియలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. అధికారిక లాంఛనాలతో మాగంటి గోపినాథ్ అంత్యక్రియలు నిర్వహించేందుకు ముందుకు వచ్చిన రేవంత్ సర్కార్‌కి కేటీఆర్ ధన్యవాదాలు తెలిపారు. సమయం తక్కువగా ఉందని.. అందరూ సహకరించాలని కేటీఆర్ కోరారు.

మూడు రోజుల క్రితం అనగా జూన్ 5న గుండెపోటు రావడంతో.. వెంటనే ఆయన్ని గచ్చిబౌలిలోని ఏఐజీ ఆస్పత్రికి తరలించారు. హస్పిటల్‌కి వెళ్లగానే వైద్యులు ముందుగా గోపినాథ్‌కి సీపీఆర్ చేయడంతో అప్పటికి ప్రాణాపాయం తప్పిందని తెలిపారు. కానీ ఆయన ఆరోగ్యంలో ఎలాంటి మార్పు లేకపోవడంతో.. వైద్యులు ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. అయినా లాభం లేకుండా పోయింది. పరిస్థితి విషమించడంతో ఆదివారం తెల్లవారుజామున 5.45 గంటలకు మాగంటి గోపినాథ్ మరణించారు. జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ తెలుగు దేశం పార్టీ నుంచి తన రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించారు. రాష్ట్రం విడిపోయి తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడిన తర్వాత ఆయన బీఆర్ఎస్‌లో చేరారు. 2014లో టీడీపీ, ఆ తర్వాత రెండు సార్లు బీఆర్ఎస్.. మొత్తం మూడు సార్లు.. జూబ్లీహిల్స్ నుంచి ఎమ్మెల్యేగా విజయం సాధించారు.



## కంటతడి పెట్టుకున్న కేసీఆర్..

హైదరాబాద్: గంభీరమైన వ్యక్తిత్వానికి మారుపేరైన తెలంగాణ మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కంటతడి పెట్టుకున్నారు. జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్ అకాల మరణం పట్ల ఆయన తీవ్ర విచారం వ్యక్తం చేశారు. మాదాపూర్‌లోని గోపినాథ్ నివాసానికి చేరుకున్న కేసీఆర్.. ఆయన పార్థివదేహాన్ని చూసి కన్నీళ్లు ఆపుకోలేకపోయారు. భావోద్వేగంతో గోపినాథ్ కుమారుడిని దగ్గరకు తీసుకొని ఓదార్చారు.

గంభీరమైన వ్యక్తిత్వంతో కనిపించే తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కంటతడి పెట్టుకున్నారు. గులాబీ పార్టీకి చెందిన జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే, సహచర శాసన సభ్యుడు మాగంటి గోపినాథ్ అకాల మృతిపట్ల ఆయన విచారం వ్యక్తం చేశారు. మాగంటి పార్థివదేహానికి నివాళి అర్పించిన ఆయన కన్నీళ్లు పెట్టుకున్నారు. మాగంటి గోపినాథ్ మృతివార్త తెలియగానే ఎర్రవల్లి ఫాంహౌస్ నుంచి మాదాపూర్‌లోని నివాసానికి చేరుకున్న కేసీఆర్.. గోపినాథ్‌ను అలా చూసి ఏడుపు ఆపుకోలేకపోయారు. కన్నీరు పెట్టుకొని మాగంటి కుమారుడిని దగ్గరకు తీసుకొని ఓదార్చారు. కేసీఆర్ వెంట హరీష్ రావు, కేటీఆర్ సహా.. పలువురు ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు ఉన్నారు.

అంతకు ముందు మాగంటి గోపీనాథ్ మరణం పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ కేసీఆర్ సంతాపం ప్రకటించారు. మాగంటి గోపీనాథ్ మరణం పార్టీకి తీరని లోటని అన్నారు. ఆయన మరణానికి చింతిస్తూ తన సంతాపాన్ని ప్రకటించారు. ఎంతో కష్టపడి రాజకీయాల్లో అంచలంచెలుగా ఎదిగిన మాగంటి గోపీనాథ్ ఎంతో సౌమ్యుడుగా ప్రజానేతగా పేరు సంపాదించారని తెలిపారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఎమ్మెల్యేగా నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ హైదరాబాద్ నగర సీనియర్ రాజకీయ నాయకుడిగా మాగంటి తనదైన స్థానాన్ని సంపాదించుకున్నారని కేసీఆర్ స్మరించుకున్నారు. తనను కాపాడేందుకు వైద్యులు చేసిన కృషి, పార్టీ తరఫున చేసిన ప్రయత్నాలు ఫలించకపోవడం దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. మాగంటి గోపీనాథ్ మరణంతో శోకతప్తులైన కుటుంబ సభ్యులు, మిత్రులు, అభిమానులకు కేసీఆర్ తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

గత కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నా మాగంటి ఈనెల 5న అకస్మాత్తుగా గుండెపోటుకు గురయ్యారు. దీంతో కుటుంబ సభ్యులు ఆయన్ను.. గచ్చిబౌలి ఏఐజీ ఆసుపత్రికి తరలించారు. గత మూడ్రోజులు వెంటిలేటర్‌పైన్ ఆయనకు చికిత్స అందిస్తూ వచ్చారు. అయితే ఆరోగ్యం విషమించి ఆయన కన్నుమూశారు. 2014 నుంచి వరుసగా మూడుసార్లు జూబ్లీహిల్స్ ఎమ్మెల్యేగా విజయం సాధించిచన గోపినాథ్ అకాల మరణం పట్ల నియోజకవర్గ ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ సీఎం రేవంత్, ఏపీ సీఎం చంద్ర బాబు సహా.. పలువురు సహచర ఎమ్మెల్యేలు, మంత్రులు విచారం వ్యక్తం చేశారు.

## తెలంగాణ బియ్యానికి బ్రాండింగ్.. ఓపెన్ మార్కెట్‌లో విక్రయం...



తెలంగాణ: తెలంగాణలో రాష్ట్ర అవసరాలకు మించి సన్న వడ్లు ఉత్పత్తి అవుతుండటంతో.. మిగులు ధాన్యాన్ని వినియోగించుకోవడానికి పౌరసరఫరాల సంస్థ వినూత్న ప్రణాళికతో ముందుకొచ్చింది. మిగులు ధాన్యాన్ని మిల్లింగ్ చేయించి నాణ్యమైన బియ్యంగా 'తెలంగాణ బ్రాండ్' పేరుతో మార్కెట్లోకి విడుదల చేయాలని డిసైడ్ అయింది. ముఖ్యంగా బీపీటీ, ఆర్ఎన్ఆర్, జై శ్రీరాం వంటి అధిక డిమాండ్ ఉన్న సన్నబియ్యం రకాలను మిల్లింగ్ చేసి విక్రయించాలని డిసైడ్ అయ్యారు. ప్రస్తుతం ఈ రకం బియ్యాన్ని పౌరసరఫరాల సంస్థ ప్రత్యేకంగా నిల్వ చేసింది.

వానాకాలం, యాసంగి సీజన్లలో తెలంగాణలోని కొనుగోలు కేంద్రాలకు భారీ మొత్తంలో సన్నధాన్యం చేరింది. యాసంగి పంటతో పోలిస్తే వానాకాలం పంటలో నూకలు తక్కువగా వస్తాయి. దీంతో బియ్యం నాణ్యత మెరుగ్గా ఉంటుంది. ఈ కారణంగానే వానాకాలం వడ్లతో వచ్చిన బియ్యాన్నే 'తెలంగాణ బ్రాండ్' పేరుతో విక్రయించనున్నట్లు పౌరసరఫరాల శాఖ కమిషనర్ డీఎస్ చౌహాన్ తెలిపారు. ఇది రైతులకు మంచి మద్దతు ధర లభించడానికి, అధిక దిగుబడికి ప్రోత్సాహం అందిస్తుందని అధికారులు భావిస్తున్నారు.

తెలంగాణ బ్రాండ్ బియ్యాన్ని కేవలం సూపర్‌మార్కెట్లు, కిరాణా దుకాణాల్లో మాత్రమే కాకుండా.. రాష్ట్రంలోని రేషన్ షాపుల్లోనూ విక్రయించనున్నారు. ప్రస్తుతం ఆహార భద్రత కార్డు (తెల్లకార్డు) ఉన్నవారికి ఉచితంగా బియ్యం పంపిణీ చేస్తున్నారు. దారిద్ర్యరేఖకు ఎగువన ఉన్నవారికి త్వరలో కార్డులు ఇవ్వనున్నట్లు ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించింది. ఈ ఏపీఎల్ కార్డుదారులు తమకు అవసరమైన 'తెలంగాణ బ్రాండ్' బియ్యాన్ని రేషన్ దుకాణాల ద్వారా మార్కెట్ ధరతో పోలిస్తే కాస్త తక్కువకే కొనుగోలు చేసేందుకు వీలు కల్పించనున్నారు. ఇది పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని మధ్యతరగతి ప్రజలకు నాణ్యమైన బియ్యాన్ని అందుబాటు ధరలో పొందడానికి సహాయపడుతుం దని అధికారులు భావిస్తున్నారు.

'తెలంగాణ బ్రాండ్' పేరుతో విక్రయించే బియ్యానికి ధర ఎంత నిర్ణయించాలన్న విషయంపై అధికారులు ఇప్పటికే కసరత్తు ప్రారంభించారు. ప్రస్తుతం మార్కెట్లో ఉన్న వివిధ సన్నబియ్యం ధరలను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. భారత ఆహార సంస్థ కి ధాన్యాన్ని విక్రయిస్తే డబ్బులు రావడానికి కనీసం ఆరు నెలల నుంచి ఏడాది వరకు సమయం పడుతుంది. కానీ తెలంగాణ బ్రాండ్‌తో బియ్యాన్ని నేరుగా విక్రయించడం ద్వారా త్వరగా ఆదాయం పొందవచ్చని ఉన్నతాధికారులు అంచనా వేస్తున్నారు. అంతేకాకుండా ఇతర రాష్ట్రాల్లోనూ ఈ బియ్యాన్ని విక్రయించేందుకు పౌరసరఫరాల శాఖ విస్తృత ప్రణాళికలను సిద్ధం చేస్తోంది. ఇది తెలంగాణ బ్రాండ్‌కు దేశవ్యాప్తంగా గుర్తింపు తీసుకురావడంతో పాటు, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు కూడా బలం చేకూరుస్తుందని అధికారులు భావిస్తున్నారు.

## గాంధీ ఆస్పత్రిలో డాక్టర్‌కు చూపించుకునేలోపే వ్యక్తి మృతి

హైదరాబాద్: సికింద్రాబాద్‌లోని గాంధీ ఆసుపత్రిలో హృదయవిదారక ఘటన చోటుచేసుకుంది. ఆసుపత్రికి వచ్చిన ఓ వ్యక్తి డాక్టర్‌కు చూపించుకునే లోపే మృతిచెందాడు. క్యూలైన్‌లో నిల్చున్న చోటే ప్రాణాలు విడిచాడు. దీనికి తోడు గాంధీ ఆస్పత్రి కరెంటు, నీటి సరఫరా నిలిచిపోవడంతో ఎమర్జెన్సీ సేవలకు అంతరాయం ఏర్పడింది. దీంతో రోగులు తీవ్ర ఇబ్బందికి గురవుతున్నారు.

**నిల్చున్న చోటే ప్రాణాలు విడిచి..**

వివరాల్లోకి వెళ్తే.. బన్సీలాల్‌పేట డివిజన్‌లోని చాచా నెహ్రూ నగర్‌కు చెందిన 37 ఏళ్ల ప్రైవేట్ ఉద్యోగి జంగిటి నంద కిషోర్ ముదిరాజ్.. శుక్రవారం ఉదయం ఛాతి నొప్పితో గాంధీ ఆసుపత్రికి వచ్చారు. ఓపీ టికెట్ తీసుకుని కార్డియాలజీ డాక్టర్‌ను సంప్రదించాడు. అయితే డాక్టర్.. ఈసీజీ తీయించుకుని రమ్మని సూచించారు.

ఈసీజీ రిపోర్ట్‌తో తిరిగి డాక్టర్ వద్దకు వచ్చి నంద కిషోర్ క్యూలో నిల్చున్నాడు. అయితే అకస్మాత్తుగా అక్కడే కుప్పకూలి ప్రాణాలు కోల్పోయాడు. వైద్యుల తీరుపై బాధితుడి కుటుంబ సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. తీవ్రమైన గుండె నొప్పితో ఉన్న వ్యక్తిని ముందుగా చూడకుండా.. ఆసుపత్రి సిబ్బంది నిర్లక్ష్యం వహించడం వల్లే తన భర్త చనిపోయాడని మృతుడి భార్య ఆవేదన వ్యక్తం చేసింది. ఈ ఘటనపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని బాధితుడి కుటుంబ సభ్యులు తెలిపారు.

ఈ దుర్ఘటనకు తోడు, గాంధీ ఆసుపత్రిలో నీటి సరఫరా నిలిచిపోవడం వల్ల రోగులు, వారితో వచ్చినవారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

## ఆస్తమా రోగులకు తీపి కబురు.. చేప ప్రసాదం పంపిణీ ప్రారంభం..

హైదరాబాద్: నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో చేప ప్రసాదం పంపిణీ ప్రారంభమైంది. 170 సంవత్సరాల చరిత్ర కలిగిన ఈ సాంప్రదాయ చేప మందు పంపిణీని మంత్రి పొన్నం ప్రభాకర్, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ ప్రారంభించారు. మృగశిర కార్తి సందర్భంగా జూన్ 8, 9 తేదీల్లో బత్తిని కుటుంబ సభ్యులు చేప మందును పంపిణీ చేయనున్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ పంపిణీ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. మంత్రి పొన్నం ప్రభాకర్‌కు బత్తిని కుటుంబం చేపప్రసాదం అందజేసింది. జూన్ 8, 9 తేదీల్లో రెండు రోజుల పాటు ఈ పంపిణీ కొనసాగుతుంది. తెలుగు రాష్ట్రాలతో పాటు మహారాష్ట్ర, కర్ణాటక, బిహార్, ఉత్తర ప్రదేశ్ వంటి ఇతర రాష్ట్రాల నుంచి కూడా వేలాది మంది ప్రజలు ఈ ప్రసాదం కోసం తరలి వచ్చారు.

చేప ప్రసాదం కోసం వచ్చిన వారి కోసం తెలంగాణ ప్రభుత్వం విస్తృత ఏర్పాట్లు చేసింది. బత్తిని కుటుంబం 13 కౌంటర్ల ద్వారా ప్రసాదాన్ని పంపిణీ చేస్తుండగా.. ప్రజల కోసం 42 క్యూలైన్లు ఏర్పాటు చేశారు. దివ్యాంగులు, వృద్ధులు, మహిళల కోసం ప్రత్యేక



కౌంటర్లు కేటాయించారు. టీజీఎస్ఆర్టీసీ 140 ప్రత్యేక బస్సులను సికింద్రాబాద్, కాచిగూడ, జేబీఎస్, ఎంజీబీఎస్, శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ వంటి కీలక ప్రాంతాల నుండి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌కు నడుపుతోంది. 1200 మంది పోలీసులతో బందోబస్తు, ఆరు వైద్య శిబిరాలు, రెండు 108 అంబులెన్సులు, అగ్నిమాపక యంత్రాలు సిద్ధంగా ఉంచారు.

ఇప్పటికే వేలాది మంది ప్రజలు నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో చేప ప్రసాదం కోసం క్యూలైన్‌లలో వేచి ఉన్నారు. తమ శ్వాసకోశ సమస్యల నుండి ఉపశమనం పొందాలని ఆశిస్తున్నారు.

చేప ప్రసాదం పంపిణీకి దాదాపు 170 సంవత్సరాల సుదీర్ఘ చరిత్ర ఉంది. మృగశిర కార్తి ప్రవేశంతో వాతావరణంలో మార్పులు వస్తాయని చేప ప్రసాదం తీసుకుంటే శ్వాసకోశ వ్యాధుల నుంచి ఉపశమనం లభిస్తుందని ప్రజలు బలంగా విశ్వసిస్తారు.

బత్తిని హరినాథ్ గౌడ్ కుటుంబం ఈ ప్రసాదాన్ని తయారు చేసి పంపిణీ చేస్తోం ది. ఈ ప్రసాదంలో ఒక చిన్న సజీవ చేప (కొర్రమీను పిల్ల) నోటిలో ఒక హెర్బల్ మిశ్రమాన్ని ఉంచి, దాన్ని రోగులకు మింగిస్తారు.



# టీషర్ట్, నిక్కర్‌లో పవన్ కళ్యాణ్..

విజయవాడలోని కానూరు ప్రాంతంలో ఓ సెలూన్ ఓపెనింగ్‌కి హాజరైన పవన్ కళ్యాణ్ స్టైలిష్ లుక్‌తో ఫ్యాన్స్‌ని ఆకట్టుకున్నారు. స్కై బ్లూ టీషర్ట్, బ్లాక్ షార్ట్, వైట్ షూస్, కొత్త హెయిర్ స్టైల్‌తో డిప్యూటీ సీఎం పవన్ యంగ్ లుక్‌లో మెరిశారు. జిమ్ నుంచి ఇంటికి వెళ్లే సమయంలో సడెన్‌గా అక్కడ ఆగిన పవన్‌తో ఫ్యాన్స్ ఉత్సాహం వెల్లివిరిసింది. కొద్ది నెలల క్రితం పొట్టతో ట్రోలింగ్ ఎదుర్కొన్న పవన్, మళ్లీ ఫిట్‌నెస్‌పై దృష్టిపెట్టి ఫొటోల్లో స్లిమ్ లుక్‌లో కనిపించారు.

మెగాస్టార్ చిరంజీవి తెలుగు తెరకు బ్రేక్ డ్యాన్స్ నేరిస్తే.. ఆయన తమ్ముడు పవన్ కళ్యాణ్ స్టైల్‌కి ఐకాన్‌గా మారారు. ఇప్పుడంటే యంగ్ హీరోలు ట్రెండీ దుస్తులు వేసుకుని ఫ్యాషన్ అంటూ ఫోజులు కొడుతుంటారు గానీ.. పాతికేళ్ల క్రితమే తెలుగు తెరపై ఫ్యాషన్‌కి కేరాఫ అడ్రస్‌గా మారారు పవన్. బద్రి, తమ్ముడు, తొలిప్రేమ, గుడుంబా శంకర్, ఖుషీ.. ఇలా ఒకటేమిటి తన అన్ని సినిమాల్లోనూ పవన్ ట్రెండీ లుక్‌లో అదరగొట్టేసేవారు. ఆయన వేసుకున్న టీషర్ట్, ఫ్యాంట్స్ కోసం యూత్ పిచ్చెక్కినట్లు షాపింగ్ మాల్స్ చుట్టూ తిరిగేవారంటే ఆశ్చర్యం కలగకమానదు. పవన్ ఏ సినిమా తీసినా, ఏ ఈవెంట్‌కి వెళ్లినా ఎలాంటి కాస్ట్యూమ్స్ వేసుకుంటారా? అని ప్రేక్షకులు కళ్లు కాయలు కాచేలా ఎదురుచూసేవారు. రాజకీయాల్లోకి వచ్చిన తర్వాత ఆయన వైట్ డ్రెస్‌లో తప్ప వేరే దుస్తుల్లో ఆయన్ని చూడటమే గగనమైపోయింది. సినిమాల్లో కూడా ఫ్యాషన్ దుస్తులు వేసుకోవడం తగ్గించేశారు. ఆయన ఇప్పుడు హీరో మాత్రమే కాదు.. ఓ రాష్ట్రానికి ఉప ముఖ్యమంత్రి కూడా. దీంతో పవన్‌ని బయట ఇకపై ఫ్యాషన్ దుస్తుల్లో చూడలేమా అని ఫ్యాన్స్ తెగ ఫీలైపోతూ ఉంటారు. అయితే వారి ఆశలు నెరవేర్చేలా సరికొత్తగా కనిపించారు పవన్ కళ్యాణ్

తాజాగా విజయవాడలో ఓ సెలూన్ ఓపెనింగ్‌కి హాజరైన పవన్ కళ్యాణ్ తన పాత స్టైల్‌ని అభిమానులకు గుర్తుచేశారు. స్కై బ్లూ కలర్ టీషర్ట్, బ్లాక్ షార్ట్, ఫుల్ వైట్ షూస్ వేసుకుని డిఫరెంట్ హెయిర్ స్టైల్‌తో కనిపించారు పవన్. డిప్యూటీ సీఎం అయ్యాక ఈ రేంజులో కనిపించడం ఇదే తొలిసారి. ఒక్క స్టైలిష్ లుక్‌తో ఇన్నాళ్ల ఫ్యాన్స్ ఆకలి తీర్చేశారు. సెలబ్రిటీలకు హెయిర్ స్టైలిస్ట్‌గా వ్యవహరించే రామ్ కొనికికి హైదరాబాద్లోని జూబ్లీ హిల్స్ ఏరియాలో 'సెలూన్ కొనికి' పేరుతో ఒక స్టూడియో ఉంది. ఇప్పుడు ఏపీలో విజయవాడలోని ఎంజీ రోడ్డులో మరో స్టూడియో ఓపెన్ చేశారు. ఆదివారం పవన్ కళ్యాణ్ చేతుల మీదుగా ఆ స్టూడియో లాంచ్ ఘనంగా జరిగింది. హైదరాబాద్‌లో స్టూడియో లాంచ్ కూడా పవన్ చేతుల మీదుగా జరగడం విశేషం. రామ్ కొనికికి పవన్ కళ్యాణ్ అంటే చాలా ఇష్టం. ఆయన పవన్ కళ్యాణ్ భక్తుడని.. రాముడి వెంట హనుమంతుడిలా పవన్ వెంటే ఉంటారని ఇండస్ట్రీలో అంటుంటారు. తనకు అత్యంత ఆత్మీయుడైన రామ్ కోసం పవన్ కళ్యాణ్ స్వయంగా వచ్చి స్టుడియో ప్రారంభించారు. స్టైలిష్ లుక్‌లో పవన్ కారు దిగగానే అక్కడికి వచ్చిన వారంతా అవాక్కయ్యారు. ఆయన పవనేనా అని కాసేపు కళ్లార్పకుండా చూశారు. ఆయన రాకతో ఆ ప్రాంతమంతా జన సందోహంగా మారిపోయింది. పవన్ లుక్ చూసి కొందరు 'ఓజీ' షూటింగ్ అనుకున్నారట.

మొత్తానికి పవన్ ఈ ఘటన ద్వారా అభిమానులకు కనువిందు చేశారనే చెప్పాలి. కొంతకాలంగా రాజకీయాల్లో బిజీగా మారిపోయిన పవన్ ఫిట్‌నెస్‌ని పట్టించుకోలేదన్న విమర్శలు వచ్చాయి. కుంభమేళాలో ఆయన పవిత్ర స్నానం చేస్తున్నప్పుడు తీసిన ఫోటోల్లో భారీ పొట్టతో లావుగా కనిపించడంతో ట్రోలింగ్ జరిగింది. అయితే కొద్దిరోజులుగా వరుసగా సినిమా షూటింగుల్లో పాల్గొంటున్న ఆయన మళ్లీ ఫిట్‌నెస్‌పై ఫోకస్ పెట్టి యంగ్ లుక్‌లోకి మారిపోయారు. ఆయన నటించిన 'హరిహర వీరమల్లు' ఈ నెల 12న విడుదల కావాల్సి ఉండగా వాయిదా వేస్తున్నట్లు నిర్మాతలు ప్రకటించారు. మరోవైపు సుజీత్ డైరెక్షన్లో తెరకెక్కుతోన్న 'ఓజీ' దసరా కానుకగా సెప్టెంబర్ 25న రిలీజ్ కానుంది. మొత్తానికి ఈ ఏడాది ద్వితీయార్థంలో రెండు సినిమాలతో పవన్ ప్రేక్షకుల ముందుకు రానున్నారు.

# ఒట్టేసి చెబుతున్నా..






డైరెక్టర్ మారుతి ప్రస్తుతం శక్తికి మించిన భారాన్ని, ఒత్తిడిని మోస్తున్నారు. డార్లింగ్ ప్రభాస్ ఫ్యాన్స్ నుంచి వస్తున్న ఒత్తిళ్లను తట్టుకుంటూ రాజా సాబ్ మూవీని తీస్తున్నారు. అసలు ఈ కాంబోని ప్రకటించినప్పుడు ఎంతగా విమర్శలు వచ్చాయి.. ఎంతగా వ్యతిరేకించారో అందరికీ తెలిసిందే. ఎప్పుడూ పాన్ ఇండియా అని వెళు_న్నా.. మన ఆడియెన్స్ కోసం ఓ సినిమా కూడా చేయడం లేదు.. ఇది అలాంటిదే అని మారుతి ప్రాజెక్ట్ గురించి అప్పట్లో ప్రభాస్ చెప్పారు.

రాజా సాబ్ నుంచి సరైన అప్డేట్ రావడం లేదు అని ఫ్యాన్స్ అంతా నిరాశ, నిస్పృహలో ఉన్నారు. అయితే ఇక ఫ్యాన్స్ తాకిడి తట్టుకోలేక రిలీజ్ డేట్‌ను ప్రకటించారు. డిసెంబర్ 5న రాజా సాబ్ రిలీజ్ కాబోతోందంటూ ప్రకటన అయితే చేసేశారు. ఈ మేరకు రిలీజ్ చేసిన పోస్టర్ మీద కూడా ట్రోలింగ్ జరిగింది. ఇదేదో ఎడిటెడ్, ఏఐ ఇమేజ్ అని యాంటీ ఫ్యాన్స్ ట్రోలింగ్ చేశారు. మరి పూర్తి సినిమా వచ్చాక ఇంకెలా రెచ్చిపోతారో చూడాలి.

ప్రభాస్ ప్రస్తుతం హను రాఘవపూడి మూవీతో బిజీగా ఉన్నారు. ఈ మూవీ సెట్స్‌కి వెళ్లేందుకు అనుపమ్ ఖేర్ నానా కష్టాలు పడ్డ సంగతి తెలిసిందే. ఇక ఫౌజీ షూటింగ్ ఓ వైపు శరవేగంగా జరుగుతోంది. ఇంకో వైపు మారుతి ఈ రాజా సాబ్ పనుల్ని కంప్లీట్ చేసే పనిలో పడ్డారు. అప్పట్లో నెలకు ఓ పాటను రిలీజ్ చేద్దామని పబ్లిక్‌గా అన్నారు మారుతి. కానీ ఇంత వరకు రాజా సాబ్ మ్యూజికల్ అప్డేట్లు లేకుండా పోయాయి. తమన్ ఆల్రెడీ కంపోజింగ్ పూర్తి చేశారా? లేదా? అన్నది కూడా తెలియడం లేదు. ఇక తాజాగా మారుతి తన ప్రేమ కథా చిత్రం సినిమా మీద స్పందించాడు. ఈ మూవీ వచ్చి 12 ఏళ్లు అవుతోందట. అప్పుడే పన్నెండేళ్లు అయిందా?.. నాకు నిన్నే జరిగినట్టు అనిపిస్తోంది.. నా మైండ్‌లో ఆ మెమోరీస్ అన్నీ ఇంకా ఫ్రెష్‌గానే ఉన్నాయి.. ఇక ఈ ఏడాది నాకు ఇంకా ఎంతో ప్రత్యేకం.. చాలా ఏళ్ల తరువాత మళ్లీ నా జోన్‌కి వస్తున్నాను.. ఈ సారి హారర్ ఫాంటసీతో రాబోతోన్నాను.. రాజా సాబ్ ఓ సెలెబ్రేషన్‌లా ఉంటుందని ప్రామిస్ చేస్తున్నాను అని మారుతి ట్వీట్ వేశారు. ఇక ఈ చిత్రంలో నిధి అగర్వాల్, మాళవిక మోహనన్ వంటి వారు నటిస్తున్న సంగతి తెలిసిందే.

# అందుకే లేట్‌గా వస్తా..



తెలుగు చిత్రసీమలో తనదైన శైలితో ప్రత్యేక గుర్తింపు పొందిన హీరో డాక్టర్ రాజశేఖర్. అందరూ డాక్టర్ కాబోయి యాక్టర్ అయ్యామని చెబుతుంటారు. అయితే రాజశేఖర్ మాత్రం డాక్టర్ చదివి మరీ యాక్టర్‌కావడం విశేషం. తమిళనాడులోని తేని జిల్లా లక్ష్మీపురంలో 1962 ఫిబ్రవరి 4న జన్మించిన ఆయన వైద్య విద్యను పూర్తి చేసి చెన్నైలో డాక్టర్‌గా ప్రాక్టీస్ చేశారు. సినిమా రంగంపై ఉన్న ఆసక్తి కారణంగా, తమిళ చిత్ర పరిశ్రమలో విలన్ పాత్రలతో సినీ జీవితాన్ని ప్రారంభించారు. అలా తెలుగు సినిమాల్లో చిన్న చిన్న పాత్రలు వేస్తు గుర్తింపు తెచ్చుకున్నారు.

'అంకుశం' చిత్రంలో పోషించిన పోలీస్ అధికార పాత్ర ఆయనకు 'యాంగ్రీ యంగ్‌మెన్' అనే బిరుదును తెచ్చిపెట్టింది. ఆ తర్వాత రాజశేఖర్‌పోలీస్ పాత్రలకు కేరాఫ్ అడ్రస్‌గా మారిపోయారు. మగాడు, సూర్యుడు, శివయ్య, అన్న, సింహరాశి, మనసున్న మారాజు, ఎవడైతే నాకేంటి, గరుడ వేగ, కల్కి... చిత్రాలు ఆయన కెరీర్లో మైలురాళు_గా నిలిచిపోయాయి. 1986లో 'తలంబ్రాలు' చిత్రంలో విలన్‌గా నటించిన ఆయన ఆ సినిమా హీరోయిన్ జీవితను ప్రేమ వివాహం చేసుకున్నారు. వీరికి శివానీ, శివాత్మిక అనే ఇద్దరు అమ్మాయిలు ఉన్నారు. వారు కూడా సినీ రంగంలో తమ అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు.

కొంతకాలంగా సినిమాలకు విరామం ఇచ్చినా రాజశేఖర్‌పై తెలుగు ప్రేక్షకుల అభిమానం మాత్రం అలాగే ఉండిపోయింది. మరోవైపు ఇన్నాళ్లుగా తెలుగు సినీ ఇండస్ట్రీలో కొనసాగుతున్నా తెలుగు స్పష్టంగా మాట్లాడలేకపోతూ ట్రోలింగ్‌కి గురవుతూ ఉంటారు. కొన్నిసార్లు వివాదాస్పద వ్యాఖ్యలు చేస్తూ వార్తల్లో నిలుస్తుంటారు. అయితే రాజశేఖర్ మంచి నటుడు అన్న పేరు వచ్చినా ఇండస్ట్రీలో మాత్రం ఆయనపై చాలా విమర్శలు ఉన్నాయి. షూటింగ్‌కి సరైన టైమ్‌కి రారని, చిన్న విషయాలకే నిర్మాతలతో గొడవలు పెట్టుకుంటారన్న విమర్శలు ఉన్నాయి. వీటిపై ఓ ఇంటర్వ్యూలో స్పందించిన రాజశేఖర్ తనకున్న వ్యాధి కారణంగానే షూటింగ్‌కి ఆలస్యంగా వెళ్లేవాడినని తెలిపారు.

ఇంకా ఆయన ఏమన్నారంటే.. 'షూటింగ్ 8 గంటలకి అంటే 9 గంటలకి వెళ్తా.. 9 గంటలంటే 10 గంటలకి వెళ్తా.. నాతో సినిమాలు చేసే అందరికీ ఈ విషయం తెలుసు. భరత్‌సింహా రెడ్డి టైమ్‌లో కొందరు నిర్మాతలు ఈ కారణంతోనే నాతో సినిమాలు చేయకుండా వెళ్లిపోయారని సన్నిహితులు చెప్పారు. నాకు ఒక ప్రాబ్లమ్ ఉంది కాబట్టే నేను లేట్ వస్తున్నా.. ఇష్టం ఉంటే చేయడం లేదంటే మానేయండి అని వాళ్లకి చెప్పేశా. నేను కావాలని ఏదీ చేయలేదు. కోడి రామకృష్ణ, ముత్యాల సుబ్బయ్య లాంటి టాప్ డైరెక్టర్లు నాతో పదేసి సినిమాలు, రవిరాజా పినిశెట్టి ఆరు సినిమాలు చేశారు. నేను సరిగ్గా లేకపోతే అన్ని సినిమాలు చేయగలరా.. రాత్రిళ్లు సరిగ్గా నిద్ర పట్టదు. ఉదయం లేచాక కూడా చాలా ఇబ్బందిగా ఉంటుంది. నా గురించి తెలిసిన వాళ్లు నేను ఏమన్నా పట్టించుకునేవారు కాదు. కొంతమంది మాత్రం నా గురించి ఇండస్ట్రీలో తప్పుడు ప్రచారం చేశారు' అని చెప్పుకొచ్చారు రాజశేఖర్.

# రామ్ చరణ్, త్రివిక్రమ్ ప్రాజెక్ట్.. బన్నీ వాసు సమాధానం ఇదే

త్రివిక్రమ్ తాజాగా ఏ ప్రాజెక్ట్‌ని కూడా లాక్ చేసుకోలేకపోతోన్నారు. మామూలుగా అయితే త్రివిక్రమ్, అల్లు అర్జున్ ప్రాజెక్ట్ సెట్స్ మీదకు వెళ్లాలి. కానీ త్రివిక్రమ్ పూర్తి స్క్రిప్ట్ రెడీ చేసుకోకపోవడం, కథ వండటం పూర్తి కాకపోవడంతో బన్నీ సైడ్ అయిపోయారు. ప్రస్తుతం బన్నీ, అట్లీ మూవీ సెట్స్‌పైకి వెళ్లేందుకు రెడీ అయింది.కానీ త్రివిక్రమ్ మాత్రం ఇంకా అడుగు ముందుకు వేయడం లేదు.

బన్నీ వాసు తన వారి కోసం బన్నీ వాస్ వర్క్స్ (బీవీ వర్క్స్) అని కొత్త ప్రొడక్షన్ కంపెనీని స్టార్ట్ చేయనున్నారట. గీతా ఆర్ట్స్, జీఏ2 ఎప్పటికీ తన ప్రియారిటీ అని, కాకపోతే అందులో చేయలేని ప్రాజెక్టుల్ని, తన ఫ్రెండ్స్ కోసం చేసే సాయాన్ని మాత్రం బీవీ వర్క్స్ బ్యానర్ మీద చేస్తారట. అల్లు అరవింద్ తన లాంటి వారిని తయారు చేశారని, ఇప్పుడు తన లాంటి వారిని తాను తయారు చేస్తానని బన్నీ వాసు తెలిపారు. ఇక గీతా ఆర్ట్స్ నుంచి ఇంకో నాలుగు నెలల్లో అందరినీ సర్ ప్రైజ్ చేసే ప్రాజెక్ట్ ఒకటి రానుందని ఊరించారు బన్నీ వాసు.


ఆ క్రేజీ ప్రాజెక్ట్ బన్నీ త్రివిక్రమ్ కాంబోనా? అని అడిగితే.. అది కూడా.. దాంతో పాటు ఇంకోటి కూడా ఉంటుందని బన్నీ వాసు మరింత ఊరించారు. అయితే బన్నీ, త్రివిక్రమ్ సినిమా ఇప్పట్లో ఉండదట కదా? అని అడిగారు. ఆ ప్రశ్నకు బన్నీ వాసు వివరంగా సమాధానం ఇచ్చారు. బన్నీ, త్రివిక్రమ్ మధ్య మంచి బాండింగ్, అండర్ స్టాండింగ్ ఉందని, వారిద్దరూ ఎప్పుడు రెడీ అంటే అప్పుడు ఆ ప్రాజెక్ట్ ఉంటుందని ఆయన అన్నారు.

ప్రస్తుతం రామ్ చరణ్, త్రివిక్రమ్ ప్రాజెక్ట్ గురించి ఎక్కువగా చర్చలు నడుస్తున్నాయి. వెంకీ మామతో ఆల్రెడీ త్రివిక్రమ్ ఓ ప్రాజెక్ట్ లాక్ చేసుకున్నారని, రామ్ చరణ్‌తోనూ సినిమా చేస్తారని గాసిప్స్ వినిపిస్తున్నాయి. రామ్ చరణ్‌తో త్రివిక్రమ్ ప్రాజెక్ట్ ఉంటుందా? ఆ విషయం మీ వరకు వచ్చిందా? అని బన్నీ వాసుని అడిగారు. ఆ ప్రాజెక్ట్ గురించి తెలీదని, త్రివిక్రమ్ అయితే ఎప్పుడూ చెప్పలేదని అన్నారు. అసలు ఆ టాపిక్స్ వద్దండి.. చాలా సెన్సిటివ్ అవన్నీ ఎందుకు.. అని టాపిక్ డైవర్ట్ చేసేశారు బన్నీ వాసు.



ప్రస్తుతం బన్నీ అయితే అట్లీతో మూవీని శరవేగంగా పూర్తి చేసేందుకు సిద్దంగా ఉన్నారు. రీసెంట్‌గానే ఈ ప్రాజెక్ట్‌లోకి దీపిక పదుకొణెని తీసుకున్నట్టుగా ప్రకటిస్తూ వీడియోని కూడా వదిలారు. బన్నీ వాసు అయితే ఇప్పుడు తన స్నేహితులు, తనకు తెలిసిన వాళ్లు తీసే చిత్రాలు సపోర్టివ్‌గా నిలబడాలని ఫిక్స్ అయ్యారు. అందుకే బీవీ వర్క్స్ పేరిట ఇకపై కాన్సెప్ట్, కంటెంట్ బేస్డ్ చిన్న చిత్రాల్ని తీసుకు రావాలని చూస్తున్నారట. తండేల్ తరువాత చాలా వరకు కథలు వినడం ప్రారంభించారట. కథలు వినడానికి సపరేట్‌గా తనక_ంటూ ఓ టీంను పెట్టు కుంటున్నానని బన్నీ వాసు తెలిపారు.

# 'అఖండ 2' వచ్చేస్తోంది



గాడ్ ఆఫ్ మాసెస్ బాలకృష్ణ, బోయపాటి శ్రీను కాంబోలో వస్తోన్న 'అఖండ 2'పై తాజాగా ఆసక్తికర అప్డేట్ వచ్చింది. చిత్ర బృందం ప్రకటించిన ప్రకారం... జూన్ 9 సోమవారం సాయంత్రం 6.03 గంటలకు టీజర్‌ను విడుదల చేయనున్నారు. భారీ అంచనాల మధ్య తెరకెక్కుతున్న ఈ సినిమాను దసరా కానుకగా సెప్టెంబర్ 5న రిలీజ్ చేయాలన్న ప్లాన్ ఉన్నా, వాయిదా వార్తలతో ఫ్యాన్స్ నిరుత్సాహం చెందుతున్నారు. అయితే టీజర్ అప్‌డేట్‌తో మళ్లీ ఉత్సాహం పెరిగింది. బోయపాటి శ్రీను ఆధ్యాత్మికత, యాక్షన్ మిక్స్‌తో మాస్ ట్రీట్‌కి ప్లాన్ చేస్తుండగా, తమన్ సంగీతం మరో హైలైట్ కానుంది.

గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ, ఊరమాస్ డైరెక్టర్ బోయపాటి శ్రీను కాంబినేషన్లో వస్తోన్న తాజా చిత్రం 'అఖండ 2'. వీరిద్దరి కాంబినేషన్లో ఇప్పటివరకు వచ్చిన సింహా, లెజెండ్, అఖండ చిత్రాలు ఒకదానికి మించి మరొకటి సక్సెస్ కాగా... 'అఖండ'కి సీక్వెల్‌గా ఈ చిత్రం తెరకెక్కుతోంది. 'అఖండ 2'ని 14 రీల్స్ ప్లస్ బ్యానర్‌పై రామ్ ఆచంట, గోపీ ఆచంటతో కలిసి బాలకృష్ణ చిన్న కుమార్తె తేజస్విని నిర్మిస్తున్నారు. ఈ చిత్రాన్ని దసరా కానుకగా సెప్టెంబర్ '5న రిలీజ్ చేయనున్నట్లు మేకర్స్ ఇప్పటికే అఫీషియల్‌గా ప్రకటించగా... వాయిదా పడే అవకాశాలున్నట్లు వార్తలొస్తున్నాయి. ఇందులో ఆధ్యాత్మిక అంశాలతో పాటు హై యాక్షన్ సీన్స్ ఉండేలా బోయపాటి గట్టిగానే ప్లాన్ వేస్తున్నాడు.

ఉత్తర్‌ప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్ కుంభమేళాలో కీలక సన్నివేశాల చిత్రీకరణలో 'అఖండ 2' షూటింగ్ ప్రారంభం కాగా.. చాలా ప్రాంతాల్లో షూటింగ్ జరుపుకుంది. తాజాగా జార్జియాలో కూడా ఓ షెడ్యూల్ కంప్లీట్ అయినట్లు సమాచారం. అయితే చాలాకాలంగా 'అఖండ 2' నుంచి ఎలాంటి అప్‌డేట్ లేకపోవడంతో బాలయ్య ఫ్యాన్స్ ఫీలవుతున్నారు. పైగా దసరా రావాల్సిన సినిమా వాయిదా పడనుందన్న వార్తలు మరింత బాధ కలిగిస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే ఫ్యాన్స్‌కి అదిరిపోయే న్యూస్ చెప్పారు మేకర్స్. నందమూరి బాలకృష్ణ పుట్టినరోజు సందర్భంగా ఈ మూవీ టీజర్‌ని సోమవారం ( జూన్ 9) సాయంత్రం 06.03 గంటలకు విడుదల చేయనున్నట్ల చిత్ర బృందం ప్రకటించింది. ఈ న్యూస్‌తో బాలయ్య ఫ్యాన్స్ ఖుషీ అయిపోతున్నారు.

అసలే బాలయ్య పుట్టినరోజంటేనే ఫ్యాన్స్‌కి పూనకాలు వచ్చేస్తాయి. 'అఖండ 2' టీజర్‌ని రిలీజ్ చేయడానికి ఇంతకుముంది సమయం ఏముంటుంది అని అనుకున్నారేమో మేకర్స్.. వెంటనే అఫిషియల్‌గా ప్రకటించేశారు. మరోవైపు బాలకృష్ణ తన 111వ చిత్రానికి సిద్ధమయ్యారు. ఆయన పుట్టినరోజు సందర్భంగి కొత్త సినిమాలు వెల్లడించారు.వృద్ధి సినిమాస్ బ్యానర్‌పై వెంకట సతీష్ కిలార్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ చిత్ర వివరాలను గోపీచంద్ మలినేని ట్వీట్ చేశార. "గాడ్ ఆఫ్ మాసెస్ ఈజ్ బ్యాక్.. ఈసారి మా గర్జన మరింత గట్టిగా ఉంటుంది. బాలకృష్ణతో కలిసి మరోసారి వర్క్ చేస్తున్నందుకు ఎంతో సంతోషంగా ఉంది. ఇది చరిత్రలో నిలిచిపోయే చిత్రం కానుంది" అని పేర్కొన్నారు.

# ఈ వయసులో గోడ దూకాల్సిన పరిస్థితి?

ప్రస్తుతం ప్రభాస్, హను రాఘవపూడి సినిమా షూటింగ్ రామోజీ ఫిల్మ్ సిటీలో జరుగుతున్న సంగతి తెలిసిందే. గత కొన్ని రోజులుగా షూటింగ్‌కు గ్యాప్ ఇచ్చిన సంగతి తెలిసిందే. సమ్మర్ వెకేషన్‌ను ప్రభాస్ తాజాగానే ఇండియాకు వచ్చారు. ఆ వెంటనే ఇలా హను రాఘవపూడి సినిమాకు డేట్లు ఇచ్చారు. ప్రస్తుతం ఈ మూవీ షూటింగ్ కోసం అనుపమ్ ఖేర్ చాలానే కష్టపడాల్సి వచ్చింది. షూటింగ్ స్పాట్‌కి చేరుకోవడం కోసం గోడ దూకాల్సి వచ్చింది.

బాలీవుడ్ ప్రముఖ నటుడు అనుపమ్ ఖేర్ ఈ వయసులో ఓ గోడ దూకాల్సి వచ్చింది. ప్రభాస్ హను రాఘవపూడి సినిమా కోసం హైదరాబాద్‌కు వచ్చారీయన. ఇక రామోజీ ఫిల్మ్ సిటీలో జరుగుతున్న షూటింగ్ కోసం అనుపమ్ ఖేర్ వెళ్లారు. కానీ డ్రైవర్ దారి తప్పడంతో వేరే చోటకు వెళ్లి ఆగింది కారు. కానీ అవతలి పక్కనే షూటింగ్ స్పాట్ ఉందట. మళ్లీ కారులో వెను దిరిగి వెళ్తే మరింత ఆలస్యం అవుతుందని, అలానే గోడను దూకి సెట్స్‌కి వెళ్లారట.

ప్రభాస్ ప్రస్తుతం ఎక్కువగా హను రాఘవపూడి ప్రాజెక్ట్ మీదే కాన్ఫిడెంట్‌గా ఉన్నట్టు కనిపిస్తుంది. చివరగా కమిట్ అయిన ఈ చిత్రం కోసమే ప్రభాస్ ముందుగా డేట్లు ఇచ్చారు. ఎప్పుడో ప్రాజెక్ట్ కన్ఫామ్ అయినా కూడా స్పిరిట్‌కి ఇంకా మోక్షం కల్పిడం లేదు ప్రభాస్. ఇక రాజా సాబ్ సంగతి అయితే చెప్పాల్సిన పని లేదు. సలార్ 2 అయితే ఉంటుందో లేదో కూడా తెలియని పరిస్థితి. ఇప్పుడు హను ప్రాజెక్ట్ మీదే ప్రభాస్ ఎక్కువగా ఇంట్రెస్ట్ అయితే చూపిస్తున్నారనిపిస్తోంది.

రామోజీ ఫిల్మ్ సిటీలో వేసిన ఈ సెట్‌లో ఈ మూవీ షూటింగ్ జరుగుతోంది. అక్కడికి వెళ్లేందుకు అనుపమ్ అవస్థలు పడ్డారు. డ్రైవర్ చేసిన పనికి అనుపమ్ ఖేర్ గోడ దూకాల్సి వచ్చింది. ఇక రూట్ తప్పుగా చూపించడం, తప్పుడు దారిలో వెళ్లడంతోనే ఇలా వేరే చోటకు వెళ్లి



ఆగిపోయారని అర్థం అవుతోంది. ఇక టైగర్ నాగేశ్వరరావు చిత్రంలోనూ అనుపమ్ ఖేర్ ముఖ్య పాత్రను పోషించారు. అందులోనూ ఆయన కారెక్టర్‌కు మంచి ప్రశంసలు దక్కాయి. ఇక ప్రభాస్ హను ప్రాజెక్ట్ ఫౌజీ (టైటిల్ ఇంకా ఖరారు కాలేదు)లో అనుపమ్ ఖేర్‌కు ఎలాంటి పాత్ర దక్కిందో చూడాలి.రెండో ప్రపంచ యుద్ధం కాలం నాటి కథతో హను రాఘవపూడి ఈ సినిమాను తెరకెక్కిస్తున్నట్టుగా సమాచారం. యుద్ధం, ప్రేమ అనే కాన్సెప్టుతో ఈ మూవీని ఓ కల్పిత కథతో గ్రాండియర్‌గా తెరకెక్కిస్తున్నారు హను రాఘవపూడి. సీతారామం తరువాత హను రాఘవపూడి ఇమేజ్ పెరిగిన సంగతి తెలిసిందే. ఇక ప్రభాస్ లాంటి స్టార్‌తో హను ఇంకెలాంటి వండర్స్ క్రియేట్ చేస్తారో చూడాలి మరి.

Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,